RNI NO.APTEL / 2013 /50370

తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

Estd : 2002

జనంసాక్షి

www.janamsakshi.org

ఆదివారం 03.03.2024 | సంపుటి : 10 సంచిక : 233 | పేజీలు : 12 వెల: రూ.4/-

Follow :

తెలంగాణ | Simultaneously Published from Hyderabad & Karimnagar | ఎడిటర్ : ఎం.ఎం. రహమాన్

పేదల గుండెల్లో వెలిగిన గృహజ్యోతి


TSSPDCL
Gruha Jyothi
'0' Bill
SC No. K023 03072
LISC No. 108209490
Name: K NARASIMHA W/O RAMO
Cat 1A Domestic
Contracted Load 1.00 KW
Meter No. 03515650(IR) MF: 1.0
Present 01/03/24 01 9527
Previous 08/02/24 01 9451
Units: 76 Days: 22
Energy Charges 258.40
Fixed Charges 17.80
Customer Charges 90.00
Electricity Duty 4.56
Interest on ED 0.00
Surcharge 0.00
ACD Surcharge 0.00
FSA/FCA Charges 0.00
Interest on SD 0.00
Adjustment 0.00
Loss/Gain 0.24
Bill Amount 371.00
Gruha Jyothi Subsidy -371.00
Net Bill Amount : 0.00
Arrears:
Arrears as on 31-03-2023: 0.00
Arrears after 01-04-2023: 0.00
ACD Due 0.00

జీరో బిల్లుల జారీతో సామాన్యుల్లో వెల్లివిరిసిన ఆనందం

విద్యుత్ పంపిణీ సంస్థ జారీ చేసిన జీరో బిల్లు

- లక్షలాది మందికి లబ్ధి చేకూర్చే విధంగా ప్రారంభమైన పథకం
- రాష్ట్రవ్యాప్తంగా 'సున్నా' బిల్లు 'చేతి'కందడంతో నిరుపేదల్లో వ్యక్తమౌతున్న భరోసా
- కాంగ్రెస్ గ్యారంటీల పక్కా అమలుతో అన్నివర్గాల నుంచి హర్షాతిరేకలు
- యుద్ధ ప్రాతిపదికన సీఎం రేవంత్ రెడ్డి సర్కారు పనితీరు

గుండె గు'బిల్లు' ఇక ఉండదు. క'రెంటు' తిప్పలు ఇక దరిచేరవు. నెలనెలా భారం నుంచి పేద, మధ్య తరగతి ప్రజానీకానికి ఓ ఉపశమనం. సీఎం రేవంత్ రెడ్డి సర్కారు ఇచ్చి హామీలన్నీ పక్కాగా అమలు చేసుకుం టూ పోతున్న దరిమిలా పేదల గుండెల్లో 'జ్యోతులు' వెలుగుతున్నాయ్.. మధ్య తరగతి సామాన్యులకూ సమస్యలు దూరమ వుతున్నాయ్.. లక్షలాది మందికి లబ్ధి చేకూర్చేలా మొదలైన గృహ జ్యోతి పథకం ఊరూరా వెలు గులు పంచనుంది. లెక్కలేసుకుని బతికే జీవులకు ఇదో భరోసాగా మారుతోంది. దశాబ్దాలుగా విద్యుత్ బిల్లుల భారాలు మోయలేక సతమ తమ వుతున్న వారు ఇకనుంచి నెల భారం నుంచి ఊరట పొందనుండటంతో రాష్ట్రంలో ఆనందం వెల్లివిరుస్తోంది.

హైదరాబాద్, మార్చి 2 (జనంసాక్షి) రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా భావించిన గృహ జ్యోతి పథకం ప్రారంభించింది. తాజా వినియోగదారులకు జీరో బిల్లులు జారీకి శ్రీకారం చుట్టింది. అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారెంటీల అమల్లో భాగంగా గృహ జ్యోతి పథకం కింద నెలకు 200 యూనిట్లలోపు ఉచిత విద్యుత్ అందిస్తోంది. దీంతో పేద, మధ్య తరగతి నివాసాలకు ఈ పథకం వర్తించనుంది. తెలంగాణవ్యాప్తంగా 83 లక్షల కుటుంబాలు ఉండగా.. గ్రామీణ ప్రాంతాల్లో రమారమి 50 లక్షలు, పట్టణ ప్రాంతాల్లో 30 లక్షల కుటుంబాలు ఉంటున్నాయి. ఈ మొత్తం సంఖ్యలో సింహభాగం నిరుపేద, సామాన్య, మధ్య తరగతి కుటుంబాలు ఉండగా.. నెలనెలా ఈ తరహా కుటుంబాల్లో కనిష్టంగా 100, గరిష్టంగా 200 యూనిట్ల విద్యుత్ వినియోగం జరుగుతోంది. పట్టణ ప్రాంతాల్లో కూడా సామాన్య కుటుంబంలో 150 నుంచి 200 యూనిట్ల వాడకం

మిగతా 2లో..

11 నుంచి ఇందిరమ్మ ఇళ్లకు శ్రీకారం

సొంత స్థలంలో ఇంటి నిర్మాణానికి రూ.5 లక్షల సాయం

జాగా లేనివారికి భూమితో పాటు రూ.5 లక్షలు అందజేత

మొదటి దశలో నియోజకవర్గానికి 3500 ఇళ్లు

అర్హులైన పేదలకు లబ్ధి జరిగేలా మార్గదర్శకాలు

విధివిధానాలపై అధికారులతో సీఎం రేవంత్ సమీక్ష

హైదరాబాద్(జనంసాక్షి):ఆరు గ్యారంటీల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం స్పీడ్ పెంచింది. ఇప్పటికే నాలుగు గ్యారంటీలను అమలు చేసిన సీఎం రేవంత్ రెడ్డి మరో గ్యారంటీ అమలుపై కసరత్తు చేస్తున్నారు. మార్చి 11న ఇందిరమ్మ ఇండ్ల పథకం ప్రారంభించాలని నిర్ణయించారు. అందుకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు సీఎం రేవంత్ రెడ్డి. ఇల్లు లేని అర్హులందరికీ పథకం వర్తింపజేయాలని, అందుకు అనుగుణంగా వెంటనే విధివిధానాలను తయారు చేయాలని సూచించారు. ఈ పథకంలో ఇంటిస్థలం ఉన్నవారికి ఇంటి నిర్మాణానికి రూ.5 లక్షలు ఇస్తారు. ఇల్లు లేని నిరుపేదలకు ఇంటి స్థలంతో పాటు రూ.5 లక్షలు అందిస్తారు. అందుకు సంబంధించిన నిబంధనలు సిద్ధం చేయాలని అధికారులకు సూచించారు. సీఎంతో పాటు గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, మంత్రి పొన్నం ప్రభాకర్

మిగతా 10లో..

అంగన్వాడీ కేంద్రాల్లో బయోమెట్రిక్

పౌష్టికాహారం అందించేందుకు కట్టుదిట్టమైన చర్యలు

అంగన్వాడీ కేంద్రాలకు చూడముచ్చటైన డిజైన్

దివ్యాంగులకు విద్యా ఉద్యోగ రిజర్వేషన్ల అమలు

ట్రాన్స్‌జెండర్ల సంక్షేమానికి ప్రత్యేక విధానం

మహిళా శిశు సంక్షేమ శాఖ సమీక్షలో సీఎం రేవంత్

వార్త 2లో

భాజపా తొలిజాబితా విడుదల

లోక్‌సభ బరిలో 195మంది అభ్యర్థుల పేర్లను ప్రటించిన అధిష్టానం

వారణాసి నుంచి నరేంద్ర మోడీ, గాంధీనగర్ నుంచి అమిత్‌షా పోటీ

జాబితాలో చోటు దక్కించుకున్న 9 మంది తెలంగాణవాసులు

మల్కాజ్‌గిరి నుంచి ఈటల.. ఇటీవల పార్టీలో చేరిన పాటిల్, భరత్‌లకూ చోటు

న్యూఢిల్లీ(జనంసాక్షి):లోక్‌సభ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థుల తొలి జాబితాను బీజేపీ అధిష్టానం ప్రకటించింది. 195 మంది అభ్యర్థులు మొదటి జాబితాలో చోటుచేసుకున్నారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ వారణాసి నుంచి మరోసారి పోటీ చేయనున్నారు. అమిత్‌షా గుజరాత్ గాంధీనగర్ నుంచి, సుష్మా స్వరాజ్ కుమార్తె బాన్సుర స్వరాజ్ న్యూఢిల్లీ నియోజక వర్గం నుంచి పోటీ చేయనున్నారు. 34 మంది కేంద్ర మంత్రులు ఈ జాబితాలో చోటుచేసుకున్నారు. పార్టీ ప్రధాన కార్యాలయంలో అభ్యర్థుల తొలి జాబితాను బీజేపీ నేతలు ప్రధాన కార్యదర్శి వినోద్ తావడే విడుదల చేశారు. 16 రాష్ట్రాలు, రెండు కేంద్రపాలిత ప్రాంతాలకు చెందిన 195 స్థానాలకు అభ్య ర్థులను సెంట్రల్ ఎలక్షన్ కమిటీ మీటింగ్‌లో ఖరారు చేసినట్టు తావడే తెలిపారు. బీజేపీ అభ్యర్థుల తొలి జాబితాలో 28 మంది మహిళలు, 47 మంది యువకులు, 18 గిరిజన తెగల అభ్యర్థులు ఉన్నారు. పశ్చిమ బెంగాల్ నుంచి 26 మంది అభ్యర్థులను

మిగతా 2లో..

కంటోన్మెంట్ భూములు ఇక తెలంగాణకే

రాష్ట్ర ప్రభుత్వానికి అప్పగిస్తూ కేంద్రం కీలక నిర్ణయం

రక్షణశాఖ భూమిని బదిలీ చేస్తూ ఆదేశాలు

హైదరాబాద్(జనంసాక్షి):తెలంగాణ ప్రజలకు మరో కానుక ప్రకటించింది. హైదరాబాద్‌లోని బోయిన్‌పల్లి, తిరుమలగిరి ప్రాంతాల్లో ఇక ట్రాఫిక్ కష్టాలు తీరనున్నాయి. సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డు పరిధిలోని రోడ్లను విస్తరించేందుకు వీలుగా తెలంగాణ ప్రభుత్వానికి భూములు ఇచ్చేందుకు కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలిపింది. తెలంగాణలో ప్రజాసౌకర్యం కోసం సికింద్రాబాద్ కంటోన్మెంట్ పరిధిలోని 175 ఎకరాల రక్షణశాఖ భూమిని రాష్ట్ర ప్రభుత్వానికి బదిలీ చేస్తూ ఆదేశాలు జారీ చేసింది. కేంద్ర ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం కారణంగా..

మిగతా 10లో..

టీఎస్ఆర్టీసీకి జాతీయస్థాయి అవార్డుల పంట

పలు కేటగిరీల్లో సంస్థకు ఐదు పురస్కారాలు

హర్షం వ్యక్తం చేసిన మంత్రి పొన్నం, ఎండి సజ్జనార్

హైదరాబాద్(జనంసాక్షి): తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ టీఎస్ఆర్టీసీకి జాతీయస్థాయి అవార్డుల పంట పండింది. కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థ అయిన అసోసియేషన్ ఆఫ్ స్టేట్ రోడ్డు ట్రాన్స్‌పోర్ట్ అండర్‌టేకింగ్స్ ప్రతి ఏటా అందించే ప్రతిష్టాత్మక నేషనల్ బస్ ట్రాన్స్‌పోర్ట్ ఎక్స్‌లెన్స్ అవార్డులు సంస్థకు వరించాయి. 2022-23 ఏడాదికి గానూ రహదారి భద్రత, ఇంధన సామర్థ్య నిర్వహణ, సిబ్బంది సంక్షేమం, సాంకేతికత వినియోగం, తదితర కేటగిరిల్లో ఈ జాతీయ స్థాయి పురస్కారాలు టీఎస్ఆర్టీసీకి దక్కాయి.రహదారి భద్రతలో ప్రథమ బహుమతి, ఇంధన సామర్థ్య నిర్వహణ మొఫిషిల్ విభాగంలో ప్రథమ, అర్బన్ విభాగంలో ద్వితీయ బహుమతిని టీఎస్ఆర్టీసీ కైవసం చేసుకుంది. సిబ్బంది సంక్షేమం, ఉత్పత్తి కేటగిరిలో ప్రథమ, సాంకేతికత ద్వారా ప్రయాణికులకు మెరుగైన సేవలందించినందుకు గాను మరో ప్రథమ బహుమతిని టీఎస్ ఆర్టీసీ గెలుచుకుంది. ఐదు అవార్డులను న్యూఢిల్లీలో ఈ నెల 15న టీఎస్ఆర్టీసీ ఉన్నతాధికారులకు అందజేస్తున్నట్లు ఏఎస్ఆర్‌టీయూ ప్రకటించింది. టీఎస్ఆర్టీసీ 5 జాతీయ

మిగతా 2లో..



అమెరికా మానవతా సాయం

విమానాల ద్వారా ఆహార ప్యాకెట్లను గాజాలోకి జారవిడుస్తాం: బైడెన్

వాషింగ్టన్(జనంసాక్షి): ఇజ్రాయెల్ దాడులతో గాజాలో ఆకలి కేకలు మిన్నంటుతున్నాయి. ప్రజల పరిస్థితి మరింత దయనీయంగా మారింది. మానవతా సాయం కోసం ఎదురు చూస్తున్న అమాయకులపై ఐడీఎఫ్ కాల్పులు జరపడం యావత్ ప్రపంచాన్ని తీవ్రగ్రాంతికి గురి చేసింది. ఆకలితో అల్లాడుతున్న గాజావాసులను ఆదుకునేందుకు అమెరికా ముందుకొచ్చింది. విమానాల ద్వారా ఆహార ప్యాకెట్లను గాజాలోకి జారవిడుస్తామని అధ్యక్షుడు బైడెన్ మీడియాకు వెల్లడించారు."ఈ క్లిష్ట పరిస్థితుల్లో గాజాకు మానవతా సాయం ఎంతో అవసరం. అందించేందుకు అమెరికా సిద్ధంగా

మిగతా 2లో..

పార్లమెంటులో అడుపెట్టేందుకే రాజ్యసభకు..

లోక్‌సభకు పోటీ చేసేందుకు 'వంశ పాలకులు' భయపడుతున్నారు • మోదీ ఎద్దేవా

ఇకపై కూటమి మారబోయేదిలేదు • శాశ్వతంగా ఎన్డీయేలోనే ఉంటా : ప్రధాని సాక్షిగా నీతీశ్ హామీ

పట్నా(జనంసాక్షి):లోక్‌సభ ఎన్నికల్లో పోటీ చేసేందుకు 'వంశ పాలకులు' భయపడుతున్నారని, అందుకే పార్లమెంటులో అడుగుపెట్టేందుకు రాజ్యసభ దారులు వెతుకుతున్నారని విపక్షాలను ఉద్దేశించి ప్రధాని నరేంద్ర మోదీ ఎద్దేవా చేశారు. వంశ పాలనలో మునిగిపోయి, ప్రజల మనసుల్లో భయాందోళనలు సృష్టించిన వారిని ఎన్డీయే కూటమి కట్టడి చేసిందని.. రాష్ట్రంలో 'కాంగ్రెస్- ఆర్జేడీ' దోస్తీని ఉద్దేశించి విమర్శలు చేశారు. బిహార్‌లో అభివృద్ధి, చట్టబద్ధమైన పాలన, మహిళలకు భద్రత తన 'గ్యారంటీ' అని చెప్పారు.

మిగతా 2లో..

రైల్వేలో సమ్మె సైరన్

పాత స్కీం పునరుద్ధరణకై ఉద్యోగుల పట్టు • మే1నుంచి సమ్మెకు దిగనున్న ఉద్యోగులు



న్యూఢిల్లీ(జనంసాక్షి):సుదూర ప్రాంతాలకు వెళ్లే ప్రయాణికులకు రైల్వే సర్వీస్‌లు ఎంతగానో ఉపయోగపడుతాయి. అలాంటి ప్రయాణికులను తమతమ గమ్యస్థానాలకు సురక్షితంగా చేరవేస్తూ..ప్రయాణికులకు ప్రత్యక్షంగా, పరోక్షంగా గాని.. ఎక్కడ ఎలాంటి ఘటనలు చోటుచేసుకోకుండా..రైల్వే ఉద్యోగులు, కార్మికులు తమ సేవలను అందిస్తున్నారు. అయితే వారి సమస్యలను పరిక్షించాలని కోరుకుంటూ గత కొంతకాలంగా పాత స్కీంని పునరుద్ధరించాలనే అప్పీల్‌ను ప్రభుత్వం ముందు ఉంచారు. అయినా సరే కేంద్రం తమ సమస్యలను పరిష్కరించలేదని రైల్వే ఉద్యోగులు సమ్మె సైరన్ మోగించేందుకు రెడీ అవుతున్నారు. రైల్వే ఉద్యోగులకు పాత పెన్షన్ స్కీంని పునరుద్ధరించకపోతే మే నుండి అన్ని రైళ్ల సర్వీసులనూ నిలిపివేస్తామని రైల్వే ఉద్యోగ, కార్మిక సంఘాల

మిగతా 2లో..

యాదాద్రి కాదు యాదగిరిగుట్టనే

త్వరలోనే జీవో విడుదల చేస్తాం

పాతపేరునే కొనసాగిస్తాం

మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

కాళేశ్వరానికి చీఫ్ ఇంజనీర్ కెసిఆర్ ఎందుకు వెళ్లలేదని ప్రశ్న

హైదరాబాద్(జనంసాక్షి):యాదాద్రి కాదు ఇకపై యాదగిరిగుట్టగా పిలువబుడుతుందని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. యాదాద్రి పేరును యాదగిరిగుట్టగా మారుస్తూ త్వరలోనే జీఓ విడుదల చేస్తామని కోమటిరెడ్డి వెల్లడించారు. ఆయన శనివారం మీడియాతో ఇష్టాగోష్టిగా మాట్లాడారు. 'ఎమ్మెల్యే కేటీఆర్ ఇప్పటికీ తండ్రి కేసీఆర్ చాటు కొడుకే. నేను ఉద్యమాలు చేసి వచ్చాను. మేం జీరో బిల్ ఇచ్చినట్టు.. కేటీఆర్‌కి జీరో నాలెడ్జ్ ఉంది. నాలెడ్జ్ లేని కేటీఆర్ గురించి మాట్లాడడం వృథా. ఫ్లోర్ లీడర్ ఇవ్వకపోతే హరీష్ కూడా బీజేపీలోకి పోతాడు. కాళేశ్వరం కట్టిన చీఫ్ డిజైనర్ కేసీఆర్ మేడిగడ్డ ఎందుకు పోలేదు?.

మిగతా 2లో..

హిమాచల్‌లో ఇంకా ఉత్కంఠే

రెబల్ వర్గం వైపు మరికొందరు ఎమ్మెల్యేలు

శిమ్లా(జనంసాక్షి): హిమాచల్ ప్రదేశ్‌లో రాజకీయ సంక్షోభం కొనసాగుతోంది. అందుకు అక్కడి నేతల వ్యాఖ్యలు బలం చేకూర్చుతున్నాయి. తమతో మరికొందరు ఎమ్మెల్యేలు టచ్‌లో ఉన్నారంటూ రెబల్ ఎమ్మెల్యే రాజేందర్ రాణా వ్యాఖ్యలు చేశారు.ముఖ్యమంత్రి సుఖ్వీందర్ సింగ్ సుఖు పాలనలో వారంతా ఉక్కిరిబిక్కిరి అవుతున్నారన్నారు. ఈమేరకు ఓ మీడియా సంస్థతో ఆయన మాట్లాడారు."సుఖు స్నేహితులు ప్రభుత్వాన్ని నడుపుతున్నారు. మంత్రులు,

మిగతా 2లో..

హూతీల దాడుల్లో నీట మునిగిన తొలి వాణిజ్య నౌక

2లో

JANAMSAKSHI DAILY

జనంసాక్షి
www.janamsakshi.org
ఆదివారం
03.03.2024

శ్రీపాదరావు లాంటి నాయకులు తెలంగాణకు గర్వకారణం

హైదరాబాద్(జనంసాక్షి):శ్రీపాదరావు లాంటి నాయకులు తెలంగాణకు గర్వకారణమని సీఎం రేవంత్‌రెడ్డిఅన్నారు. శనివారం దుద్దిళ్ల శ్రీపాదరావు 87వ జయంతి కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ "ఉమ్మడి రాష్ట్రంలో శాసనసభ స్పీకర్ గా శ్రీపాదరావు కీలక పాత్ర పోషించారు.మంథని నుంచి మూడుసార్లు శ్రీపాదరావు ఎమ్మెల్యేగా గెలుపొందారు.శ్రీపాదరావు లాంటి నాయకులు తెలంగాణకు గర్వకారణం.రాష్ట్ర ప్రభుత్వంలో శ్రీధర్ బాబు అన్నీ తానై వ్యవహరిస్తున్నారు.శ్రీపాదరావు వారసుడిగా రాజకీయాల్లోకి ప్రవేశిం చిన శ్రీధర్ బాబు తనను తాను నిరూపించుకున్నారు.ప్రయోజకుడిగా మారిన శ్రీధర్ బాబును ఇప్పుడు చూస్తే శ్రీపాదరావు సంతోషించేవారు ట్యాంక్ బండ్ పై ప్రముఖుల విగ్రహాలు ఏర్పాటు చేయాలన్న వక్తల సూచనలు పరిగణనలోకి తీసుకుంటాం.చాకలి ఐలమ్మ, సర్దార్ సర్వాయి పాపన్నలాంటి తెలంగాణ ప్రముఖుల విగ్రహాలను ఏర్పాటును పరిశీలిస్తాంత్వరలో మంత్రివర్గ ఉపసంఘాన్ని ఏర్పాటు చేసి విధానపరంగా మంచి నిర్ణయం తీసుకుంటాం" అని అన్నారు.

యూనిఫార్మ్ అలవెన్స్ ను అమలుచేయాలి

హైదరాబాద్(జనంసాక్షి):గత ప్రభుత్వ హయాంలో 2017 లో జారీ చేసిన స్పెషల్ పోలీస్ అసిస్టెంట్ ను, ఐదు సంవత్సరాల నుంచి పెండింగ్ లో పెడుతూ వచ్చిన యూనిఫార్మ్ అలవెన్స్ ను అమలుచేయాలని కోరుతూ తెలంగాణ రాష్ట్ర హోంగార్డ్స్ సంక్షేమ సంఘం అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ మంత్రి కొండా సురేఖను గురువారం సచివాలయంలో కలిసింది. వారి సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్ళి న్యాయం జరిగేలా చూస్తానని ఈ సందర్భంగా మంత్రి సురేఖ వారికి హామీ ఇచ్చారు. తెలంగాణ రాష్ట్ర హోంగార్డ్స్ సంక్షేమ సంఘం అధ్యక్షుడు పుప్పాల అశోక్, సంఘం జనరల్ సెక్రటరీ, ఇతర సభ్యులు మంత్రిని కలిసినవారిలో ఉన్నారు.

పార్లమెంటులో అడుపెట్టేందుకే రాజ్యసభకు..

మాజీ సీఎం కర్పూరీ ఠాకుర్‌కు 'భారత రత్న' లభించడం మొత్తం బిహార్‌కు దక్కిన గౌరవమని పేర్కొన్నారు.కాగా ఇకపై కూటమి మారబోయేది లేదని బిహార్ ముఖ్యమంత్రి నీతీశ్ కుమార్ అన్నారు. తాను ఎన్డీయే (ఔఆం)లోనే ఉంటానని ప్రధాని మోదీ సాక్షిగా ఆయన హామీ ఇచ్చారు. ఔరంగబాద్‌లో శనివారం జరిగిన బహిరంగ సభలో మోదీతో పాటు పాల్గొన్న నీతీశ్ ఈ వ్యాఖ్యలు చేశారు."గతంలో కూటమి (ఇండియా కూటమిని ఉద్దేశిస్తూ)కి ఆ పేరు పెట్టేందుకు నిరాకరించా. అయినప్పటికీ వారు దాన్నే ఖరారు చేశారు. ఈ కారణాలతో తిరిగి ఎన్డీయే గూటికి చేరా. ఇప్పటికీ సీట్ల సర్దుబాటు అంశం కొలిక్కిరాలేదు. గతంలో ఎన్నోసార్లు ప్రధాని ఇక్కడికి వచ్చారు. ఈసారి మీతో కలిసి ఉన్నందుకు నేనేంతో అదృష్టవంతుడిని. శాశ్వతంగా కూటమి మారకుండా.. మీతోనే కలిసి నడుస్తా. బిహార్ అభివృద్ధికి కృషి చేస్తా" అని ప్రధానితో నీతీశ్ అన్నారు. సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ప్రచారాన్ని ముమ్మరం చేసిన ప్రధాని ఆయా రాష్ట్రాల్లో పర్యటిస్తున్నారు. నేడు బిహార్‌కు చేరుకున్న ఆయన రూ.21,400 కోట్ల ప్రాజెక్టులను ప్రారంభించారు. మరికొన్నింటికి శంకుస్థాపన చేశారు. తనకు వేయబోయిన పూలమాలను నీతీశ్‌తో కలిసి పంచుకున్నారు. నీతీశ్‌కుమార్ ఎన్డీయేతో పొత్తు కుదుర్చుకుని సీఎం పీఠమెక్కిన తర్వాత మోదీ రాష్ట్రంలో చేసిన తొలి పర్యటన ఇదే.

టీఎస్ఆర్టీసీకి జాతీయస్థాయి అవార్డుల పంట

స్థాయి అవార్డులు గెలుచుకోవడం పట్ల రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ హర్షం వ్యక్తం చేశారు. సిబ్బంది నిబద్ధత, అంకితభావం, క్రమశిక్షణతో పనిచేయడం వల్లే సంస్థకు ఈ పురస్కారాలు దక్కాయని ఆయన అన్నారు. అవార్డులు వచ్చేలా కృషిచేసిన ఆర్టీసీ అధికారులు, సిబ్బందిని అభినందించారు. నేషనల్ బస్ ట్రాన్స్‌పోర్ట్ ఎక్స్‌లెన్స్ అవార్డులను గెలుచుకోవడంతో ప్రజా రవాణా వ్యవస్థలో టీఎస్ఆర్టీసీ దేశానికే రోల్ మోడల్‌గా నిలిచిందని సంస్థ ఎండీ వీసీ సజ్జనర్ అన్నారు. సంస్థ అభివృద్ధికి, ప్రయాణికులకు మెరుగైన, నాణ్యమైన సేవలందించేందుకు అధికారులు, సిబ్బంది చేస్తున్న కృషికి ఈ అవార్డులు చిహ్నమని ఆయన తెలిపారు. 2022-23లో రహదారి భద్రత, ఇంధన సామర్థ్య నిర్వహణ, సిబ్బంది సంక్షేమం, సాంకేతికత వినియోగం తదితర కేటగిరీల్లో ఈ పురస్కారాలు దక్కాయి. రహదారి భద్రత, ఇంధన సామర్థ్య నిర్వహణలో ప్రథమ, అర్బన్ విభాగంలో ద్వితీయ బహుమతిని సంస్థ కైవసం చేసుకుంది. సిబ్బంది సంక్షేమం, ఉత్పత్తి కేటగిరీలో ప్రథమ, సాంకేతికత ద్వారా ప్రయాణికులకు మెరుగైన సేవలందించినందుకు మరో ప్రథమ బహుమతిని సొంతం చేసుకుంది. ఐదు అవార్డులను న్యూదిల్లీలో ఈ నెల 15న టీఎస్ఆర్టీసీ ఉన్నతాధికారులకు అందజేయనున్నట్టు ఏఎస్ఆర్‌టీయూ ప్రకటించింది. జాతీయ స్థాయి అవార్డులు గెలుచుకోవడం పట్ల రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ హర్షం వ్యక్తం చేశారు. సిబ్బంది నిబద్ధత, అంకితభావం, క్రమశిక్షణతో పనిచేయడం వల్లే సంస్థకు ఈ పురస్కారాలు దక్కాయన్నారు. అవార్డులు వచ్చేలా కృషి చేసిన అధికారులు, సిబ్బందిని అభినందించారు. టీఎస్ఆర్టీసీ దేశానికే రోల్ మోడల్‌గా నిలిచిందని సంస్థ ఎండీ వీసీ సజ్జనార్ తెలిపారు. సంస్థ అభివృద్ధికి, ప్రయాణికులకు మెరుగైన సేవలందించేందుకు అధికారులు, సిబ్బంది చేస్తున్న కృషికి ఈ అవార్డులు నిదర్శనమని పేర్కొన్నారు.

పేదల గుండెల్లో వెలిగిన గృహ'జ్యోతి'

జరుగుతోంది. గత ప్రభుత్వ హయాంలో సీజన్లవారీగా కరెంటు బిల్లులు తడిసిమోపెడు కావడంతో ఒక్కో సందర్భంలో 1000-1500 వరకు ఈ కుటుంబాల్లో విద్యుత్ బిల్లు వచ్చింది. అప్పటివరకు నాలుగైదు వందల్లోపు ఉన్న బిల్లు కాస్త వెయ్యికి చేరువ కావడం సామాన్యులకు గుదిబండగా మారింది. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ ఇచ్చిన హామీ అమలు కావడంతో రాష్ట్రవ్యాప్తంగా హర్షం వ్యక్తమవుతోంది. లక్షలాది కుటుంబాల ఇండ్లల్లో విద్యుత్ వెలుగులు విరజిమ్మనున్నాయి. బిల్లు భయానికి ఫ్యాన్లు, స్విచ్‌లు కట్టేసే గత అనుభవాలు ఇక మొదలు ఈ కుటుంబాల్లో దూరంకానున్నాయి. గృహజ్యోతి పథకం ద్వారా వేసవికాలంలో ఫ్యాన్ల గాలిని హాయిగా ఆస్వాదించనున్నారు.

ఖర్చయినా.. హామీ అమలు

200 యూనిట్ల కంటే తక్కువగా విద్యుత్ వినియోగిస్తున్న కుటుంబాలకు ఉచితంగా సేవలందించాలనేది కాంగ్రెస్ గ్యారంటీ కాగా.. ఈ లెక్కలోకి లక్షలాది కుటుంబాలు రానున్నాయి. ఇప్పటికే గృహ జ్యోతి పథకానికి 1,09,01,255 మంది దరఖాస్తు చేసుకున్నారు. ఇందులో తెల్ల రేషన్ కార్డు ఉన్న కుటుంబాల సంఖ్య 64 లక్షలు. అందులో ఈ పథకానికి 34,59,585 మందిని అర్హులుగా గుర్తించారు. జీరో బిల్లులు రానివారికి సైతం ప్రత్యామ్నాయ చర్యలు చేపడుతున్నారు. ఈ పథకం ద్వారా రాష్ట్ర ప్రభుత్వానికి సంవత్సరానికి సుమారు రూ.3,400 కోట్లు ఖర్చవుతుందని అంచనా. తెలంగాణ ఖజానా దివాళా తీసిందని ప్రభుత్వ పెద్దలే చెబుతున్నప్పటికీ.. ప్రజలకు ఇచ్చిన హామీని ఎలాగైనా నెరవేర్చాలని సర్కారు సంకల్పించడం గమనార్హం. రాష్ట్రవ్యాప్తంగా మంత్రులు, ఎమ్మెల్యేలు గృహజ్యోతి పథకాన్ని లాంఛనంగా ప్రారంభించిన సందర్భంగా సామాన్యుల్లో నవ్వులు విరబూస్తున్న దృశ్యాలు దర్శనమిస్తున్నాయి. ఇదే పథకంలో భాగంగా త్వరలో గ్యాస్ సిలిండర్ కూడా 500 రూపాయలకే లభించనుండటంతో పేదలు ఆతృతగా ఎదురుచూస్తున్నారు. గ్యారంటీలను పక్కాగా అమలు చేస్తూ వ్యూహాత్మకంగా వెళ్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం పార్లమెంటు ఎన్నికల్లోనూ తెలంగాణలో మెజార్టీ సీట్లు కైవసం చేసుకునే అవకాశాలున్నాయని విశ్లేషకులు భావిస్తున్నారు.

అంగన్వాడీ కేంద్రాల్లో బయోమెట్రిక్

- పౌష్టికాహారం అందించేందుకు కట్టుదిట్టమైన చర్యలు
- అంగన్వాడీ కేంద్రాలకు చూడముచ్చటైన డిజైన్
- దివ్యాంగులకు విద్యా ఉద్యోగ రిజర్వేషన్ల అమలు
- ట్రాన్స్‌జెండర్ల సంక్షేమానికి ప్రత్యేక విధానం : సీఎం రేవంత్ రెడ్డి

హైదరాబాద్(జనంసాక్షి):అంగన్వాడీ కేంద్రాల్లో గర్భిణీలు, బాలింతలకు సరైన పౌష్టికాహారం అందించేలా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. పౌష్టికాహార లోపం, రక్తహీనతతో రాష్ట్రంలో గర్భిణులు, బాలింతలు, చిన్నారులు అనారోగ్యం పాలవుతున్నట్లు ఎన్హెచ్ఎఫ్ఎస్ వెల్లడించిన గణాంకాలు ఆందోళనకరంగా ఉన్నాయని అన్నారు. ఆరోగ్య ప్రమాణాలు పెరగాల్సింది పోయి, దిగజారటం సరైంది కాదని ముఖ్యమంత్రి అన్నారు. అందుకే అంగన్ వాడీ కేంద్రాల ద్వారా పౌష్టికాహారం అసలైన లబ్ధిదారులకు అందుతుందా.. లేదా పక్కాగా అధికారులు పర్యవేక్షించాలని సీఎం సూచించారు. కేవలం రికార్డుల్లో రాసుకొని పౌష్టికాహారం దుర్వినియోగం జరగకుండా ఉండేందుకు తగిన చర్యలు తీసుకోవాలని చెప్పారు. గర్భిణులు, బాలింతలు, చిన్నారులకు బయో మెట్రిక్ అమలు చేయాలని సీఎం ఆదేశాలు జారీ చేశారు. రాష్ట్రంలో ఉన్న 35 వేల అంగన్ వాడీ కేంద్రాల్లోనూ సీసీ కెమెరాలు, వాటి పరిధిలో బయోమెట్రిక్ విధానం ఏర్పాటు చేయాలని సూచించారు. ఆడిటింగ్ వీలుండేలా అన్ని రికార్డులను డిజిటల్ రూపంలో భద్రపరచాలని చెప్పారు. జీహెచ్ఎంసీ పరిధిలో జనాభాకు సరిపడే అంగన్వాడీ కేంద్రాలు లేనందున, మొబైల్ అంగన్వాడీ కేంద్రాలను ఏర్పాటు చేయాలనే చర్చ జరిగింది. ఇతర రాష్ట్రాల్లో అమలవుతున్న విధానాలను అధ్యయనం చేసి పైలెట్ ప్రాజెక్టుగా చేపట్టాలని సీఎం సూచించారు. మహిళా శిశు సంక్షేమ శాఖ పథకాలను మరింతగా ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు ఆరు నెలలకోసారి ప్రత్యేక వారోత్సవం నిర్వహించి విస్తృతంగా ప్రచారం చేపట్టాలన్నారు. పాఠశాల స్థాయి నుంచే శానిటరీ నాప్కిన్స్ వినియోగంపై బాలికలకు అవగాహన కల్పించి, నాప్కిన్స్ పంపిణీ చేయాలని చర్చ జరిగింది. స్వయం సహాయక సంఘాల మహిళలతో శానిటరీ నాప్కిన్స్ తయారీ చేయించాలని, అందుకు అవసరమైన యూనిట్లు నెలకొల్పాలని ఆదేశించారు. విద్యాశాఖ, స్త్రీ శిశు సంక్షేమ శాఖ, గ్రామీణాభివృద్ధి శాఖ సమన్వయంతో ఈ కార్యక్రమం చేపట్టాలని చెప్పారు. రాష్ట్రంలో ఉన్న వాటిలో ఇప్పటికే 12315 అంగన్ వాడీ కేంద్రాలు అద్దె భవనాల్లో ఉన్నాయి. వీటికి సొంత భవనాలను నిర్మించే ప్రతిపాదనలను సిద్ధం చేయాలని సీఎం అధికారులను ఆదేశించారు. ఉపాధి హామీ పథకం నిధులను జోడించి మొదటి ప్రాధాన్యతగా అంగన్వాడీ భవన నిర్మాణాలు చేపడుతామని చెప్పారు. రాష్ట్రమంతటా ఎక్కడ చూసినా ఒకే డిజైన్తో అంగన్వాడీ కేంద్రాల బ్రాండింగ్ ఉండాలని సీఎం పలు సూచనలు చేశారు. చూడగానే ఆకర్షించేలా అంగన్వాడీ కేంద్రాల భవనాలన్నింటికీ ప్రత్యేకంగా డిజైన్ చేయాలని చెప్పారు. మాతా, శిశు సంక్షేమం ఉట్టిపడే చిత్రాలు, ఆకర్షించే రంగులతో ఈ కేంద్రాలను అందంగా తీర్చిదిద్దాలని చెప్పారు. అవసరమైతే ఆరేండ్ల లోపు చిన్నారులకు ప్రీ ప్రైమరీ ఎడ్యుకేషన్ ను అంగన్వాడీ కేంద్రాల్లోనే అందించేందుకు ఉన్న సాధ్యాసాధ్యాలను పరిశీలించాలని సీఎం సూచించారు. దివ్యాంగులకు విద్య, ఉద్యోగ అవకాశాల్లో రిజర్వేషన్లను వెంటనే అమలు చేయాలని ముఖ్యమంత్రి ఆదేశాలు జారీ చేశారు. చట్ట ప్రకారం ఉద్యోగాల్లో 4 శాతం, విద్యావకాశాల్లో 5 శాతం, అన్ని పథకాల్లో 5 శాతం రిజర్వేషన్లు అమలు కావాల్సి ఉందని అధికారులు సీఎం దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే ఫైలు సిద్ధం చేసి పంపించాలని సీఎం ఆదేశించారు. రాష్ట్రంలో మరిన్ని వృద్ధాశ్రమాల ఏర్పాటుకు కార్పొరేట్ సంస్థల సహకారం తీసుకోవాలని చెప్పారు. ట్రాన్స్? జెండర్లకు వైద్య సదుపాయాలు అందుబాటులో లేవని, గాంధీ, ఉస్మానియా హాస్పిటల్లోనే వారికి చికిత్సలు చేస్తున్నారనే చర్చ జరిగింది. మెడికల్ కాలేజీలతో అనుసంధానంగా ఉన్న టీచింగ్ హాస్పిటల్స్ అన్నిట్లో ట్రాన్స్‌జెండర్లకు వైద్య చికిత్సలు అందించేందుకు ఏర్పాట్లు చేయాలని సీఎం సూచించారు. ప్రభుత్వ పథకాలన్నీ వారికి వర్తించేలా, వారికి సరైన అవకాశాలు కల్పించేందుకు, సంక్షేమానికి వీలుగా ప్రత్యేక విధానాన్ని తయారు చేయాల్సి ఉందని అన్నారు. మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, ముఖ్య కార్యదర్శి వాకాటి కరుణ, మాతా శిశు సంక్షేమ విభాగం డైరెక్టర్ క్రాంతి వెస్లీ, వృద్ధులు, దివ్యాంగులు, ట్రాన్స్జెండర్ల సంక్షేమ విభాగం శైలజ, సంబంధిత శాఖ అధికారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

యాదాద్రి కాదు.. యాదగిరిగుట్టనే

కాళేశ్వరం పనికిరాదని ఎన్‌డీఎస్‌ఏ రిపోర్ట్ ఇచ్చింది. ప్రజలే కేసీఆర్‌ను నామరూపాలు లేకుండా చేశారు. ఎంపీ అభ్యర్థులపై అంతర్గత సర్వే జరుగుతోంది. భువనగిరి నుండి పోటీ చేయమని రాహుల్ గాంధీని కోరాను. భువనగిరి, ఖమ్మం, నల్గొండలో.. దక్షిణాదిలో టాప్ మెజార్టీ వస్తుంది. మోదీ కంటే రాహుల్ గాంధీ ఎక్కువ మెజారిటీతో గెలుస్తారని మంత్రి కోమటిరెడ్డి అన్నారు.యాదగిరిగుట్టను కేసీఆర్ సీఎం అయిన తర్వాత అభివృద్ధి చేశారు. యాదాద్రిగా పేరు మార్చారు. కానీ యాదగిరిగుట్టగానే ఎక్కువ మంది పిలుస్తున్నారు. అదేపేరు ఉండాలన్న డిమాండ్ చాలా కాలంగా ఉంది. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక మరోసారి తెరపైకి వచ్చింది. యాదాద్రి పేరును మళ్లీ యాదగిరిగుట్టగా మారుస్తామని ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య రెండు రోజుల కిందట ప్రకటించారు. సీఎం రేవంత్ రెడ్డి త్వరలోనే ఆలయాన్ని సందర్శిస్తారని చెప్పారు. ఆలయ అభివృద్ధిపై రేవంత్ రెడ్డి ప్రత్యేక దృష్టి సారించినట్లు చెప్పుకొచ్చారు. సీఎం రేవంత్ రెడ్డి త్వరలోనే ఆలయాన్ని సందర్శిస్తారని చెప్పారు. ఆలయ అభివృద్ధిపై రేవంత్ రెడ్డి ప్రత్యేక దృష్టి సారించినట్లు చెప్పుకొచ్చారు. నెల రోజుల్లోగా సమీక్ష సమావేశం నిర్వహిస్తామని అయిలయ్య వెల్లడించారు. క్షేత్రానికి పూర్వం నుంచి ఉన్న పేరును మార్చడం సరికాదన్న అయిలయ్య.. తిరిగి యాదగిరిగుట్టగా పేరు మార్చే ఆలోచన చేస్తున్నట్లు చెప్పారు. అయితే యాదగిరిగుట్టగా ఉన్న పేరును మాజీ సీఎం కేసీఆర్ యాదాద్రిగా మారుస్తూ గతంలో నిర్ణయం తీసుకున్నారు. తిరుమల వెంకన్న ఆలయం స్థాయిలో ఈ ఆలయాన్ని అభివృద్ధి చేయాలనే ఆలోచనతో యాదాద్రి అని నామకరణం చేస్తూ.. ఆలయాన్ని పునర్నిర్మించాలని నిర్ణయించి నప్పుడు ప్రకటించారు. యాదాద్రి పేరును చినజీయర్ స్వామి సూచించారనే ప్రచారం కూడా జరిగింది. అయితే ఆ తర్వాత యాదాద్రిని తిరిగి యాదగిరిగుట్టగా మారుస్తారనే వార్తలు వచ్చాయి. క్షేత్ర పర్యటనకు అప్పట్లో సీఎంగా ఉన్న కేసీఆర్ వచ్చిన సమయంలో యాదగిరిగుట్ట అనే పేరుతోనే ముఖ్యమంత్రి కార్యాలయం ప్రకటనలు విడుదల చేసింది. దీంతో గుడి పేరును తిరిగి యాదగిరిగుట్టగా మారుస్తున్నారనే వార్తలు వచ్చాయి. అయితే దానిపై ఎలాంటి ఉత్తర్వులు వెలువడలేదు. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారిక నిర్ణయం తీసుకుని జీవో విడుదల చేసే అవకాశం ఉంది. యాదాద్రి కాదు ఇకపై యాదగిరిగుట్టగా పిలువబడుతుందని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. యాదాద్రి పేరును యాదగిరి గుట్టగా మారుస్తూ త్వరలోనే జీఓ విడుదల చేస్తామని కోమటిరెడ్డి వెల్లడించారు.

హిమాచల్‌లో ఇంకా ఉత్కంఠే..

ఎన్నికైన ప్రజాప్రతినిధులకు తగిన గౌరవం లభించడం లేదు. క్రాస్ ఓటింగ్‌లో పాల్గొన్న తొమ్మిది మంది ఎమ్మెల్యేలు కాకుండా మరో తొమ్మిది మంది మాతో టచ్‌లో ఉన్నారు. మంత్రి విక్రమాదిత్య సింగ్ దిల్లీకి వెళ్తూ మమ్మల్ని కలిశారు. ప్రభుత్వంతో సర్దుబాటు చేసుకోమని మాకు చెప్పలేదు. ప్రభుత్వంతో ఆయనకు కొన్ని ఇబ్బందులు ఉన్నాయి. మాకు తిరిగివచ్చే ఉద్దేశం లేదు" అని రాణా స్పష్టంచేశారు.క్రాస్ ఓటింగ్‌కు పాల్పడటంపై స్పందిస్తూ.. "రాష్ట్రానికి చెందిన ఎంతోమంది నేతలు ఉండగా.. బయటినుంచి వచ్చిన అభిషేక్ మను సింఘ్వీని నిలబెట్టడంతో మేం కలత చెందాం. హిమాచల్ ప్రయోజనాల కోసమే అలా చేశాం" అని వెల్లడించారు. 68మంది సభ్యులున్న హిమాచల్ ప్రదేశ్ అసెంబ్లీలో కాంగ్రెస్‌కు 40, భాజపాకు 25 మంది ఎమ్మెల్యేలున్నారు. మరో ముగ్గురు స్వతంత్రులు. ఇటీవల జరిగిన రాజ్యసభ ఎన్నికల్లో ఆరుగురు కాంగ్రెస్, ముగ్గురు స్వతంత్ర ఎమ్మెల్యేలు భాజపాకు ఓటేశారు. దీంతో కాంగ్రెస్, భాజపాలకు 34 చొప్పున ఓట్లు వచ్చాయి. ఫలితం టై కావడంతో నిబంధనల ప్రకారం లాటరీ తీశారు. అందులో భాజపాకు చెందిన హర్ష్ మహాజన్‌ను అదృష్టం వరించింది. కాంగ్రెస్ సీనియర్ నేత సింఘ్వీ పరాజయం పాలయ్యారు.ఈ క్రాస్ ఓటింగ్ తర్వాత ఆరుగురు ఎమ్మెల్యేలపై సుఖు సర్కార్ అనర్హత వేటు వేసిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలోనే రెండు రోజుల క్రితం సంక్షోభం ముగిసిందని కాంగ్రెస్ పరిశీలకులు ప్రకటించారు. కానీ ఆ వెంటనే ఆ పార్టీ రాష్ట్ర చీఫ్ ప్రతిభాసింగ్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. తమకంటే ప్రధాని మోదీ నేతృత్వంలోని భాజపా మెరుగ్గా పనిచేస్తోందని ఆమె మాట్లాడటం చర్చనీయాంశమైంది. ఇదిలాఉంటే.. ఆమె కుమారుడు విక్రమాదిత్య సింగ్ ఫేస్‌బుక్ బయో నుంచి తన అధికారిక గుర్తింపు తొలగించారు. ఆయన ఇప్పటివరకు పీడబ్ల్యూడీ మంత్రిగా ఉన్న సంగతి తెలిసిందే.

భాజపా తొలిజాబితా విడుదల

ప్రకటించగా, మధ్యప్రదేశ్ నుంచి 24 స్థానాలు, గుజరాత్ నుంచి 15 స్థానాలు, రాజస్థాన్-15, కేరళ-12, తెలంగాణ-9 మంది, ఢిల్లీ-5, జమ్మూ-2, ఉత్తరాఖండ్-2, గోవా-1, త్రిపుర-1, అండమాన్ 1 స్థానానికి అభ్యర్థుల పేర్లను ప్రకటించారు. ఎన్డీయేకు 400 సీట్ల లక్ష్యంగా బీజేపీ ముందుకు వెళ్తుందని, బీజేపీకి 370కి పైగా సీట్లు వస్తాయని ఈ సందర్భంగా తావడే, అర్జున్ పాండే ధీమా వ్యక్తం చేశారు. మళ్లీ మోదీ నేతృత్వంలోనే బీజేపీ ప్రభుత్వం రావాలని ప్రజలు కోరుకుంటున్నట్టు చెప్పారు. లోక్‌సభ ఎన్నికల అభ్యర్థుల జాబితాపై ఇన్నాళ్ల సస్పెన్స్‌కి తెర దించుతూ బీజేపీ ఫస్ట్ లిస్ట్‌ని విడుదల చేసింది. 195 అభ్యర్థులతో కూడిన ఈ జాబితాని వినోద్ తావడే విడుదల చేశారు. ఈ లిస్ట్‌లో మొత్తం 34 మంది మంత్రులున్నారు. 57 మంది ఓబీసీలకు అవకాశమిచ్చింది. అరుణాచల్ ప్రదేశ్ నుంచి కిరణ్ రిజిజు బరిలోకి దిగనున్నారు. ఉత్తర ఢిల్లీ నుంచి మనోజ్ తివారి పోటీ చేయనున్నారు. గుజరాత్‌లోని పోరుబందర్ నుంచి మన్‌సుఖ్ మాండవియ, అసోంలోని దిబ్రఘర్ నుంచి శర్వానంద్ సోనోవాలా పోటీ చేస్తారని వినోద్ తావడే వెల్లడించారు. జమ్ముకశ్మీర్‌లోని ఉదంపూర్ నుంచి జితేంద్ర సింగ్ పోటీ చేయనున్నారు. త్రిసూర్ నుంచి సురేశ్ గోపీ, పథనంతిట్ట నుంచి ఏకే ఆంటోని బరిలోకి దిగనున్నారు. మధ్యప్రదేశ్‌లోని గుణ నియోజకవర్గం నుంచి జ్యోతిరాదిత్య సింధియా, విదిశా నియోజకవర్గం నుంచి శివరాజ్ సింగ్ చౌహాన్ పోటీ చేయనున్నారు. ప్రధాని నరేంద్ర మోదీ మరోసారి వారణాసి నుంచే బరిలోకి దిగనున్నారు. ఎప్పటిలాగే అమిత్ షా గుజరాత్‌లోని గాంధీనగర్ నుంచి పోటీ చేయనున్నారు. దాదాపు 15 రోజులుగా ఈ జాబితాపై మేధోమథనం చేస్తోంది అధిష్ఠానం. ప్రధాని నరేంద్ర మోదీ, బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా, అమిత్ షా ప్రత్యేకంగా సమావేశమయ్యారు. జాబితాని పూర్తిగా పరిశీలించి ఆ తరవాత ఆమోద ముద్ర వేశారు. రాబోయే లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో బీజేపీ శనివారం తొలి విడత అభ్యర్థులను ప్రకటించగా ముగ్గురు సిట్టింగ్ ఎంపిలకు తిరిగి అవే స్థానాలు దక్కాయి. ఈటెల రాజేందర్ మల్కాజిగిరి నుంచి సీటు దక్కించుకున్నారు. మెదక్‌పై రఘునందన్ రావు విషయంలో స్పష్టత రావాల్సి ఉంది. లోక్‌సభ ఎన్నికలకు బీజేపీ ప్రధాన కార్యదర్శి జాబితాను ఢిల్లీలో విలేకరుల సమావేశంలో ప్రకటించారు. వచ్చే ఎన్నికల్లో 400 సీట్లే లక్ష్యంగా పని చేయనున్నట్లు వినోద్ తావ్‌డే పేర్కొన్నారు. 195 లోక్‌సభ స్థానాలకు తొలి జాబితా ప్రకటించిన బీజేపీ.. ఇందులో తెలంగాణ నుంచి తొమ్మిది మందికి అవకాశం దక్కింది. ముగ్గురు సిట్టింగ్ ఎంపీలు సికింద్రాబాద్ ఎంపీ జీ కిషన్‌రెడ్డి, కరీంనగర్ ఎంపీ బండి సంజయ్, నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అర్వింద్‌కు అవకాశం కల్పించింది. మల్కాజ్‌గిరి నుంచి ఈటెల రాజేందర్, హైదరాబాద్ మాధవీలత, భువనగిరి బూర నర్సయ్య గౌడ్, నాగర్ కర్నూల్ భరత్ ప్రసాద్, జహీరాబాద్ బీబీ పాటిల్, చేవెళ్ల కొండా విశ్వేశ్వర్‌రెడ్డికి అవకాశం కల్పించింది. భరత్ ప్రసాద్ ఎంపి రాములు తనయుడు. బిబి పాటిల్ నిన్ననే బిజెపిలో చేరారు.

రైల్వేలో సమ్మె సైరన్

ఐక్య వేదిక జాయింట్ ఫోరం ఫర్ రిస్టోరేషన్ ఆఫ్ ఓల్డ్ పెన్షన్ స్కీమ్ (జెఎఫ్ఆర్ఒపిఎస్) కేంద్ర ప్రభుత్వాన్ని హెచ్చరించింది. జెఎఫ్ఆర్ఒపిఎస్ కోర్ కమిటీ సమావేశంలో మే 1, 2024 అంతర్జాతీయ కార్మిక దినోత్సవం నుండి ఓపీఎస్ కోసం నిరవధిక సమ్మెను చేపట్టాలని నిర్ణయం తీసుకున్నట్లు కన్వీనర్, ఆల్ ఇండియా రైల్వేమెన్స్ ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి శివ గోపాల్ మిశ్రా తెలిపారు. అంతేకాకుండా ఈ సమ్మెలో ప్రతి ఒక్కరూ కూడా భాగస్వామ్యం కావాలంటూ ఓ ప్రకటనలో పిలుపునిచ్చారు. నూతన పెన్షన్ స్కీమ్ (ఎన్పిఎస్) స్థానంలో నిర్వచించబడిన హామీతో కూడిన పాత పెన్షన్ స్కీంను పునరుద్ధరించాలని ఎంతోకాలంగా రైల్వే ఉద్యోగులందరూ కోరుతున్నా ప్రభుత్వం మాత్రం ఏం మాత్రం పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో ఇప్పుడు ప్రత్యక్ష చర్యకు దిగడం మినహా..మరో మార్గం లేదని జెఎఫ్ఆర్ఒపిఎస్ కన్వీనర్, ఆలిండియా రైల్వేమెన్స్ ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి శివ గోపాల్ మిశ్రా ఒక ప్రకటనలో తెలిపారు. జెఆఫ్ఆర్ఒపిఎస్ ఆధ్వర్యంలో వివిధ ఫెడరేషన్ల ప్రతినిధులు సంయుక్తంగా ఈనెల 19న అధికారికంగా రైల్వే మంత్రిత్వ శాఖకు సమ్మె నోటీసు అందజేయనున్నారు. అంతర్జాతీయ కార్మిక దినోత్సవమైన మేడే నాటి నుంచి దేశవ్యాప్తంగా సమ్మెకు దిగుతామని ప్రభుత్వానికి తెలియజేస్తున్నామని ఆయన అన్నారు. ఈ సమ్మెలో రైల్వే ఉద్యోగులు, కార్మికులతో పాటు ఇతర ప్రభుత్వ విభాగాల ఉద్యోగులు, సంఘాలు కూడా పాల్గొంటాయని ఆలిండియా రైల్వేమెన్స్ ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి మిశ్రా తెలిపారు. సమ్మె నోటీ సును ఇవ్వడానికి అన్ని రాజ్యాంగ సంస్థలు తగు చర్యలు తీసుకోవాలని,, అన్నిరకాల సన్నాహాలు చేయాలని జెఆఫ్ఆర్ ఒపిఎస్ కోరింది. ఒపిఎస్ కార్మికుల ప్రయోజనాల కోసం ఉద్దేశించిందని, నూతన పెన్షన్ పథకం ఉద్యో గుల, కార్మికుల సంక్షేమాన్ని పట్టించుకోదని మిశ్రా విమర్శించారు.ఈ సమ్మెలో ప్రభుత్వ సంఘాలు భాగం కానున్నాయని పేర్కొన్నారు. కార్మికుల ప్రయోజనాల న్నింటిని దృష్టిలో ఉంచుకుని ఈ నిర్ణయం తీసుకున్నట్లు శివగోపాల్ మిశ్రా వివరించారు. దేశంలోనే అతిపెద్ద ప్రభుత్వ సంస్థ అయిన రైల్వేలో సమ్మె అనడంతో సుదూర ప్రాంతాలకు వెళ్లాలనుకునే ప్రయాణికుల

మహిళల ఆర్థిక అభివృద్ధికి సంపూర్ణ సహకారం

● రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు

మంథని, మార్చి 2 (జనంసాక్షి) : మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెంది స్వయం సమృద్ధి సాధించే దిశగా ప్రభుత్వం సంపూర్ణ సహకారం అందిస్తుందని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. శనివారం రాష్ట్ర,ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు మంథని పట్టణంలో ఎన్.ఏ.సి ను సందర్శించి మహిళలకు రెండవ బ్యాచ్ కుట్లు, అల్లికల శిక్షణను ప్రారంభించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు మాట్లాడుతూ.. ప్రభుత్వం అందించే అవకాశాలను పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకుంటూ కుట్లు, అల్లికలను సంపూర్ణంగా నేర్చుకోవాలని, వివిధ డిజైన్లలో మహిళల దుస్తులుకుట్టడం, డిజైన్లు రూపొందించడం నేర్చుకుంటే గణనీయంగా ఆదాయాన్ని ఆర్జించే అవకాశం ఉంటుందని మంత్రి తెలిపారు. ప్రతి బ్యాచ్ లో శిక్షణకు వచ్చే మహిళలకు ఉచితంగా కుట్టు మిషన్ అందిస్తున్నామని, మహిళలు శిక్షణను సంపూర్ణంగా వినియోగించుకుంటూ తమ కాళ్లపై తాము నిలబడే విధంగా ఆదాయం అర్జించాలని అన్నారు. మంచి టెయిలరింగ్ నైపుణ్యం ఉన్న వారికి మార్కెట్ లో మంచి అవకాశాలు అందుబాటులో ఉంటాయని మంత్రి పేర్కొన్నారు. మంథని ఎన్.ఏ.సి లో శిక్షణ పొందే మహిళలకు అవసరమైన మౌళిక వసతులు కల్పించడం జరుగుతుందని, మహిళల అభ్యర్థన మేరకు వెంటనే స్టాండింగ్ ఫ్యాన్లు ఏర్పాటు చేయాలని మంత్రి సంబంధిత అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎన్.ఏ.సి ఇంచార్జి బి.రజిత, మహిళలు, సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

కాళేశ్వరం ప్రాజెక్టుపై బిఆర్ఎస్ నేతలు ప్రజలకు క్షమాపణలు చెప్పాలి

కాళేశ్వరం ప్రాజెక్టుపై ప్రతిపక్షాలు అర్థరహిత విమర్శలు మానుకోవాలని ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు అన్నారు. పెద్దపల్లి జిల్లా మంథనిలో స్వర్గీయ శ్రీపాదరావు జయంతి వేడుకల్లో పాల్గొన్న మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ.. గత ప్రభుత్వ హయాంలో చేపట్టిన పనులలో నాణ్యత, డిజైన్ లోపాలు ఉన్నాయని జాతీయ డ్యామ్ సేఫ్టీ అథారిటీ తెలియజేసిందని, ముందు వారు ప్రజలకు క్షమాపణలు చెప్పాలని మంత్రి డిమాండ్ చేశారు. మంథని ప్రాంతంలో ఉన్న వనరులు ఇక్కడి ప్రజల భూములు వినియోగించుకొని పెద్దపల్లి, భూపాల్ పల్లి జిల్లాకు ఒక్క ఎకరానికి సైతం సాగునీరు అందించకుండా ప్రాజెక్టు రూపకల్పన గత ప్రభుత్వం చేసిందని మంత్రి గుర్తు చేశారు. నిపుణులు, ఎన్.డి.ఎస్.ఏ అందించిన నివేదిక ప్రకారం మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల మరమ్మత్తులు చేసి పునరుద్ధరణ చర్యలు చేపడతామని తెలిపారు.

బీజేపీని గద్దె దించడమే లక్ష్యం

ఆమ్ ఆద్మీ పార్టీ రాష్ట్ర ఇంచార్జ్ కన్వీనర్ దిద్ది సుధాకర్

కరీంనగర్ బ్యూరో, మార్చి 02 (జనం సాక్షి) : బీజేపీని గద్దె దించడమే లక్ష్యమని ఆమ్ ఆద్మీ పార్టీ రాష్ట్ర ఇన్‌చార్జి కన్వీనర్ దిద్ది సుధాకర్ అన్నారు. శనివారం రోజు కరీంనగర్ జిల్లాలో పార్లమెంట్ ఇంచార్జ్ సర్దార్ రణధీర్ సింగ్ రాణా ఆధ్వర్యంలో ఆమ్ ఆద్మీ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ కార్యాలయంలో రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర ఇంచార్జ్ కన్వీనర్ దిద్ది సుధాకర్, కోర్ కమిటీ సభ్యులు బుర్ర రాము గౌడ్, మహిళ వింగ్ రాష్ట్ర అధ్యక్షురాలు హేమ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యమునా గౌడ్ విచ్చేశారు. రాష్ట్ర ఇంచార్జ్ కన్వీనర్ దిద్ది సుధాకర్ మాట్లాడుతూ రానున్న లోక్సభ ఎన్నికల్లో ఇండియా కూటమి భాగంగా కాంగ్రెస్ పార్టీ తో కలిసి పని చేయనున్నామని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం బిజెపి ని గద్ద దించడమే ఆమ్ ఆద్మీ పార్టీ ప్రధాన లక్ష్యమని అన్నారు. రాష్ట్ర కోర్ కమిటీ సభ్యులు బుర్ర రాము గౌడ్ మాట్లాడుతూ... గతంలో కరీంనగర్ జిల్లా మానకొండూరు నియోజకవర్గానికి చెందిన ఇద్దరు పసిపిల్లలకి ఆమ్ ఆద్మీ పార్టీ ఢిల్లీలో లివర్ ట్రాన్స్ ప్లాంట్ ఉచితంగా వైద్యం అందించారని గుర్తు చేశారు. రాష్ట్ర యూత్ అధ్యక్షులు, కరీంనగర్ పార్లమెంట్ ఇంచార్జ్ సర్దార్ రణధీర్ సింగ్ రానా మాట్లాడుతూ... అరవింద్ కేజ్రీవాల్ ఢిల్లీలో ప్రభుత్వం ఉన్న ఎలాంటి పక్షపాతం చూపకుండా తెలంగాణ రాష్ట్ర కరీంనగర్ జిల్లా మానకొండూర్ వాసులకు ఉచిత వైద్యం అందించి కేజ్రీవాల్ ప్రభుత్వం ఆదుకుందన్నారు. తన జిల్లా వాసులకు చేసిన సహాయాన్ని గుర్తు చేస్తూ కరీంనగర్ జిల్లా కమిటీ తరఫున కృతజ్ఞతలు తెలియజేశారు. రణధీర్ సింగ్ ఆధ్వర్యంలో నూతన జిల్లా కమిటీ వేయడం జరిగింది. జిల్లా అధ్యక్షులు వరికిల్ల దినేష్, ప్రధాన కార్యదర్శి ఎండి సాదిక్, ఉపాధ్యక్షుడిగా యశ్వంత్ పటేల్, ఎల్.సంతోష్ కుమార్, కార్మిక సంఘం జిల్లా అధ్యక్షునిగా ఖమ్మం నారాయణ, నగర అధ్యక్షునిగా ఎండి జహ్హార్, మహిళ నగర ఉపాధ్యక్షురాలుగా ఫరా సుల్తానా లని నియమించినట్టు తెలిపారు.

బడుగు బలహీన వర్గాల సంక్షేమానికి శ్రీపాదరావు కృషి

● కామారెడ్డి జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్

కామారెడ్డి జిల్లా ప్రతినిధి మార్చ్ 2 (జనం సాక్షి) : బడుగు బలహీన వర్గాల సంక్షేమానికి మాజీ స్పీకర్ శ్రీపాదరావు కృషి చేశారని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. కామారెడ్డి కలెక్టర్ కార్యాలయంలో శనివారం జిల్లా యువజన, క్రీడల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ స్పీకర్ శ్రీపాదరావు జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ వేడుకలకు కలెక్టర్ హాజరై శ్రీపాదరావు చిత్రపటానికి పూలమాలలు వేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడారు. సర్పంచ్ స్థాయి నుంచి అసెంబ్లీ స్పీకర్ స్థాయి వరకు శ్రీపాదరావు ఎదిగారని కొనియాడారు. కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ చంద్రమోహన్, జిల్లా యువజన, క్రీడల అధికారి వై. దామోదర్ రెడ్డి, కలెక్టరేట్ ఏవో మసూర్ అహ్మద్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

ఎన్డీయే కూటమికి 400 ఎంపీ స్థానాలు ఖాయం

● కామారెడ్డి ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణారెడ్డి

కామారెడ్డి జిల్లా ప్రతినిధి మార్చి 2 (జనం సాక్షి) : కేంద్రంలో ఈసారి ఎన్డీఏ కూటమికి 400 ఎంపీ సీట్లు ఖాయమని కామారెడ్డి ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణ రెడ్డి అన్నారు. తెలంగాణలో కూడా అత్యధిక స్థానాల్లో బీజేపీ గెలుస్తుందని,దేశ ప్రజలందరూ బీజేపీ నరేంద్ర మోది పాలన కోరుకుంటున్నారని,తెలంగాణలో ప్రభుత్వం మారింది కానీ తీరు మారలేదని,గత బిఆర్ఎస్ ప్రభుత్వం లాగే ప్రస్తుత కాంగ్రెస్ ప్రబుత్వం వ్యవహరిస్తుందని అన్నారు. విజయ సంకల్ప యాత్ర కామారెడ్డి శనివారం చేరిన సందర్భంగా బీజేపీ జిల్లా కార్యాలయంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలో ఈ సారి ఎన్ డి ఏ కూటమికి 400 ఎంపీ సీట్లు ఖాయం అని జోస్యం చెప్పారు. తెలంగాణలో కూడా అత్యధిక స్థానాల్లో బీజేపీ గెలుస్తుందనీ అన్నారు. దేశ ప్రజలందరూ బీజేపీ నరేంద్ర మోది పాలన కోరుకుంటున్నారనీ బీజేపీ 370 స్థానాల్లో విజయం సాధిస్తుందని అన్నారు.తెలంగాణలో ప్రభుత్వము మారింది కానీ తీరు మారలేదనీ, గత బిఆర్ఎస్ ప్రభుత్వం లాగే ప్రస్తుత కాంగ్రెస్ ప్రబుత్వం వ్యవహరిస్తుందనీ అన్నారు.

అర్హులందరికీ గృహ జ్యోతి లబ్ధి చెందేలా అధికారులు చర్యలు తీసుకోవాలి

గృహ జ్యోతి పథకం అమలుకు రేషన్ కార్డు నిబంధన వల్ల కొంత మంది అర్హులకు అన్యాయం జరిగే అవకాశం ఉందని,200 యూనిట్ల నిబంధన వల్ల కొన్ని ఇబ్బందులు ఎదుర్కోవలసి వస్తుందని,కామారెడ్డి శాసన సభ్యులు కాటిపల్లి వెంకట రమణ రెడ్డి అన్నారు.కామారెడ్డి జిల్లా కేంద్రంలో 42 వ వార్డు పరిధిలో గృహ జ్యోతి పథకం శనివారం ప్రారంభోత్సవ కార్యక్రమం ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కామారెడ్డి శాసన సభ్యులు కాటిపల్లి వెంకట రమణ రెడ్డి మాట్లాడుతూ గత ఎన్నికల సమయంలో మాట ఇచ్చిన ప్రకారం 6 గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా గృహ జ్యోతి పథకాన్ని ప్రారంభించడం అనందదాయకం అని అన్నారు. అర్హులకు అందరికీ గృహ జ్యోతి పథకం ద్వారా లబ్ధి చెందేలా అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. గృహ జ్యోతి పథకము అమలుకు రేషన్ కార్డు నిబంధన వల్ల కొంత మంది అర్హులకు అన్యాయం జరుగుతుందని అన్నారు. 200 యూనిట్ల నిబంధన వల్ల కొన్ని ఇబ్బందులు ఎదుర్కోవల్సి వస్తుందని అన్నారు.ఈ సమస్య పరిష్కరిస్తే అందరికీ న్యాయం జరుగుతుందని అన్నారు.

మౌలిక వసతుల రూపకల్పనే ధ్యేయం

● రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్‌ఠాకూర్

గోదావరిఖని, మార్చి 2, (జనంసాక్షి) : రామగుండం కార్పొరేషన్‌తో పాటు నియోజకవర్గంలో రోడ్డు, మౌలికవసతుల రూపకల్పనే ధ్యేయంగా కాంగ్రెస్ పార్టీ ముందుకు సాగుతున్నదని ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ అన్నారు. శనివారం 26వ డివిజన్ మార్కండేయకాలనీ, కృష్ణ టెంపుల్ ఏరియాలో రూ.8లక్షలతో సిసి రోడ్డు పనులకు మక్కాన్‌సింగ్ శంకుస్థాపన చేశారు.పనులను నాణ్యత ప్రమాణాలతో పూర్తి చేయాలని,ప్రజలకు ఇబ్బందికలగకుండా వీలైనంత త్వరగా పూర్తిచేయాలని ఈ సందర్భంగా పేర్కొన్నారు. కార్పొరేషన్ మేయర్ బండి అనిల్ కుమార్, డివిజన్ కార్పొరేటర్, డివిజన్ ప్రెసిడెంట్, కాంగ్రెస్ పార్టీ నాయకులతో పాటు జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబమూర్తి, పూర్వ 45వ డివిజన్ కార్పొరేటర్ దాసరి ఉమాదేవి, అధికారులు, డివిజన్ అధ్యక్షులు, మహిళా నాయకురాళ్లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

మాజీ స్పీకర్ శ్రీపాదరావు జయంతి వేడుకలు

● అధికారికంగా పాల్గొన్న కలెక్టర్ ప్రమేల సత్పతి , ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ
● జిల్లా, నగర కాంగ్రెస్ కార్యాలయాల్లో వేడుకలు
● విగ్రహానికి పూలమాలలు వేసిన అనంతరం కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో అన్నదానం

కరీంనగర్ బ్యూరో, మార్చి 02 (జనం సాక్షి) : మాజీ స్పీకర్, అజాత శత్రువు శ్రీపాద రావు జయంతి వేడుకలు నగరంలో ఘనంగా నిర్వహించారు. అధికారికంగా కలెక్టర్ ప్రమేల సత్పతి శ్రీపాద రావు విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం మానకొండూర్ ఎమ్మెల్యే , జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు కవ్వంపల్లి సత్యనారాయణ, నగర కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి తదితరులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కాంగ్రెస్ శ్రేణులు జిల్లా, నగర కాంగ్రెస్ కార్యాలయాల్లో , బస్టాండ్ కూడలి వద్ద గల శ్రీపాద రావు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం నగర కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో అన్నదానం చేశారు. ఈ కార్యక్రమాలలో అంజన్ కుమార్, సమధ్ నవాబ్, ఎండి తాజ్, కొరివి అరుణ్ కుమార్, శ్రవణ్ నాయక్, గుండాటి శ్రీనివాస్ రెడ్డి, చర్ల పద్మ, అఖిల్, దన్న సింగ్, జీడి రమేష్, ఎండి చాంద్, లయక్, అస్తపురం రమేష్, వంగళ విద్యా సాగర్, ముక్క భాస్కర్, మాసుమ్ ఖాన్, కొట్టే ప్రభాకర్, షబానా మహమ్మద్, మహమ్మద్ భారీ, బషీర్, కీర్తి కుమార్, జమీల్, ఖలీల్, మామిడి సత్యనారాయణ రెడ్డి, మహాలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

దళిత, ముస్లింల, పీడిత ప్రజల గొంతుక ఎంఐఎం

● ఘనంగా ఎంఐఎం పార్టీ 66వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు
● దారుస్సలాంలో పార్టీ జెండాను ఆవిష్కరించిన నగర అధ్యక్షుడు గులాం అహ్మద్ హుస్సేన్

కరీంనగర్ బ్యూరో, మార్చి 02 (జనంసాక్షి) : ప్రస్తుత విపత్కర పరిస్థితుల్లో, దేశంలో కుల, మత, వర్గ, లింగ విభేదాలు సృష్టించి బిజెపి ఓటు బ్యాంకు రాజకీయాలకు పాల్పడుతోందని ఇటువంటి ప్రమాదకర పరిస్థితుల్లో భూమికోసం భుక్తి కోసం పీడిత తాడిత ప్రజల విముక్తి కోసం పార్లమెంటు వేదికగా గొంతెత్తి ప్రశ్నించేది కేవలం ఎంఐఎం పార్టీ మాత్రమేనని దేశంలో దళితులకు, ముస్లింలకు, బడుగు బలహీన వర్గాలకు, పీడితులకు, అణగారిన వర్గాలకు అండగా నిలిచి వారి పట్ల జరుగుతున్న దాడులు, దమననీతి, పాలకులు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక కార్యకలాపాలను పార్లమెంట్లో నినదించి, పాలకుల మెడలు వంచి, నిగ్గుదీసి, బాధితుల పక్షాన నిలిచేది కేవలం ఎంఐఎం అధినేత బారిస్టర్ అసదుద్దీన్ ఓవైసీ మాత్రమేనని ఎంఐఎం పార్టీ నగర అధ్యక్షుడు తెలంగాణ కమిటీ సభ్యుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్ అన్నారు. శనివారం ఎంఐఎం పార్టీ 66వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని నగరంలోని ఎంఐఎం పార్టీ కార్యాలయం దారుస్సలాంలో గులాం అహ్మద్ హుస్సేన్, పార్టీ శ్రేణులతో కలిసి పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఎంఐఎం జిందాబాద్.. అసదుద్దీన్ ఒవైసీ.. అక్బరుద్దీన్ ఒవైసీ జిందాబాద్ అంటూ నినాదాలు చేశారు. స్వీట్లు పంచి పెట్టారు. ఈసందర్భంగా గులాం అహ్మద్ హుస్సేన్ మాట్లాడుతూ... తమ అధినేత హైదరాబాద్ ఎంపీ బారిష్టర్ అసదుద్దీన్ ఒవైసీ, ఎమ్మెల్యే అక్బరుద్దీన్ ఒవైసీ ల కృషి ఫలితంగా నేడు దేశ వ్యాప్తంగా ఎంఐఎం పార్టీ విస్తరించిందన్నారు. మహానియులైన దివంగత అబ్దుల్ వాహేద్ ఒవైసీ, సుల్తాన్ సలావుద్దీన్ ఒవైసీలు శ్రమించి, ఎన్నో వ్యయ ప్రయాసలకు ఓర్చి, పార్టీని త్యాగాల పునాదులపై నిర్మాణం చేశారన్నారు. బారిష్టర్ అసదుద్దీన్ ఒవైసీ సారథ్యంలో ఎంఐఎం పార్టీ 14 రాష్ట్రాల్లో విస్తరించడమే వారి పనితీరుకు నిదర్శనమన్నారు. గడచిన నాలుగు సంవత్సరాల కాలంలో నగరంలో 36 డివిజన్లతో పాటు రూరల్ మండలంలో క్షేత్ర స్థాయిలో ఎంఐఎంను గడప గడపకు తీసుకెళ్లి బూత్ స్థాయిలో బలోపేతం చేశామన్నారు. రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో అందరం కలిసికట్టుగా శ్రమించి 25 డివిజన్లను కైవసం చేసుకుంటామని, మున్సిపల్ కార్పోరేషన్ పై ఆకుపచ్చ జెండా ఎగురవేస్తామన్నారు. హైదరాబాద్ ప్రజలకు కరీంనగర్ ఎంఐఎం పార్టీ శాఖ పక్షాన కృతజ్ఞతలు తెలిపారు. గులాం అహ్మద్ హుస్సేన్. దేశంలోని పేద, పీడితులకు అండగా, పార్లమెంట్లో, పలు రాష్ట్రాల్లోని అసెంబ్లీలలో పాలకుల మెడలు వంచి, గొంతెత్తి నినదించేందుకు, హైదరాబాద్ ప్రజలు అవకాశం కల్పించారూ కాబట్టే, ఆమాత్రం దేశంలో బాధితులకు న్యాయం జరుగుతుందన్నారు. ఈకార్యక్రమంలో మాజీ డిప్యూటీ మేయర్ అబ్బాస్ సమీ, ఎంఐఎం నగర ప్రధాన కార్యదర్శి బర్కత్ అలీ, జాయింట్ సెక్రటరీలు ఖమరుద్దీన్, ఆతిన, కార్పొరేటర్ అఖీల్ ఫిరోజ్, నాయకులు అలిబాబా, అజర్, ఫసియుద్దీన్ ఖాలీద్, సాజిద్, షకిలుద్దీన్, సలీం, ఎజాజ్ ఖురేషి, హాజీ బాబా, షాకిర్ నష్దీ, అయూబ్ బాజమాల్ తదితరులు పాల్గొన్నారు.

గ్రీన్‌ఫీల్డ్ కాలనీలో కోర్టు కేసు వల్ల ఇండ్లను నిర్మించలేకపోతున్నాం

అల్వాల్, మార్చి 02 (జనంసాక్షి) : 30 సంవత్సరాలుగా ఇళ్లు కట్టుకోలేక ఇబ్బంది పడుతున్నామని 1989 సంవత్సరంలో రిజిస్టర్ దస్తావేజులు కలిగి కోర్టు కేసు ఉన్నందున కొందరు పోగా మిగిలిన 75 నుండి 80 సంవత్సరాల వాళ్ళం ఉన్నామని గ్రీన్ ఫీల్డ్ కాలనీ వాసులు ఆందోళన వ్యక్తం చేశారు. శనివారం వెంకటాపురం డివిజన్ గ్రీన్ ఫీల్డ్ కాలనీలో శనివారం మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రీన్ ఫీల్డ్ కాలనీలో గత 30 సంవత్సరాల క్రితం ఇళ్ల స్థలాలు కొనుక్కొని 1989 సంవత్సరంలో రిజిస్టర్ దస్తావేజులు ఉండి కోర్టు కేసు మూలాన ఇండ్లను కట్టుకోలేక ఇబ్బందులు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయము స్థానిక అధికారులకు పాలకులకు తెలుసునని కోర్టులో కేసు ఉన్నందున 166 జీవో ద్వారా దరఖాస్తు చేసుకున్న పరిష్కరించబడలేదని వాపోయారు. కాలనీలో 120 ఇండ్లు ఉండగా మిగతా ప్లాట్లు కోర్టు స్టేటస్ కో కారణంగా ఖాళీగా ఉన్నాయని తెలిపారు. తమందరు 75 నుండి 80 సంవత్సరాల వాళ్లమని కొందరు పోగా మిగిలిన వాళ్ళము పాలకులు కోర్టులు అధికారులు తమకు న్యాయం చేస్తారని ఎదురు చూస్తున్న తరుణంలో పిడుగు పడ్డట్టుగా గత రెండు రోజుల నుండి వేరే వాళ్ళు తమ ప్లాట్లను చెరిపి రేకులతో ప్రహరీ నిర్మించారని సుమారు 40 మందిని మొహరించి బెదిరిస్తూ దౌర్జన్యంగా కబ్జా చేశారని ఆరోపించారు. దీంతో జిల్లా అధికారులకు కలెక్టర్ కు సమాచారం ఇచ్చిన ఫలితం లేదని మూడు రోజుల తర్వాత పని ఆగినదని ఇది తాత్కాలికమై నదని ఆవేదన చెందారు. 1987లో వెంచర్ ఏర్పాటు చేశారు. 1989లో రిజిస్టరై ఇండ్లు కూడా ఉన్న స్థలంలో స్థానికులతో కుమ్మక్కై 2023 సంవత్సరంలో పాస్ బుక్ లను అందించిన అధికారులపై చర్యలు తీసుకోవాలని తమకు న్యాయం చేయాలని ముఖ్యమంత్రి కి అర్జిపెట్టుకున్నామని వెల్లడించారు. తాసిల్దార్ భావిస్తున్నట్లుగా సర్వేనెంబర్ 385 386 రిజిస్ట్రేషన్ చేయించడం వల్ల పరిష్కారం లభించదని కావున గత ప్రభుత్వాల వల్ల దగాపడ్డ తమకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సుముఖంగా న్యాయం చేయాలని ప్రార్థిస్తున్నామన్నారు. దీనిపై వెంటనే చర్యలు తీసుకొని తమకు న్యాయం చేయాలని గ్రీన్ ఫీల్డ్ కాలనీవాసులు తెలిపారు.

మహిళలకు గృహజ్యోతి వరంలాంటిది

● ప్రభుత్వ విప్ రామచంద్రనాయక్, ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

పాలకుర్తి, మార్చి 02 (జనంసాక్షి) : కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన గృహజ్యోతి పథకం మహిళలకు వరం లాంటిదని ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోతు రామచంద్రనాయక్, ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి లు అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారెంటీ ల పథకాల్లో భాగంగా శనివారం పాలకుర్తిలో గృహజ్యోతి పథకాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గృహజ్యోతి పథకంలో 200 యూనిట్ల వరకు కరెంటు వినియోగించుకున్న కుటుంబాలకు ఉచిత విద్యుత్ అందించడమే ధ్యేయంగా సీఎం రేవంత్ రెడ్డి కృత నిశ్చయంతో ఉన్నారని తెలిపారు. పేదల అభివృద్ధి కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని అన్నారు. ఆరు గ్యారెంటీలలో ఇప్పటికే నాలుగు ఇంటిని అమలు చేశామని, మరో రెండింటిని త్వరలోనే అమలు చేస్తామని తెలిపారు. అణగారిన వర్గాలకు గృహ జ్యోతి పథకం ఎంతగానో దోహదపడుతుందని తెలిపారు. గృహ అవసరాలకు నాణ్యమైన 24 గంటల ఉచిత విద్యుత్ అందించడమే ధ్యేయమన్నారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ స్టేషన్ ఘన్పూర్ డి ఈ మాలోతు హుస్సేన్ నాయక్, విద్యుత్ శాఖ ఏఈ ఆవిరినేని రణధీర్ రావు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గిరగాని కుమారస్వామి గౌడ్, నాయకులు బైరు భార్గవ్, గాదెపాక భాస్కర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

జనంసాక్షి
www.janamsakshi.org
ఆదివారం
03 మార్చి 2024

సైబర్ నేరస్తుల పట్ల అప్రమత్తత అవసరం

నిత్యం మనం వాడే స్మార్ట్‌ఫోన్, ల్యాప్‌టాప్, డెస్క్‌టాప్, చార్జింగ్ కేబుల్ డివైజ్ ఏదైనా సరే వానిని ఏమార్చి కొల్లగొట్టేందుకు సైబర్ నేరగాళ్లు ప్రతిచోటా మాటు వేసి ఉంటున్నారు. వీరు చేసే మోసాల గురించి అవగాహన కలిగి ఉండటం, తగిన జాగ్రత్తలు తీసుకోవటం ద్వారానే వారికి అడ్డుకట్ట వేయగలమని సంబంధిత శాఖ అధికారులు, ఆయా బ్యాంక్ అధికారులు అంటున్నారు.నేటి ఆధునిక కాలం లో ఆన్‌లైన్ షాపింగ్, ఆన్లైన్ డబ్బు చెల్లింపులు అతి సర్వ సాధారణం.అయినాయి.జేబులో డబ్బులు అవసరం లేకుండానే మొబైల్ ఫోన్ చేతిలో ఉంటే ఏ విధమైన చెల్లింపులైనా చేసే అవకాశం ఉంది. అతి తెలివిగా కేటుగాళ్లు(హ్యాకర్లు) మనం మన మొబైల్ వాడకంలో ఏమాత్రం అజాగ్రత్తగా ఉన్నా డబ్బులు కొల్లగొట్టేస్తారు. మనం చేసే ఏ చిన్న పొరపాటైనా సైబర్ నేరగాళ్ళకు వరంగా మారుతుంది. చాలా చాలా అప్రమత్తం, జాగ్రత్తగా ఉండాలి.పాస్‌వర్డ్‌లు సరిగ్గా పెట్టుకోకపోయినా, వారి మాయమాటలకు పడిపోయినా ఖాతాల్లో ఉన్నదంతా ఊడ్చిపెట్టుకుపోతుందని హెచ్చరిస్తున్నారు.ప్రతీ రోజు ఏదో ఒక చోట సైబర్ క్రైమ్ జరుగుతూ వుంది. మన అలసత్వం, అమయాకత్వాన్నే ఆసరాగా చేసుకొని కూర్చున్నచోటి నుంచే కోట్ల రూపాయలు కొల్లగొడుగున్నారు సైబర్ నేరగాళ్లు. వీరి బారి నుంచి కాపాడుకోవడానికి తగిన జాగ్రత్తలు సూచిస్తూ ఆర్టీవి కొన్నిందోచనలు చేసింది.

ఆన్‌లైన్‌లో షాపింగ్ చేస్తున్నప్పుడు సెక్యూర్ పేమెంట్ గేట్‌వేస్‌ను ఎంచుకోవాలి. లేదంటే మన సమాచారం మూడో వ్యక్తికి చేరే ప్రమాదం ఉన్నట్టే. మీ పాస్‌వర్డ్‌లు, పిన్ నంబర్లు, క్రెడిట్, డెబిట్‌కార్డుల నంబర్లు, సీవీవీ నంబర్లు భద్రంగా ఉంచుకోవాలి. మీ బ్యాంకు ఖాతాల వివరాలు..క్రెడిట్, డెబిట్‌కార్డుల నంబర్లు సహా ఇతర వివరాలు ఎప్పుడూ మీ ల్యాప్‌టాప్స్, డెస్క్‌టాప్స్, వెబ్‌సైట్స్‌లో సేవ్ చేసి పెట్టుకోవద్దు.మీకు తెలియని వ్యక్తులు, సంస్థల నుంచి వచ్చే ఈ మెయిల్స్‌లోని అటాచ్‌మెంట్లు, ఫైళ్లపై ఎట్టిపరిస్థితుల్లో క్లిక్ చేయవద్దు. వాటితో మీ కంప్యూటర్‌లోకి ఫిషింగ్ లింక్‌లు వచ్చే ప్రమాదం ఉంది. కొత్తవారితో మీ చెక్‌బుక్ కాపీలు, కేవైసీ డాక్యుమెంట్లు షేర్ చేయవద్దు. తరచూ మీ పాస్‌వర్డ్‌లు మారుస్తూ ఉండాలి.మీ డివైజ్‌ల్లో మంచి యాంటీ వైరస్ సాఫ్ట్‌వేర్‌లు ఇన్‌స్టాల్ చేసుకోవడంతోపాటు తరచూ డివైజ్‌లను అప్‌డేట్ చేసుకోవాలి.మీ కంప్యూటర్, ల్యాప్‌టాప్, స్మార్ట్‌ఫోన్లకు తప్పక పాస్‌వర్డ్ పెట్టుకోవాలి. మనకు తెలియని సోర్స్‌ల నుంచి యాప్స్‌ను డౌన్‌లోడ్ చేయవద్దు.

మనం సైబర్ నేరగాళ్ల చేతిలో మోసపోయినట్టు గుర్తించిన వెంటనే సైబర్ క్రైం పోలీసులకు ఫిర్యాదు చేయాలి.అదేవిధంగా 24 గంటలపాటు పనిచేసే సైబర్‌క్రైం హెల్ప్‌లైన్ నంబర్ 155260కు ఫిర్యాదు చేయవచ్చు. మన తెలుగు రాష్ట్రాలతో సహా ఇతర రాష్ట్రాల్లోనూ ఈ హెల్ప్‌లైన్ సేవలు ఉంటాయి. మనం కాల్ చేసిన వెంటనే పోలీసులు మన బ్యాంక్ ఖాతాను స్తంభింపజేస్తారు. దీనివల్ల మరింత సొమ్ము మనఖాతా నుంచి పోకుండా కాపాడుకోవచ్చు. తర్వాత కేసు దర్యాప్తు ఉంటుంది. ఇంటర్నెట్ బ్యాంకింగ్ చేస్తున్నప్పుడు ఎల్లప్పుడు వర్చువల్ కీబోర్డు (కంప్యూటర్ స్క్రీన్‌పైన కీబోర్డు కనిపిస్తుంది)ను వాడాలి. సాధారణ కీబోర్డుపై మనం ఏయే నంబర్లు నొక్కామన్నది ఇతరులు తెలుసుకునే అవకాశం ఉంటుంది. మీరు ఇంటర్నెట్ బ్యాంకింగ్ చేసిన వెంటనే లాగ్‌అవుట్ కావాలి. తరచూ మీ పాస్‌వర్డ్‌ను మారుస్తూ ఉండాలి. ఇంటర్నెట్ బ్యాంకింగ్‌కు..మీ ఈమెయిల్‌కు ఒకే పాస్‌వర్డ్‌ను ఎట్టి పరిస్థితుల్లో పెట్టకోవద్దు. సైబర్ కేఫ్‌లు, ఇతర పబ్లిక్ కంప్యూటర్లలో ఇంటర్నెట్ బ్యాంకింగ్ చేయకపోవడం ఉత్తమం. పాస్‌వర్డ్ పక్కాగా ఉండేలా చూసుకోవాలి. మీ పాస్‌వర్డ్ మీ ఆన్‌లైన్ బ్యాంకు ఖాతాలకు, సోషల్ మీడియా ఖాతాలకు తాళం వంటిది. ఇది పక్కాగా ఉండేలా చూసుకోవాలి. అవకాశం ఉన్న ప్రతి చోటా టూ ఫ్యాక్టర్(రెండంచెల సెక్యూరిటీ) ఆథంటికేషన్ పెట్టుకోవాలి.

సైబర్ క్రైమినల్స్, హ్యాకర్లు స్పైవేర్‌ను టార్గెట్ చేసిన ఫోన్లలో ప్రవేశపెట్టేందుకు చాలా ఈజీ మార్గం ఫేక్ యాప్స్. మామూలుగా స్మార్ట్‌ఫోన్ల యూజర్లకు అవసరమైన యాప్స్‌ను పోలినట్టుగానే ఉండే నకిలీ యాప్స్ ప్లే స్టోర్‌లో పెడతారు. వాటిలో వాస్తవానికి అసలైన యాప్ ఉండదు. మనం తెలియక ఆ యాప్స్‌ను డౌన్‌లోడ్ చేశామంటే ఆటోమేటిక్‌గా ఫోన్ హ్యాక్ అయిపోతుంది. సోషల్ మీడియాలో, కొన్ని రకాల వెబ్‌సైట్లలో, పోర్న్ సైట్లలో కూడా ఈ ఫేక్ యాప్స్‌కు సంబంధించిన లింక్ ఎక్కువగా కనిపిస్తూ ఉంటాయి. పొరబాటున కూడా వాటిని క్లిక్ చేయకూడదు. అలాగే కొత్త యాప్స్ డౌన్‌లోడ్ చేసేటప్పుడు ఒకటికి రెండు సార్లు చెక్ చేసుకోవడం మంచిది.

వాట్సాప్, ఈ-మెయిల్స్, ఎస్ఎంఎస్ ద్వారా కూడా హ్యాకర్లు స్పైవేర్ లింకులు పంపుతారు. లోన్లు ఇస్తామని, జాబ్ ఆఫర్ అని, సర్‌ప్రైజ్ గిఫ్ట్ అని, లక్కీ డిప్ అని, ఫోన్‌కు కొత్త ఫీచర్స్ అని ఇలా రకరకాల ఫేక్ లింక్స్ క్రియేట్ చేసి వాట్సాప్, ఈమెయిల్, లేదా ఎస్ఎంఎస్ ద్వారా పంపి, మీ ఫోన్‌ను హ్యాక్ చేసే ముప్పు ఉంటుంది. పొరబాటున ఆ లింక్‌ను క్లిక్ చేస్తే ఫోన్‌లో హ్యాకర్ పంపిన వైరస్ ఇన్‌స్టాల్ అవుతుంది. దీంతో అది మన డేటాను మొత్తం హ్యాకర్‌కు పంపేస్తుంది. ఫోన్ ఆ హ్యాకర్ కంట్రోల్‌లోకి వెళ్లిపోతుంది. అందుకే అనవసరంగా పనికిరాని లింక్‌లు ఓపెన్ చేయకుండా ఉంటే బెటర్. మన పర్సనల్ డేటా పొరబాటున హ్యాకర్లకు దొరికితే హ్యాకర్లు సిమ్ కార్డు స్వాప్ టెక్నిక్ వాడుతారు. ఆ డేటా సాయంతో హ్యాకర్లు టెలికాం ఆపరేటర్‌కు కాల్ చేసి సిమ్ రిప్లేస్‌మెంట్ కోసం డిమాండ్ చేస్తారు. ఒకవేళ సిమ్ ఇష్యూ అయితే మన ఫోన్‌లో ఉన్న పాత సిమ్ డీయాక్టివేట్ అవుతుంది. దీంతో ఇక హ్యాకర్‌కు మన ఫోన్ నంబర్ ఫుల్ యాక్సిస్ వచ్చేస్తుంది. దీంతో మన బ్యాంక్ లావాదేవీలు, ఓటీపీలు అన్నీ ఆ ఫోన్‌కే వెళ్తాయి. అయితే ప్రస్తుతం సిమ్ తీసుకోవాలంటే ఆధార్ లింక్, బయో మెట్రిక్ తప్పనిసరి కావడంతో ఈ ప్రమాదం కొంత వరకు తగ్గుతుంది. కానీ సిమ్ క్లోనింగ్ అనే మరో ప్రక్రియ ద్వారా మన సిమ్ యాక్టివ్‌లో ఉండగానే, మన నంబర్‌తోనే ఇంకో సిమ్ క్రియేట్ చేసే టెక్నాలజీ కూడా వచ్చింది. ఇది ఇంకా ప్రమాదకరం .అందుకే ఆధార్ నంబర్ లాంటి మన పర్సనల్ డేటాను లీక్ కాకుండా చూసుకోవాలి.

బ్లూటూత్ సహాయంతో కూడా హ్యాకర్లు ఒక నిర్ణీత దూరంలో ఉన్న ఫోన్లు, ల్యాప్‌టాప్‌లను హ్యాక్ చేసే చాన్స్ ఉంది. ఇందుకోసం హ్యాకర్లు ప్రత్యేకమైన సాఫ్ట్‌వేర్‌ను ఉపయోగిస్తారు. ఈ హ్యాకింగ్ ఎక్కువగా బహిరంగ ప్రదేశాల్లో జరుగుతుంది. పబ్లిక్ వై-ఫైని వాడే వాళ్లు హ్యాకర్లకు ఈజీ టార్గెట్ అవుతారు. అందుకే పబ్లిక్ వైఫైని వాడకపోవడం మంచిది. మీ వైఫైని ఓపెన్‌గా వదిలేయ కుండా ఉండాలి. కచ్చితంగా స్ట్రాంగ్ పాస్‌వర్డ్ పెట్టుకోవాలి.

కామిడి సతీష్‌రెడ్డి,
తెలంగాణ సామాజిక రచయితల సంఘం రాష్ట్ర అధ్యక్షులు
9848445134

గంటకు ఇద్దరు యువకులు!

భారత దేశంలో యువత ఉపాధి మీద కేంద్ర ప్రభుత్వం కు ఏమాత్రం శ్రద్ధ లేదు, అనేది ఈ పది ఏండ్ల పాలనలో స్పష్టం అయిపోయింది. మందిర్, మస్జీద్, చర్చ్, గురుద్వారా అంటూ, హిందూ ముస్లిం అంటూ రాజకీయాలు చేయడం యువతను ఆ ఒక రకం అయిన మత్తు లో, ఊబిలో దింపి అందులోనే కొట్టుమిట్టాడుతూ, అదే భవిష్యత్తు మాదిరి అందులో ముంచి వేయడం చూస్తున్నాం. ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని బీజేపీ, పీఎం నరేంద్ర మోడీ అధికారంలోకి వచ్చారు. ఈ మందిరం తెచ్చాను, ఆ మందిరం తెచ్చాను, అని చెప్పుకోవడం తప్ప ఇంత మందికి ఉపాధి కల్పించాను, ఇన్ని కుటుంబాలను కాపాడాను, అని ఆయన చెప్పుకోలేరు. గత పది ఏండ్లలో నిరుద్యోగం డబుల్ అయింది.

గత 40 ఏండ్లలో ఇంతగా నిరుద్యోగం దేశంలో పెరగడం ఇదే సరికొత్త రికార్డు, అంతే కాదు గతంలో గంటకు దేశంలో ఒక నిరుద్యోగి ఆత్మ హత్య నమోదు అయ్యేది. కాని ఇప్పుడు గంటకు ఇద్దరు నిరుద్యోగులు ఊపిరి వదులు తున్నారు. అస్తమానం మస్జీద్ కింద మందిర్ వెతకడం, రెండు సామాజిక వర్గాల మధ్యన టెన్షన్ క్రియేట్ చేయడం, రెచ్చ గొట్టే మాటలు, విద్వేషాలు పెంచడం తప్ప నిరుద్యోగుల లకు న్యాయం చేసింది లేదు!విదేశాల్లో 8.5 లక్షల మంది భారతీయ పాస్పోర్ట్ ను వదిలేసారు. విదేశాలకు చదువులకు వెళ్లి అక్కడే ఉండిపోయే పరిస్థితి ఒక వైపు ఉండగా, మరో వైపు లక్షలాది మంది అక్కడ కు నకిలీ సర్టిఫికెట్ ల ద్వారా వెళ్లి ఇరుక్కు పోయి,తిరిగి రాలేక, అక్కడ ఉండలేక ఆగం అవుతున్న పరిస్థితి, అమెరికా, రష్యా, ఆస్ట్రేలియా, కెనడా, లండన్ లలో ఇలాంటి పరిస్థితి ఉన్నది. రష్యా కు పెర్మనెంట్ సైన్యం ఉండదు, అక్కడి కి అందులో వెళ్లే వారు కూడ ఉన్నారు. ఇజ్రాయిల్ కు లేబర్ అవసరం ఉందని, వేల మంది వెళు తున్నారు. గల్ఫ్ గురించి అయితే తెలియంది కాదు, ఇలాంటి పరిస్థితి ఎందుకు? వచ్చింది? దీనికి పీఎం మోడీ సమాధానం చెప్పాలి!భారత్ లో ఉద్యోగం దొరకక విదేశాలకు వెళుతున్న నిరుద్యోగులు అసలు ఏ విజా మీద అక్కడికి వెళుతున్నారు, వారికి గ్యారంటీ ఏమిటి? భాద్యత ఎవరిది? ఏ విషయము తెలియదు! విదేశాల్లో హత్యల కు గురి అవుతున్నారు, ఆత్మ హత్యలు చేసుకుంటున్నారు, ప్రమాదాలకు గురి అయి మరణిస్తున్నారు! అసలు గ్యారంటీ లేని ఈ జీవితాలు అప్పుడపుడు జైల్లో కూడ పడుతున్నాయి, విదేశాల్లో మన యువత ఆర్మీ లో కూడ చేరే పరిస్థితి ఉందంటే, ఇంతకన్నా ఆందోళన పడాల్సింది ఏముంటుంది?రష్యా లో 20 మంది భారతీయ యువకులు బందీలు అయ్యారు. అందులో ఒకరు గుజరాత్ యువకుడు మరణించాడు. వారి సంగతి వెలుగు చూస్తే, తెలిసింది, లేకుంటే?మన దేశంలో అగ్నివీర్ పేరిట నాగున్నర ఏండ్ల ఆర్మీ నౌకరి కూడ అందరికీ లభించే పరిస్థితి లేదు!ఇతర ఉద్యోగాల నియామకాల్లో అన్నీ పేపర్ లీకులే, ఉత్తర్ ప్రదేశ్, మధ్యప్రదేశ్ పేపర్ లీక్ లకు కేంద్రం అయిపోయింది.నిరుద్యోగుల ఆశలను, ఆశయాలను పీఎం నరేంద్రమోడీ తన పది ఏండ్ల పాలనలో ఒకరకంగా చెప్పాలంటే సమాధి చేసారు. యువత జీవితాలతో ఏడాదికి రెండుకోట్ల ఉద్యోగాలు ఇస్తామని హామీ ఇచ్చి, హామీని నిలబెట్టుకునే కనీస ప్రయత్నం చేయకుండా మోసం చేశారు. కులం, మతం రాజకీయం ను విద్వేష ఉపన్యాసాలతో రాజకీయాలను మలినం చేశారు. అవినీతి కి, కుటుంబ పాలనకు తాము వ్యతిరేకమని, బేటీ పడావో, బేటీ బచావో, బడావో అంటూ ఒక్క బాధిత మహిళకు కూడ రక్షణ కల్పించలేదు, సరికదా వారి పార్టీ ఎమ్మెల్యే లు, ఎంపీలు, పార్టీ కార్యకర్తలు మహిళ మీద దాష్టికాలకు పాల్పడినపుడు వారిపై కనీస చర్యలు లేవు!అవినీతి పరులను, క్రిమినల్స్ ను పార్టీ లో చేర్చుకుని వారికి పదవులు ఇచ్చి అందలం ఎక్కించారు. ఇక బీజేపీ లో బోలెడు ఫ్యామిలీ ప్యాకులకు పదువులు కట్ట బెట్టారు. కాస్త కాంగ్రెస్ కన్నా ఎక్కువే ఒకే కుటుంబం లో ఇద్దరు, ముగ్గురికి పదవులు, పార్టీ టిక్కెట్ లు బీజేపీ లో ఇచ్చిన దాఖలాలు ఉన్నాయి. అసలు ఏ విషయంలోనూ పీఎం మోడీ తన మాట మీద నిలబడలేదు! రాజ్యాంగం, ప్రజాస్వామ్యం కు వ్యతిరేకం గా ఎనిమిది దాకా విపక్ష ప్రభుత్వం లను కూల్చారు. అక్రమ మార్గం లో పదవులు కట్టబెట్టడం, పార్టీ ఫండ్ కోసం ఎలోక్ట్రాల్ బాండ్స్ తెచ్చి భారీ గా నిధులు సేకరించి, దేశంలో అత్యధిక క్యాష్ రిచ్ పార్టీ గా బీజేపీ ని ప్రమోట్ చేయడం జరిగింది! 2024 పార్లమెంట్ ఎన్నికలకు మరో నెల రోజులు మిగిలి ఉన్నాయి. అందరికన్నా ఎక్కువ నమ్మి మోసపోయిన, దగా పడిన నిరుద్యోగ యువత ఏమి చేస్తుందో చూడాలి!ఎన్నో అన్యాయాలకు గురయి గోసపడుతున్న రైతు లు, కూలీలు, కార్మికులు, ముఖ్యంగా మహిళలు ఎలా నిర్ణయం తీసుకుంటారో వేచి చూడాల్సిందే!

ఎండి.మునీర్
సీనియర్ జర్నలిస్ట్, విశ్లేషకులు
9951865223

అగ్రకుల ఆధిపత్యం కొనసాగవలసిందేనా?

కాంగ్రెస్ 10 మంది ఎంపీ అభ్యర్థుల పేర్లను ప్రకటించింది.అందులో 6 సీట్లు రెడ్లకే కేటాయించింది.రాష్ట్రంలో రెడ్ల జనాభా ఎంత? ఏ రేషియోలో సీట్ల పంపకం జరిగింది? రేవంత్ రెడ్డి కుల పక్షపాతం మరోసారి బయట పడింది. ప్రభుత్వం మారినా ఆదిపత్య కుల జాడ్యం మన రాష్ట్రానికి వీడటం లేదు. రాష్ట్రానికి ఎవరు ముఖ్యమంత్రి అయితే వారి కులమే గ్రామ వార్డ్ మెంబర్ నుండి రాష్ట్ర ముఖ్యమంత్రి వరకూ వారి స్వకుల ఆధిపత్యమే కొనసాగుతుంది. ఎస్సీలు,ఎస్టీలు,బీసీలు,మైనార్టీల జనాభా ఉన్నా ముఖ్యమంత్రి దయపై ఆధార పడవలసిందే. మన ఉభయ తెలుగు రాష్ట్రాల్లో నీలం సంజీవ రెడ్డి నుండి జగన్ రెడ్డి,రేవంత్ రెడ్డి వర్గం డామినేషన్ కొనసాగుతూనే ఉంది. అయిన బడుగు బలహీన వర్గాలలో ఐక్యత లేకపోవడం. ప్రజలు చైతన్యం లేని గొర్రెల్లా తల ఊపుతూ ఓట్లు వేయడం వారి బానిసత్వానికి కారణం.డా.బీ. ఆర్. అంబేద్కర్ రిజర్వేషన్లు పెట్టబట్టీ ఈ మాత్రమైనా ప్రజా ప్రతినిధులుగా కనపడుతున్నారు.

డాక్టర్ కోలాహలం రామ్‌కిశోర్
9849328496

'హస్తం'లోకి 'ఆత్రం'?

పార్లమెంట్ ఎన్నికల్లో తెలంగాణ నుంచి డబుల్ డిజిట్ సీట్లు సాధించడమే లక్ష్యంగా పెట్టుకున్న కాంగ్రెస్.. చేరికలకు ప్రాధాన్యతనిస్తోంది. అందులో భాగంగా గతంలో పార్టీ నుంచి వెళ్లిపోయిన నేతలకు 'ఘర్ వాసపీ' పేరిట ఆహ్వానం పలుకుతోంది. బీజేపీ సిట్టింగ్, బీఆర్ఎస్ బలంగా ఉన్న ఆదిలాబాద్ స్థానాన్ని కైవసం చేసుకోవాలంటే బలమైన నేతను బరిలో దింపాలని భావిస్తున్నది. ఇందులో భాగంగా ఆసిఫాబాద్ మాజీ ఎమ్మెల్యే ఆత్రం సక్కును రాష్ట్ర నాయకత్వం సంప్రదించినట్లు తెలిసింది. అయితే 'ఎంపీ టికెట్ ఇస్తేనే' అనే షరతును ఆత్రం సక్కు పెట్టినట్లు సమాచారం.

ఆత్రం సక్కుకు ఆదివాసీల్లో బలమైన నేతగా గుర్తింపు ఉన్నది. ఆసిఫాబాద్ నియోజకవర్గం నుంచి ఆయన 2004-09, 2018-23 పీరియడ్లలో రెండు సార్లు ఎమ్మెల్యేగా వ్యవహరించారు. తెలంగాణ రాక ముందు ఒకసారి, తెలంగాణ వచ్చాక మరోసారి కాంగ్రెస్ తరపునే ఎన్నికయ్యారు. సౌమ్యుడిగా ఆయనకు పేరున్నది. సమస్యలపరిష్కారానికి, నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తారని ఆదివాసీల్లో గుర్తింపు ఉన్నది.

గత ఎన్నికల్లో టికెట్ నిరాకరించిన బీఆర్ఎస్

2018 ఎన్నికల్లో కాంగ్రెస్ తరపున ఎమ్మెల్యేగా గెలిచిన ఆత్రం సక్కు ఆ తరువాత రాజకీయ పరిణామాలతో ఆ పార్టీని వీడారు. అభివృద్ధి పేరుతో బీఆర్ఎస్ లో చేరారు. అయితే అప్పుడు ఆత్రం సక్కు చేతిలో ఓడిపోయిన కోవ లక్ష్మిని అధిష్టానం జడ్పీ చైర్మన్ ను చేసింది. గత అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ తరపున ఆత్రం సక్కునే పోటీలో ఉంటారని అంతా భావించారు. అయితే అధిష్టానం కోవలక్ష్మికి టికెట్ కేటాయించింది. ఆ సమయంలో ఎంపీ టికెట్ ఇస్తారని ఆయనకు హామీ ఇచ్చారనే చర్చ జరిగింది. ఆ ఎన్నికల్లో కోవలక్ష్మి గెలుపు కోసం ఆత్రం సక్కు కృషి చేశారు.

బలమైన నేత కోసం కాంగ్రెస్ గాలింపు..

రాష్ట్రంలో పార్టీ అధికారంలోకి రావడంతో కాంగ్రెస్ ఆదిలాబాద్ ఎంపీ టికెట్ కోసం తీవ్ర పోటీ ఉన్నది. రాజకీయ నాయకులతోపాటు ఆఫీసర్లు, రియల్టర్లు, డాక్టర్లు, లాయర్లు అంతా పోటీ పడుతున్నారు. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ సైతం బలమైన నేత కోసం వెతుకుతున్నది. ఎంపీ సెగ్మెంట్ లో మొత్తం ఏడు అసెంబ్లీ స్థానాలున్నాయి. అసెంబ్లీ ఎన్నికల్లో ఇక్కడ ఓట్ల పరంగా చూస్తే కాంగ్రెస్ మూడో స్థానంలో ఉన్నది. దీంతో బలమైన నేతను బరిలో దింపితే తప్ప ఆదిలాబాద్ స్థానాన్ని కైవసం చేసుకోలేమని భావిస్తున్నది. ఈ పరిస్థితుల్లోనే పార్టీ రాష్ట్ర నాయకత్వం ఆత్రం సక్కును సంప్రదించినట్లు ప్రచారం జరుగుతున్నది.

ఈ సారి 'బోథ్' ఫార్ములా

గత అసెంబ్లీ ఎన్నికల్లో బోథ్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ అనుసరించిన ఫార్ములాను ఈ సారి తాము అవలంభించాలని కాంగ్రెస్ భావిస్తున్నది. నేరడిగొండ జడ్పీటీసీగా ఉన్న బీఆర్ఎస్ నేత అనిల్ జాదవ్ ను కాంగ్రెస్ నుంచి బోథ్ నియోజకవర్గంలో బరిలో దింపాలని కాంగ్రెస్ భావించింది. ఈ విషయాన్ని గ్రహించిన బీఆర్ఎస్ అధిష్టానం సిట్టింగ్ ఎమ్మెల్యే రాథోడ్ బాపురావును సైతం పక్కన పెట్టి అనిల్ జాదవ్ కు టికెట్ ఇచ్చింది. దీంతో కాంగ్రెస్ ఇతర నేతలను వెతుక్కొని బరిలో నిలపాల్సి వచ్చింది. ఆ ఎన్నికల్లో అనిల్ జాదవ్ విజయం సాధించగా, కాంగ్రెస్ మూడో స్థానంతో సరిపెట్టుకోవాల్సి వచ్చింది. ఇప్పుడు బీఆర్ఎస్ ఆత్రం సక్కును ఎంపీ బరిలో నిలపాలని భావిస్తున్నది. ఆయనకు విజయావకాశాలు కనిపిస్తుండడంతో.. ఆత్రం సక్కును తమ పార్టీలోకి తీసుకొని బరిలో నిలిపితే ఎలా ఉంటుందని కాంగ్రెస్ రాష్ట్ర నాయకత్వం ఆలోచిస్తున్నట్లు తెలిసింది. ఓ సారి సర్వే నిర్వహించిన తర్వాత.. విజయావకాశాలను బట్టి నిర్ణయం తీసుకోవాలని భావిస్తున్నట్లు రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతున్నది.

టికెట్ కన్ఫర్మేషన్ పైనే డిపెండ్

టికెట్ కన్ఫామ్ చేస్తేనే కాంగ్రెస్ లోకి వస్తానని ఆత్రం సక్కు కాంగ్రెస్ రాష్ట్రనాయకత్వానికి స్పష్టం చేసినట్లు తెలిసింది. అయితే ముందుగా పార్టీలోకి రావాలని, ఆ తర్వాత సర్వేలు, విజయావకాశాలను బట్టి టికెట్ కేటాయింపు అంశాన్ని పరిగణనలోకి తీసుకుంటామని ఆత్రం సక్కుకు కాంగ్రెస్ చెప్పినట్లు సమాచారం. ఎంపీ టికెట్ ఇవ్వకపోయినా.. ఇతర అనేక అవకాశాలు ఉన్నాయని.. పార్టీలోకి రావాలని సూచించినట్లు తెలిసింది. అయితే ముందుగా టికెట్ పై స్పష్టత వస్తేనే.. చేరాలా వద్దా అనే దానిపై డిసిషన్ తీసుకోవచ్చని ఆత్రం సక్కు కాంగ్రెస్ కు చెప్పినట్లు సమాచారం.

ఫిరోజ్‌ఖాన్
సీనియర్ ఫ్రీలాన్స్ జర్నలిస్ట్,

నీ వొస్తే....!

చెలీ....!
నీవు నడిచొస్తే హంసదార
నవ్వితే పూలవాన
కనిపిస్తే కలల గోల
పలకరిస్తే మనసు వేయు ఈల!
నీ పాదాల పట్టీల గజ్జెల సవ్వడి
నా గుండె లయబద్దలుగా పెట్టేసుకుంది
నీ కనురెప్పల కదలికలు
నా మనసుకు వింజామరలు!
కాశ్మీరంలోని కుంకుమ పువ్వు
ఆకాశంలోని వెన్నెల పువ్వు
కలిపి కుదుర్చుతే నువ్వు
పున్నమి రోజు పూసే జాబిలి నువ్వు!
నీ వొస్తే....!
నా ఎద గది సప్త రంగులను పులుముకుంటది
వసంతం రంగుల పండుగ జరుపుకుంటది
సంతోషాలు సంబరాలు చేసుకుంటవి
ఆకాశం నేల ఆలింగనం చేసుకుంటవి!

జగ్గయ్య.జి
9849525802

ఆరోగ్య అభిరుచి

ఉత్తమం ఇంటి భోజనం
మధ్యమం పూటకూళ్లమ్మ భోజనం
కనిష్టం హోటల్ భోజనం...
ఉత్తమం రాజకీయ వ్యాపారం
మధ్యమం రియల్ ఎస్టేట్ ఉద్యోగం
కనిష్టం వ్యవసాయం కార్మికం...
మాంస ఆహారాల్లో
ఉత్తమం మీనం
మధ్యమం కుక్కుటం
కనిష్టం మేషం...
శాఖ ఆహారాల్లో
ఉత్తమం ఆకుకూరలు
మధ్యమం కాయగూరలు
కనిష్టం కందమూలాలు..
శ్రేష్ఠ సమాజహితుడు
మధ్యమం కుటుంబ హితుడు
కనిష్టం జనవిరోధి...
కష్టమైన నష్టమైన
యోగ్యమైన భాగ్యమైన
వినదగు మాటలు
వేము అంత చేదైన
ఆరోగ్య భూషణమే

రేడియమ్
9291527757

బ్రహ్మ సారస్వతం

చంద్రుడేల వెన్నెల
కురిపించునో
మేఘమేల చినుకుల
కురిపించునో
ఏల సుమములు సౌరభాల
కురిపించునో...
ఏల నా మది నీపై
మోహమునొందెనో !!

అవుసలి వీరబ్రహ్మం

కోటి ఇళ్లల్లో వెలుగులివ్వనున్న సూర్యఘర్

75,021 కోట్ల రూపాయలతో దేశవ్యాప్తంగా కోటి ఇళ్లలో రూఫ్‌టాప్ సోలార్‌ను ఏర్పాటు చేసే ప్రధాన మంత్రి-సూర్య ఘర్ ముఫ్త్ బిజిలీ యోజన పథకానికి కేంద్ర మంత్రివర్గం ఫిబ్రవరి 29 నాడు ఆమోదం తెలిపింది. ఈ పథకాన్ని ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ 22 జనవరి 2024న ప్రకటించారు. సామాన్య మధ్యతరగతి ప్రజలపై విద్యుత్ ఛార్జీల భారం తగ్గించడమే ఈ కొత్త పథకం ఉద్దేశం. ఇళ్లల్లో రూఫ్‌టాప్ సోలార్ ప్యానెల్స్‌ని ఏర్పాటు చేయడం ద్వారా 1 కోటి మంది ప్రజల విద్యుత్ బిల్లు ఖర్చులను సున్నాకి తగ్గించడం ఈ పథకం లక్ష్యం. భవిష్యత్తులో ఇతర వనరుల ద్వారా ఉత్పత్తి అయ్యే విద్యుత్తుపై ఆధారపడటాన్ని తగ్గించేందుకు గ్రీన్ ఎనర్జీని ప్రోత్సహించడం కూడా ప్రధానమంత్రి సూర్య ఘర్ యోజన లక్ష్యం.

ప్రధాన మంత్రి సూర్యఘర్ యోజన పథకం ప్రయోజనం 2 లక్షల కంటే తక్కువ ఆదాయం ఉన్న పేద మరియు మధ్య తరగతి కుటుంబాలకు అందించబడుతుంది. దీని కింద పేద మరియు మధ్యతరగతి కుటుంబాల ఇళ్ల పైకప్పులపై సౌర ఫలకాలను ఏర్పాటు చేస్తారు. ప్రజల ఇళ్ల విద్యుత్ బిల్లులను తగ్గించడమే కాకుండా ఉత్పత్తి అయ్యే విద్యుత్తులో 300 యూనిట్ల వరకు వినియోగదారుడు ఉచితంగా వాడుకోవచ్చు. మిగులు విద్యుత్‌ను డిస్కమ్‌లకు విక్రయించడం ద్వారా అదనపు ఆదాయాన్ని కూడా పొందవచ్చు. కొంతమంది సంక్షేమ సంఘాలు బృందాలుగా ఏర్పడి 500 కిలోవాట్ల వరకు గ్రూప్ టాప్ సోలార్ సిస్టంను ఏర్పాటు చేసుకోవచ్చు. ఈ పథకం 2023-24 నుండి 2026-27 వరకు నాలుగేళ్లలో అమలవుతుంది. 2025 కల్లా కేంద్ర కార్యాలయాలు అన్నింటి పైన ఇటువంటి వ్యవస్థను ప్రభుత్వమే ఏర్పాటు చేస్తోంది. ప్రతిపాదిత పథకం వల్ల రెసిడెన్షియల్ సెక్టార్‌లో రూఫ్‌టాప్ సోలార్ ద్వారా 30 గిగావాట్ సౌర సామర్థ్యం అదనంగా 1000 బిలియన్ యూనిట్ల విద్యుత్‌ను ఉత్పత్తి చేస్తుంది. 3 కిలోవాట్ వ్యవస్థ ఒక ఇంటికి సగటున 300 యూనిట్ల కంటే ఎక్కువ ఉత్పత్తి చేయగలదు. ఈ పథకం 75,021 కోట్ల రూపాయలతో ప్రతి ఇంటికి 1 కిలోవాట్ సిస్టమ్‌కు 30,000 రూపాయలు, 2 కిలోవాట్ సిస్టమ్‌కు 60,000 రూపాయలు మరియు 3 కిలోవాట్ లేదా అంతకంటే ఎక్కువ సిస్టమ్‌లకు 78,000 రూపాయలు కేంద్ర ఆర్థిక సహాయం అందిస్తుంది . మిగిలిన మొత్తానికి ఎటువంటి గ్యారెంటీ లేకుండా బ్యాంకు నుండి రుణం పొందవచ్చును. ప్రజల బ్యాంకు ఖాతాలకు నేరుగా ఇవ్వబడే గణనీయమైన సబ్సిడీల నుండి భారీ రాయితీతో కూడిన బ్యాంకు రుణాల వరకు ప్రజలపై ఎటువంటి వ్యయ భారం లేకుండా కేంద్ర ప్ర

జవహర్‌నగర్ మేయర్ ఎన్నికకు ఏమైంది..?

మేయర్‌ను పట్టుబట్టి దించిన కార్పొరేటర్లకు నిరాశే ఎదురయ్యే

- తప్పు చేశామని మదనపడుతున్న అవిశ్వాసం నెగ్గిన కార్పొరేటర్లు
- అటు..ఇటూ అవుతుందని..కాంగ్రెస్‌లో చేరిన 18మంది కార్పొరేటర్లు
- భూములు కాపాడటం కోసమే..పార్టీలు మారుతున్న బడా నేతలు
- అవినీతికి అడ్డం పడుతుందనే మేయర్ కావ్యపై అవిశ్వాసం పెట్టిన కార్పొరేటర్లు
- మేయరు దించటంలో చక్రం తిప్పిన మాజీ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డికి ఎదురీతయ్యేనా?

జవహర్ నగర్, మార్చి 2, జనం సాక్షి:

జవహర్ నగర్ మేయర్ ఎన్నికకు ఏమైంది..పరిపాలనను గాలికి వదిలిన కార్పొరేటర్లు అవిశ్వాసం పేరుతో జల్సాలు చేశారు. ప్రభుత్వ భూములు అప్పనంగా అమ్ముతూ కోట్లు సొమ్ము చేసుకుంటుంటే..ప్రభుత్వ భూములు కాపాడాలని, అవినీతికి అడ్డంపడుతుందని మేయర్ కావ్యపై పట్టుబట్టి అవిశ్వాసం పెట్టి దించారు. మేయర్ కావ్యపై అవిశ్వాసం నెగ్గిన..మేయర్ పీరు సాధించలేదని కార్పొరేటర్లు మదనపడుతున్నారు. తొందరపడి మేయర్పై అవిశ్వాసం పెట్టామని వ్యతిరేక వర్గంలోని కొందరు కార్పొరేటర్లు బహటంగానే వినిపిస్తున్నారు. పాలనలో పరుగులు పెట్టించి..జమాహర్ నగర్ రూపురేఖలు మార్చిన మేయర్ కావ్యపై కావాలనే కుట్ర చేశారని ప్రజలు వాపోతున్నారు.

కాలనీల్లో తిరగని కార్పొరేటర్లు..

అవిశ్వాసం నెగ్గి, 10రోజులు గడుస్తున్న కొందరు కార్పొరేటర్లు కాలనీల్లో తిరగలేకపోతున్నారు. ప్రజల అవస్థలు పట్టక... కాసుల కోసమే కొత్త నాటకానికి తెరలేపి, రాజభోగాలు అనుభవించిన కార్పొరేటర్లు డివిజన్లోకి వెళ్ళలేక రెండోస్థాయి నాయకులతో పనులు చేయిస్తున్నారు. దీర్ఘకాలికం నాటి సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపిస్తామని ప్రజలకు మాట ఇచ్చిన నేతలు అటువైపు కన్నెత్తి చూడకుండా వెలుతున్నారు. మేయర్ ఎన్నిక మరింత ఆలస్యమయ్యేనా? జవహర్ నగర్ మేయర్ ఎన్నిక తెలంగాణ రాష్ట్రంలోనే హాట్ టాఫిక్ గా మారింది. 28 మంది కార్పొరేట్లు బీఆర్ఎస్వాళ్ళే ఉన్నా, మేయర్, డిప్యూటీ మేయర్ రెండు వర్గాలుగా చీలిపోయి మేయర్ కావ్యపై అవిశ్వాసం పెట్టారు. క్యాంపుకు వెళ్ళిన నెల రోజుల తర్వాత అవిశ్వాసానికి తేది ఇచ్చారు. క్యాంపులో కార్పొరేటర్ల రాజభోగాల ఖర్చు అనుభవించడానికి సదరు వ్యక్తికి తడిసి మోపడైంది. ఉడుంపట్టు పట్టి..మేయర్ కావ్యను దించిన..అన్ని ఉన్నా అల్లుడి నోట్లో శని అన్న చందంలా..ఎన్నిక తేది రాకపోవడంతో కార్పొరేటర్లలో నిరాశ ఎదురైంది. ఓ ఉన్నతాధికారిని వివరణ అడగ్గా అవిశ్వాసం పెట్టి కలెక్టర్కు పంపించాం. ఎన్నికల కమిషన్ తేది ఇస్తేనే ఎన్నిక అవుతుంది... లేకుంటే మరింత ఆలస్యమయ్యే అవకాశం ఉందని తెలిపారు.

మాజీ ఎమ్మెల్యేకు సుధీర్‌రెడ్డికి ఎదురీతయ్యేనా?

జవహర్నగర్ మేయర్నుదించడంలో ప్రధాన భూమిక పోషించిన మాజీ ఎమ్మెల్యే సుధీర్రెడ్డికి ఎదురీతయ్యేలా కనిపిస్తుంది. బీఆర్ఎస్ కార్పొరేటర్లే అయినా..స్వంత పార్టీ కార్పొరేటర్లలగా సుధీర్రెడ్డి కార్పొరేటర్లు ప్రయాణిస్తున్న బస్సులోనే వచ్చి... అవిశ్వాస సమయంలో బౌన్సర్లు, పోలీస్ ప్రొటక్షన్తో హల్ చేశాడు. మేయర్పై అవిశ్వాస నెగ్గినా..ఎన్నిక తేది రాకపోవడంతో పట్టలేనంతా బాధతో కార్పొరేటర్లు ఉన్నారు. కొంతమంది కార్పొరేటర్లైతే కాంగ్రెస్ పెద్దనాయకుల కాళ్ళబేరానికి కూసమాచారం. మేయర్ ఎన్నిక సమయం మరింత దూరమవుతున్న కొద్దీ... కార్పొరేటర్లు చేజారుతారేమోనని హడావుడిగా కాంగ్రెస్లో చేరారు. మొదట సీఎం రేవంత్ రెడ్డి తోనే కాంగ్రెస్ పార్టీలో చేరతామని ప్రగల్భాలు కూడా పలికిన కార్పొరేటర్లు... మాజీ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి సమక్షంలోనే పార్టీ కండువాలు కప్పుకున్నారు. 19 మంది కార్పొరేటర్లు సదురు క్యాంపులో ఉండగా... ముగ్గురు కార్పొరేటర్లు కాంగ్రెస్ పార్టీలో చేరమని చెప్పారు. ఎన్నిక తేది ఆలస్యమవుతుండటంతో మాజీ ఎమ్మెల్యే సుధీర్రెడ్డికి కంటిమీద కునుకు లేకుండా పోతుంది. మేడ్చల్ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జీ తోటకూర జంగయ్యయాదవ్ను కాదని సుధీర్రెడ్డి చక్రం తిప్పుతుండటంతో కాంగ్రెస్లో లోపల విభేదాలు భగ్గుమంటున్నాయి.

గృహజ్యోతి పథకం పేదల జీవితాల్లో వెలుగులు

మల్కాజిగిరి,మార్చి 2 (జనం సాక్షి)

ప్రభుత్వం ప్రవేశపెట్టిన గృహజ్యోతి పథకం పేదల జీవితాల్లో వెలుగులు నింపుతుందని మల్కాజిగిరి డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జీడి సంపత్ గౌడ్ అన్నారు. ఆరు గారంటీలో భాగంగా శనివారం డివిజన్ లో గ్రోజోతి పథకాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ట్రాన్స్ కో సిబ్బందితో కలిసి జీరో బిల్లును అందజేశారు. ఎన్నికల హామీలో భాగంగా ప్రకటించిన ఆరు గారెంటీలు దశలవారీగా అమలు చేస్తూ పేదలకు చేరువేస్తున్న తీరు ముఖ్యమంత్రి పాలనపై ప్రజలకు విశ్వాసం కలిగిస్తుందన్నారు. అలాగే 500 కే గ్యాస్ సిలిండర్ పథకం కూడా అమలులోకి రావడం పేదలకు మరింత ఊరట ఇచ్చిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ చైర్మన్ సనాధి శంకర్, చిట్టి, సాయినాథ్, శ్రీకాంత్ పాల్గొన్నారు.

నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్‌ను అన్ని రంగాల్లో అభివృద్ధి పరుస్తాం

ఎమ్మెల్యే కేపీ వివేకానంద

కుత్బుల్లాపూర్ మార్చి 2 (జనం సాక్షి)

నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్‌ను అన్ని రంగాల్లో అభివృద్ధి పరుస్తామని ఎమ్మెల్యే కేపీ వివేకానంద గౌడ్ అన్నారు. శనివారం డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, కార్పొరేటర్ చిట్ల దివాకర్ తో కలిసి రెండవ డివిజన్లో దాదాపు రెండు కోట్ల రూపాయల నిధులతో చేపట్టిన సిసి రోడ్డు, మంజీరా పైప్ లైన్ పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కుత్బుల్లాపూర్ నియోజక అభివృద్ధి కోసం తాను గత పది సంవత్సరాలుగా పలు అభివృద్ధి పనులు చేపట్టడం జరిగిందని తెలిపారు. నిజాంపేట్ కార్పొరేషన్ పరిధిలో రోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజ్, తాగునీరు తదితర మౌలిక వసతుల కల్పన కోసం టిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ప్రత్యేక నిధులను తేవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు టిఆర్ఎస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

అక్రమ నిర్మాణాలు చేపట్టిన వారిపై చట్టపరమైన కేసులు

రాజేంద్రనగర్, మార్చి 2 (జనం సాక్షి)

ప్రభుత్వ భూములు కబ్జాలకు పాల్పడిన మూసి పరివాహక ప్రాంతంలో అక్రమ నిర్మాణాలు చేపట్టిన వారిపై చట్టపరమైన కేసులు నమోదు చేస్తామని రాజేంద్రనగర్ తహసిల్దార్ బి. రాములు పేర్కొన్నారు. శనివారం మూసి నది ప్రక్షాళనలో భాగంగా రాజేంద్రనగర్ హైదర్ ఎన్క్లేవ్‌లో అక్రమంగా నిర్మించిన నిర్మాణాలను పై అధికారుల ఆదేశాల మేరకు మూసీ ప్రక్షాళన కు సంబంధించిన డిప్యూటి కలెక్టర్ మాలతి, అదనపు కమిషనర్ ఆప్ పోలీస్ లక్ష్మీనారాయణ, సర్కిల్ ఇన్స్పెక్టర్ రాజేంద్ర నగర్ జి.హెచ్.యం.సి ఏసిపి అబ్దుల్ ఖాదర్, రెవెన్యూ సిబ్బంది, పోలీస్ సిబ్బంది, జి. హెచ్‌యంసి సిబ్బంది, విద్యుత్ శాఖ అధికారులతో కలిసి తహసీల్దార్ రాములు ఆధ్వర్యంలో అక్రమ నిర్మాణాలపై కూల్చివేతలు జరిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చెరువులు, కుంటలను, నదిపరివాహాక ప్రాంతాలను కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరి పైన ఉందని ప్రభుత్వ స్థలాల్లో ఎలాంటి అక్రమ కట్టడాలు చేసిన చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

భాష, సంస్కృతి సంప్రదాయాలను మర్చిపోకూడదు

మాజీ ఎంపీ కొండా విశ్వేశ్వర రెడ్డి

చేవెళ్ళ, మార్చి 2 (జనం సాక్షి)

భారతీయ సనాతన ధర్మం చాలా గొప్పదని భారతీయ జనతా పార్టీ నాయకులు, మాజీ ఎంపీ కొండా విశ్వేశ్వర రెడ్డి తెలిపారు. చేవెళ్ళలోని వివేకానంద ఇంటర్నేషనల్ స్కూల్ 'కళాకృతి' పేరుతో నిర్వహించిన వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అసత్యం నుంచి సత్యానికి, చీకటి నుంచి వెలుగులోనికి, మృత్యువు నుంచి అమరత్వానికి విడిచి పెట్టమన్న ఈ మాటలు సనాతన ధర్మంలోనివన్నారు. ఈ ఆలోచనలు నాలుగైదు వేల సంవత్సరాల క్రితం నుంచి ఉన్నాయన్నారు. వీటికి కుల, మతాలకు సంబంధం లేదన్నారు. ఇంత గొప్ప ఆలోచనలు కేవలం భారతదేశానికి మాత్రమే కలవన్నారు. అణుశక్తిని కనిపెట్టింది యూరప్ కాదన్నారు. వేలాది సంవత్సరాల క్రితం భారత్ కనిపెట్టిందన్నారు. ఎన్నో కారణాలతో భారతదేశ గొప్పతనం, సైన్స్ మర్చిపోయా-మన్నారు. ఆ క్రమంలో స్వాతంత్ర్యం కూడా కోల్పోయామన్నారు. అయితే, స్వాతంత్ర్యం వచ్చిన తరువాత ముందుకు సాగుతున్నామన్నారు. గత పదేళ్లలో భారతదేశం ఏవిధంగా ఉండేదో గుర్తించారన్నారు. భవిష్యత్తు మరింత ఉన్నతంగా ఉండాలని ఆశిస్తున్నారన్నారు. నేషన్స్ ఫస్ట్ దృక్పథంతో ముందుకు సాగుతుండటంతో పదేళ్లలో పది నుంచి ఐదో స్థానానికి వచ్చామన్నారు. ఇంకో రెండేళ్లు ఉంటే మూడో స్థానానికి వచ్చేస్తామన్నారు. 2047 నాటికి స్వాతంత్ర్యం వచ్చి వందేళ్ళు అవుతుందన్నారు. ఆ సమయానికి ప్రపంచంలోనే భారతదేశం నెంబర్ వన్ గా ఉండాలన్న ధ్యేయంతో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అడుగులు వేస్తున్నారన్నారు. మన పిల్లలే మన భవిష్యత్తు అన్నారు. దేశం ముందుకు వెళ్లాలంటే, పిల్లల ఆరోగ్యం ముఖ్యమన్నారు. దీంతో పాటు మంచి విద్య అవసరమన్నారు. ఈ విషయంలో తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల పాత్ర కీలకమన్నారు. ప్రపంచంలో అతిపెద్ద కంపెనీల సీఈవోలు, ఎండీలు భారత్‌కు చెందిన వారేనన్నారు. గూగుల్, మైక్రోసాఫ్ట్ కంపెనీలే ఇందుకు ఉదాహరణ అన్నారు.

కమ్యూనికేషన్‌కు ప్రాధాన్యత

గతంలో నాలెడ్జ్‌కు ప్రాధాన్యత ఉండేదన్నారు. ఇప్పుడు కమ్యూనికేషన్‌కు ప్రాధాన్యత పెరిగిందన్నారు. అందుకే ఏం మాట్లాడినా కాన్ఫిడెన్స్‌తో మాట్లాడాలన్నారు. సీబీఎస్ఈ సిలబస్ ఉన్న ఈ స్కూల్ చేవెళ్ళలో ఉండటం సంతోషంగా ఉందన్నారు. భాష, సంస్కృతి సంప్రదాయాలను మర్చిపోకూడదన్నారు. మా తండ్రి ఎంత ఎత్తుకు ఎదిగినా గ్రామాన్ని మర్చిపోలేదని తెలిపారు. ఈ కార్యక్రమంలో వివేకానంద ఇంటర్నేషనల్ స్కూల్ చైర్మన్ కే నరేష్, బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా సభ్యులు విష్ణువర్ధన్ రెడ్డి, కరస్పాండెంట్ లావణ్య నరేష్, డైరెక్టర్ హనుమంతరావు, మౌనికా వెంకటరెడ్డి, హరికృష్ణ, ప్రిన్సిపాల్ మానస చౌదరి తదితరులు పాల్గొన్నారు.

రంగారెడ్డి అథ్లెటిక్స్ మాస్టర్లకు హెూప్ ఫౌండేషన్ ప్రోత్సాహం

శేరిలింగంపల్లి, మార్చి 2 (జనం సాక్షి):

జాతీయ, రాష్ట్రస్థాయి మాస్టర్ అథ్లెటిక్స్ పోటీలకు సంబంధించి ఆయా విభాగాలలో ఉత్తమ ప్రతిభను కనబరిచిన రంగారెడ్డి జిల్లా మాస్టర్లకు హెూప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రోత్సాహం లభించింది. ఈ మేరకు ఫౌండేషన్ ఆధ్వర్యంలో శనివారం ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమానికి ఫౌండేషన్ చైర్మన్ కొండా విజయ్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జాతీయస్థాయి, రాష్ట్రస్థాయిలో నిర్వహించిన వివిధ అథ్లెటిక్స్ పోటీలలో అత్యుత్తమ ప్రతిభను కనబరిచి గుర్తింపు సాధించిన అథ్లెటిక్స్ మాస్టర్లకు కొండా విజయ్ కుమార్ తన చేతుల మీదుగా నగదు ప్రోత్సాహకాలను అందజేశారు. ఇందులో భాగంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత హెూప్ ఫౌండేషన్ క్రీడారంగం పై ప్రత్యేక దృష్టిని సారిస్తుందని, ఇందులో భాగంగా హాకీ, అథ్లెటిక్స్ విభాగంలో ఇప్పటికే క్రియాశీల పాత్రను పోషించడం జరుగుతుందన్నారు. రంగారెడ్డి జిల్లా, తెలంగాణలోని రాష్ట్రస్థాయి క్రీడాకారులను తీర్చిదిద్దడంతోపాటు వారిని జాతీయ అంతర్జాతీయ స్థాయిలో ఉత్తమ క్రీడా నైపుణ్యం సాధించే దిశగా హెూప్ ఫౌండేషన్ తన వంతు ముఖ్యభూమికను పోషించడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా జాతీయ మాస్టర్స్ అథ్లెటిక్స్ పోటీలలో బంగారు పతకాలు సాధించిన జానకి మిత్ర, సుంకర మల్లేశ్వరి, దుర్గా గోపాలకృష్ణన్‌ను రంగారెడ్డి జిల్లా మాస్టర్ అథ్లెటిక్స్ అసోసియేషన్ సభ్యులు ప్రత్యేకంగా అభినందించారు. జాతీయస్థాయి రాష్ట్రస్థాయిలలో వివిధ విభాగాలలో అత్యుత్తమ ప్రతిభను కనబరిచి పథకాలు సాధించిన 60 మంది మాస్టర్ క్రీడాకారులకు హెూప్ ఫౌండేషన్ నేతృత్వంలో నగదు ప్రోత్సాహకాలను అందజేసినట్టు ఫౌండేషన్ చైర్మన్ కొండా విజయ్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా మాస్టర్ అథ్లెటిక్స్ అసోసియేషన్ సెక్రటరీ నూనె సురేందర్, ట్రెజరర్ స్వాతి గౌడ్, ప్రతినిధులు చిరంజీవులు, కోచ్ డగ్లస్, జ్యోతి శివ లీలారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణలో బీహార్ మోడల్ కుల గణన అభినందనీయం

- రాష్ట్ర ప్రభుత్వం బీసీల అభివృద్ధికి కట్టుబడి ఉంది
- కుత్బుల్లాపూర్‌లో నాయి బ్రాహ్మణుల ఆత్మగౌరవ భవనాన్ని పరిశీలించిన జాతీయ బీసీ దళ్ అధ్యక్షుడు దుండ్ర కుమారస్వామి

హైదరాబాద్, మార్చి 2 (జనం సాక్షి)

తెలంగాణ ప్రభుత్వం బీసీల పక్షపాతి అని, రాష్ట్రంలో బీహార్ మోడల్ కుల గణన అభినందనీయమని జాతీయ బీసీ దళ్ అధ్యక్షుడు దుండ్ర కుమారస్వామి అన్నారు. మేడ్చల్ జిల్లా పర్యటనలో భాగంగా కుత్బుల్లాపూర్‌లో నాయి బ్రాహ్మణుల ఆత్మగౌరవ భవనాన్ని జాతీయ బీసీ దళ్ అధ్యక్షుడు దుండ్ర కుమారస్వామి పరిశీలించారు. ఈ సందర్భంగా బీసీ ఆత్మ గౌరవ భవనాల నిర్మాణం పూర్తి చేయడానికి ప్రభుత్వం సహకరించాలని కోరుతూ నాయీ బ్రాహ్మణుల నాయకులు దుండ్ర కుమార స్వామికి వినతిపత్రం అందజేశారు. జాతీయ బీసీ దళ్ అధ్యక్షుడు దుండ్ర కుమారస్వామి మాట్లాడుతూ.. ఈ విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్తానని, ప్రభుత్వం బీసీల అభివృద్ధికి కట్టుబడి ఉందని తెలిపారు. తెలంగాణ రాష్ట్రం కుల గణనకి చారిత్రాత్మకమైన నిర్ణయాన్ని తీసుకున్నారని గుర్తు చేశారు. బీహార్ కులగణన తరహాలో మన రాష్ట్రంలో కుల గణన చేయడం అభినందనీయమని తెలిపారు. 2022 సంవత్సరంలో బీహార్ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలోని వివిధ కులాల జనాభాను లెక్కించే లక్ష్యంతో కుల-ఆధారిత గణన నిర్వహించిందని, ఈ గణన దేశవ్యాప్తంగా చర్చనీయాంశమై ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలిచిందని కుమారస్వామి తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బీహార్ మోడల్ కుల గణన చేపడతామని చెప్పడం అభినందనీయన్నారు. బీహార్ రాష్ట్రంలో కుల గణన మొదటి దశలో అన్ని జిల్లాల్లో, బ్లాకుల్లో పట్టణ స్థానిక సంస్థల్లో మొత్తం కుటుంబాల సంఖ్యను లెక్కించి నమోదు చేశారని, రెండవ దశలో గుర్తించిన కుటుంబాలలో వ్యక్తుల కులం, ఉపకులం, సామాజిక-ఆర్థిక వివరాలను 17 ప్రశ్నల ద్వారా డాటాను ఎనుమరేటర్లు సేకరించారని కుమార స్వామి తెలిపారు. రాష్ట్రంలో కుల గణన ప్రక్రియ సరళీకృతం చేసి సంక్షిప్త సమాచార అధ్యయనంతో తెలంగాణలో వెనుకబడిన తరగతుల ప్రజలను సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయంగా అన్ని రంగాలల్లో ఎదగడానికి కృషి చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో జాతీయ బీసీ దళ్ సలహాదారుడు వి వెంకటరమణ, బీసీ దల్ గ్రేటర్ యూత్ ఉపాధ్యక్షుడు మహేష్, రాష్ట్రంలోని నాయి బ్రాహ్మణ సంఘం నేతలు, కుత్బుల్లాపూర్ నియోజకవర్గం అధ్యక్షులు వెంకటేష్ ,ప్రధాన కార్యదర్శి వి ఎస్ ఆర్ రవి, తులసీరామ్, యాదగిరి అశోక్ ,మల్లేష్, స్వామి, చిటుకుల రవి, నాగరాజ్, ప్రభాకర్, రమణ, మల్లేష్, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

పోలియో ఆదివారాన్ని విజయవంతం చేయండి

శేరిలింగంపల్లి ప్రజలకు ఎమ్మెల్యే అరికెపూడి పిలుపు

శేరిలింగంపల్లి, మార్చి 02 (జనం సాక్షి):

భారతదేశం నుండి తద్వారా తెలంగాణ రాష్ట్రంనుండి పోలియో మహమ్మారిని పూర్తిగా తరిమికొట్టి శేరిలింగంపల్లి నియోజకవర్గాన్ని పోలియో రహిత సమాజంగా తీర్చిదిద్దాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపైనా ఉందని అరికెపూడి గాంధీ అన్నారు. ఈమేరకు శనివారం ఏర్పాటుచేసిన సమావేశంలో ఒక ప్రకటనను విడుదలచేశారు. ఇందులో భాగంగా నియోజకవర్గ ప్రజలందరూ ఆదివారం రోజున నిర్వహిస్తున్న పల్స్ పోలియో కార్యక్రమంలో భాగంగా '0 నుండి 5' సంవత్సరాలలోపు పిల్లలకు వారి తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని ఆయన కోరారు. 'నిండు జీవితానికి రెండు చుక్కలు.. అని రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నినాదాన్ని దిగ్విజయం చేయడంలో భాగంగా నియోజకవర్గ పరిధిలోని ఐదేళ్ల లోపు చిన్నారులందరికీ పోలియో చుక్కలు వేయించడం ద్వారా వారి ఆరోగ్యకర బావిష్యత్తుకు భరోసాను కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రభుత్వం ఒక నిర్దిష్టమైన సమయం, కాలానుగుణంగా పోలియో చుక్కల కార్యక్రమాన్ని చేపడుతున్నందున ప్రతి ఒక్కరూ తమ పిల్లలకు పోలియో చుక్కలను అందించి చిన్నారుల జీవితాలలో వెలుగును నింపాలని ఎమ్మెల్యే గాంధీ పునరుద్ఘాటించారు. పోలియోవ్యాధి నివారణ కార్యక్రమంలో భాగంగా ప్రజలలో చైతన్యం తీసుకురావడానికి, అనేక ప్రసార మాధ్యమాల ద్వారా అవగాహన కార్యక్రమాలను చేపట్టేందుకై ప్రభుత్వం కృషి చేస్తుందని, ప్రభుత్వ పాఠశాలల్లో, కాలనీలలో, కమ్యూనిటీ హాల్లలో,ముఖ్య కూడళ్లలో, బస్సు ప్రయాణకేంద్రాల వద్ద, రైల్వే స్టేషన్ లవద్ద, మొబైల్ టీమ్స్ ద్వారా పోలియోచుక్కల పంపిణీ కార్యక్రమం కొనసాగించడానికై ఏర్పాట్లు చేయడం జరిగినదని ఎమ్మెల్యే వివరించారు. ప్రజలు అందరూ సహకరించి పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎమ్మెల్యే గాంధీ సూచించారు.

డీఎస్పీ బాలకృష్ణ రెడ్డిని కలిసిన శ్రీనివాస్ రెడ్డి

తాండూరు మార్చి 2(జనం సాక్షి)

డిఎస్పీ బాలకృష్ణారెడ్డిని మర్యాదపూర్వకంగా ఆర్బిఓఎల్ సిఈఓ బుయ్యని శ్రీనివాస్ రెడ్డి కలిసి శాలువాతో సన్మానించి పుష్పగుచ్చ అంద జేశారు. శనివారం తాండూరు పట్టణం డిఎస్పీ కార్యాలయంలో నూతన ంగా బాధితులు చేపట్టిన డిఎస్పి బాలకృష్ణారెడ్డిని ఆర్‌బిఎల్ సిఈఓ బుయ్యని శ్రీనివాస్ రెడ్డి మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. ఈ సందర్భంగా పలు అంశాలపై చర్చించారు. పోలీస్ శాఖకు తన సహాయ సహకారాలు నిరంతరం ఉంటాయని ఆర్‌బిఎల్ సిఈఓ బుయ్యని శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు.

నల్లగండ్ల సోమేశ్వరస్వామి దేవాలయ నూతన కమిటీకి వాలిదాసు జగదీశ్వర్ గౌడ్ అభినందన...

శేరిలింగంపల్లి, మార్చి 02 (జనం సాక్షి) :

శేరిలింగంపల్లి నియోజకవర్గం నల్లగండ్ల గ్రామంలో నెలవైవున్న శ్రీశ్రీశ్రీ సోమేశ్వర స్వామి దేవాలయం నూతన ఆలయ కమిటీని ఎన్నుకోవడం జరిగింది. ఇందులో భాగంగా నూతన కమిటీ సభ్యులు శనివారం శేర్లింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి వాలిదాసు జగదీశ్వర్ గౌడ్‌ను మర్యాదపూర్వకంగా కలిసి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా నూతన కమిటీలో కీలక సభ్యులు విజేందర్ రెడ్డి, శోభ, మరమల్ల భాగ్య రావు, శివకుమార్, లక్ష్మీనారాయణ, శివకుమార్ గౌడ్, రాగం సాయికుమార్ తదితరులను వాలిదాసు జగదీశ్వర్ గౌడ్ ప్రత్యేకంగా అభినందించి శాలువలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జగదీశ్వర్ గౌడ్ మాట్లాడుతూ నల్లగండ్ల గ్రామంలోని శ్రీశ్రీశ్రీ సోమేశ్వర ఆలయానికి ఎంతో ప్రశస్తి ఉందని, చారిత్రాత్మక దేవాలయంగా భాసిల్లుతున్న సోమేశ్వర ఆలయాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి పథంలో తీర్చిదిద్దడానికి తప్పకుండా తన వంతు సహాయ సహకారాలను అందిస్తానని నూతన కమిటీకి ఆయన హామీని ఇచ్చారు. ఈ సందర్భంగా రానున్న శివరాత్రి పర్వదిన మహెూత్సవ వేడుకలను సోమేశ్వర స్వామి దేవాలయంలో అంగరంగ వైభవంగా నిర్వహించడానికి ఆలయ నూతన కమిటీనిశ్చయించడం జరిగిందని, తప్పకుండా జగదీశ్వర్ గౌడ్ సహాయ సహకారాలు అందించాలని వారు విజ్ఞప్తి చేశారు. సానుకూలంగా స్పందించిన వాలిదాసు సోమేశ్వర ఆలయ అభివృద్ధికి ప్రభుత్వ పక్షాన సహాయ సహకారాలు అందించడం జరుగుతుందన్నారు.

జనంసాక్షి
www.janamsakshi.org
ఆదివారం
03 మార్చి 2024

మహబూబ్ నగర్ ప్రజాదీవెన సభతోనే ముఖ్యమంత్రి పార్లమెంటు ఎన్నికల ప్రచార శంఖారావం

మహబూబ్ నగర్ బ్యూరో (జనం సాక్షి)

మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని ఎంవిఎస్ కళాశాల ప్రాంగణంలో ఈ నెల 6వ తేది సాయంత్రం 4 గంటలకు (బుధ వారం) కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పాలమూరు ప్రజా దీవెన భారీ బహిరంగ సభకు (పాలమూరు న్యాయ యాత్ర ముగింపు సమావేశం) హాజరుకావాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డిని శనివారం కలసి ఆహ్వానించినట్లు సిడబ్ల్యుసి ప్రత్యేక ఆహ్వానితులు, మహబూబ్ నగర్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి చల్లా వంశీచంద్ రెడ్డి తెలిపారు. ముఖ్యమంత్రిని ఆహ్వానించిన వారిలో మహబూబ్ నగర్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు, దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూధన్ రెడ్డి (జిఎంఆర్), మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాసరెడ్డి, మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి, షాద్నగర్ ఎమ్మెల్యే శంకర్, జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి, మైనార్టీ కార్పొరేషన్ చైర్మన్ ఒబెదుల్లా కొత్వాల్‌లు ఉన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మహబూబ్ నగర్‌లో జరిగే ఈ సభనుండే త్వరలో జరగనున్న పార్లమెంట్ ఎన్నికల ప్రచార శంఖారావాన్ని పూరించనున్నట్లు తెలిసింది.

పర్యాటక రంగంలో తెలంగాణను దేశంలోనే అగ్రగామిగా నిలుపుతాం

మంత్రి జూపల్లి కృష్ణారావు

కొల్లాపూర్ మార్చి 2 (జనం సాక్షి)

కొల్లాపూర్ నియోజక వర్గం ప్రపంచ దేశాలతో పోటీ పడే విధంగా పర్యాటక రంగాన్ని తీర్చిదిద్దడమే లక్ష్యంగా పని చేస్తాం విద్యార్థులు, గైడ్స్‌కు విదేశీ భాషాల్లో ప్రావీణ్యం కోసం ఐఎఫ్ఎల్‌యూ సహకారం తీసుకుంటామని పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. పర్యాటక రంగంలో తెలంగాణను దేశంలోనే అగ్రగామిగా నిలపడంతో పాటు ప్రపంచ దేశాలతో పోటీ పడే విధంగా పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేయడమే తమ ప్రధాన లక్ష్యమని, ఆ దిశగానే సీఎం రేవంత్ రెడ్డి సారథ్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం కార్యాచరణ రూపొందించి అమలు చేస్తుందన్నారు. అంతర్జాతీయ ప్రమాణాలతో దేశంలోనే అత్యుత్తమ పర్యాటక, ఆతిథ్య ఉన్నత విద్యా, శిక్షణ సంస్థగా నిథమ్‌ను తీర్చిదిద్దుతామన్నారు. శుక్రవారం మొదటగా నిథమ్ లోని అకడమిక్ బ్లాక్ లోని క్లాస్ రూంలు, హాస్పిటాలిటీ బ్లాక్ లోని కిచెన్, బేకరీ, ట్రైనీ రెస్ట్రారెంట్ మాక్ రూమ్స్, తరగతి గదులను పరిశీలించారు. తరగతి గదుల్లోకి వెళ్లి బెంచ్‌పై కూర్చొని విద్యార్థులతో సంభాషించారు. విద్యార్థుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు పౌష్టిక ఆహారాన్ని అందించాలని సూచించారు. ఆధునిక ఆర్థిక వ్యవస్థలో

పర్యాటక, ఆతిథ్య రంగానికి ప్రాధాన్యం పెరుగుతుందని, దీంతో ఉపాధి అవకాశాలకు పెరుగుతున్నాయని, హోటల్ మేనేజ్మెంట్ అండ్ హాస్పిటాలిటీ కోర్సులు పూర్తి చేసుకున్న వారు సులువుగానే ఉద్యోగాలు పొందుతున్నారని తెలిపారు. విద్యార్థులు కూడా తమకు అందిస్తున్న ప్రపంచ స్థాయి సౌకర్యాలను, నాణ్యమైన విద్యను సద్వినియోగం చేసుకొని తెలంగాణ పర్యాటక రంగాన్ని అగ్రస్థానంలో నిలిపేందుకు కృషి చేయాలని, నైపుణ్యాలను పెంచుకోవాలని సూచించారు. బోధన, భోదనేతర ఉద్యోగులు, సిబ్బంది సమస్యలను అడిగి తెలుసుకున్నారు. యూజీసీ స్కేల్ ప్రకారం వారికి వేతనాలు అందేలా చూడాలని మంత్రి అధికారులకు సూచించారు. నిథమ్‌లో మౌలిక వసతుల కల్పన, విద్యార్థులకు ఉపకరణాలు, కొత్త కోర్సులు, తదితర అంశాలపై సమగ్ర నివేదిక సమర్పించాలని ఆదేశించారు. అనంతరం నిథమ్ నిర్వహణపై మంత్రి జూపల్లి సమీక్ష నిర్వహించారు. పర్యాటక రంగంలో టూరిస్ట్ గైడ్ ల పాత్ర కీలకమని, వారు పర్యాటక ప్రాంతాలు, చరిత్ర గురించి పరిజ్ఞానం ఉండాలన్నారు. అంతే కాకుండా అంతర్జాతీయ పర్యాటకు లను దృష్టిలో ఉంచుకుని, గైడ్స్‌కు ఫారెన్ లాంగ్వేజ్ కోర్స్ లను కూడా నేర్పించాల్సిన అవసరం ఉందని, దీనికి ఐఎఫ్ఎల్‌యూతో అసోసియేట్ కావాలని అన్నారు. అనంతరం మీడియాతో మంత్రి జూపల్లి మాట్లాడుతూ డిజిటల్ యుగంలో ప్రపంచమే కుగ్రామంగా మారిన ప్రస్తుత పరిస్థితుల్లో యువతకు ఎన్నో అవకాశాలు ఉన్నాయని, ముఖ్యంగా పర్యాటక, ఆతిథ్య రంగంలో ఉపాధి అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని, ఫారిన్ లాంగ్వేజెస్ నేర్చుకోవడం వల్ల అత్యధిక వేతనాలు పొందవచ్చని మంత్రి సూచించారు. ఈ కార్యక్రమంలో పర్యాటక శాఖ, నిథమ్ డైరెక్టర్ కె. నిఖిల, టిఎస్టీడీసీ ఎండీ రమేష్ నాయుడు, నిథమ్ అసిస్టెంట్ ప్రొఫెసర్ మిషెల్ జె ఫ్రాన్సిస్ తదితరులు పాల్గొన్నారు.

ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ గజ్వేల్ డివిజన్ వర్కింగ్ ప్రెసిడెంట్ గా మహిపాల్ రెడ్డి

దౌల్తాబాద్ మార్చి 2(జనం సాక్షి)

తెలంగాణ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ గజ్వేల్ డివిజన్ వర్కింగ్ ప్రెసిడెం ట్‌గా దౌల్తాబాద్ మండల పరిధిలోని విధులు నిర్వహిస్తున్న లైన్ మెన్ దేవుడి మహిపాల్ రెడ్డిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. యూనియన్ ప్రాంతీ య సర్వసభ్య సమావేశంలో భాగంగా రాష్ట్ర అధ్యక్షులు వెంకటేశ్వర్లు, రాష్ట్ర జనరల్ సెక్రటరీ సాయి బాబు సమక్షంలో ఎన్నిక జరిగింది. ఈ సందర్భంగా మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ తనపై నమ్మకంతో ఎన్నుకున్నందుకు ప్రతీ ఒక్కరికీ ధన్య వాదాలు తెలిపారు.

వరి ధాన్యం అక్రమాలపై సమగ్ర విచారణ చేపట్టాలి

- సీపీఐ ఆధ్వర్యంలో అదనపు కలెక్టర్‌కు వినతిపత్రం
- సిపిఐ జిల్లా కార్యదర్శి కె విజయ రాములు

వనపర్తి బ్యూరో, మార్చి 02, (జనం సాక్షి)

జిల్లాలో రైస్ మిల్లులకు కేటాయించిన సీఎంఆర్ వరి ధాన్యం అక్రమాలపై సమగ్ర విచారణ చేపట్టాలని సిపిఐ జిల్లా కార్యదర్శి కె విజయ రాములు డిమాండ్ చేశారు. శనివారం వరి ధాన్యం అక్రమాలపై వనపర్తి అంబేద్కర్ అక్రమాలకు సిపిఐ ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. అనంతరం జిల్లా కలెక్టర్ కార్యాలయానికి వెళ్లి లోకల్ బాడీ అడిషనల్ కలెక్టర్ సంచి త్ గంగ్వార్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి, నేతలు మాట్లాడారు. కొనుగోలు కేంద్రాలలో వరి ధాన్యం సేకరించి, బియ్యం తయారుచేసి ఇవ్వాలని మిల్లులకు సివిల్ సప్లై శాఖ ధాన్యం అప్పగించిందని, బియ్యం పెట్టాల్సిన గడువు ఎప్పుడో ముగిసిన ఇప్పటికీ పెట్టలేదన్నారు. జనవరి 31వ తేదీ వరకు బియ్యం పెట్టాలని రైస్ మిల్లర్లను ఆదేశించినా బే ఖాతారు చేశారన్నారు. దీంతో జిల్లా కలెక్టర్ మళ్లీ ఫిబ్రవరి 20వ తేదీకి గడువు పొడిగించారని,అయినా పూర్తిస్థాయిలో బియ్యం పెట్టలేదన్నారు. కొందరు మిల్లర్లు ప్రభుత్వ ధాన్యం బియ్యం చేసి వ్యాపారం చేయటమే కారణమని ఆరోపించారు. ఇటీవల చిన్నంబావి మండలం పెద్ద దగడ లో వనపర్తి మండలం నాచపల్లికి చెందిన ఒక మిల్లర్ లక్ష 15 వేల బస్తాలు నిలువ

చేశారన్నారు. పెద్దకొత్తపల్లి మండలానికి చెందిన హమాలీల ద్వారా రాత్రిపూట పెద్ద దగడలోని గోదాం నుంచి ధాన్యం తీసుకు వెళుతుండగా పట్టుకున్నారన్నారు. ఇందులో 13 మందిపై కేసులు పెట్టి కొందరిని అరెస్టు చేశారని, అక్రమాలకుఇదొక ఉదాహరణగా పేర్కొన్నారు. ప్రభుత్వం మిల్లులకు కేటాయించిన ధాన్యం, ఇప్పటివరకు వారు పెట్టిన బియ్యం, మిల్లులో ఉన్న ధాన్యం స్టాక్ లెక్కలను పరిశీలించి, మిల్లర్లను వారికి అండగా నిలుస్తున్న వారిపై కేసులు నమోదు చేసి జైలుకు పంపాలని కోరారు. జిల్లా కలెక్టర్ స్పందించకుంటే ఆందోళన ఉధృతం చేస్తామన్నారు. పి. కళావతమ్మ, శ్రీహరి, గోపాలకృష్ణ, రాబర్ట్, రమేష్, రాజనగరం కృష్ణయ్య, నరేష్, కుతుబ్, చంద్రశేఖర్, మహేష్, బాలకృష్ణ, కురువ రాముడు తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి హామీ పనులపై నిర్లక్ష్యం వీడాలి

జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష.

నారాయణపేట జిల్లా బ్యూరో (జనం సాక్షి):

ఉపాధి హామీ పనులను పర్యవేక్షించకుండా నిర్లక్ష్యం చేస్తే సహించేది లేదని నారాయణపేట జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష హెచ్చరించారు. ప్రతీ గ్రామ పంచాయతీలో సోమవారం నుంచి కూలీల సంఖ్య వంద మందికి మించి ఉండాలని సూచించారు. శని వారం మక్తల్ మండల పరిషత్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ ఉపాధి హామీ పనులపై పంచాయతీ కార్యద ర్శులు, ఏపీఓ, టీఏలతో సమీక్షా సమావేశం నిర్వహిం చారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడు తూ...కూలీలకు ఇచ్చే డబ్బులు పెండింగ్‌లో పెట్టకుం డా చెల్లిస్తే కూలీల సంఖ్య పెరుగుతుందన్నారు. గ్రామా ల వారిగా ఉపాధి పనులకు ఎంత మంది కూలీలు వస్తున్నారనే విషయాన్ని ఆయన అడిగి తెలుసుకు న్నారు. చాలా గ్రామాల్లో 50 నుంచి 70 మందికి పైబడి కూలీలు రాక పోవడానికి కారణాలు ఏమిటని పంచాయతీ కార్యదర్శులను ఆయన ప్రశ్నించారు. జాత రలు, పెళ్లిళ్ల ఉండటం వల్ల కూలీలు పనులకు రావడ ంలేదని కార్యదర్శులు కలెక్టర్ కు తెలిపారు.ఈ నెల 4 నుంచి అన్ని గ్రామాల్లో కూలీల సంఖ్య పెంచి ఉపాధి పనులను నాణ్యతతో చేయించాలని కలెక్టర్ సూచిం చారు. మస్టర్లను సక్రమంగా నిర్వహించి, కూలీలకు డబ్బు చెల్లింపులు పెండింగ్ లో పెట్టరాదన్నారు. ఎంతమంది కూలీలు వస్తే అంతమంది హజరు ను నమోదు చేసి ఏపీవోకు సమాచారం ఇవ్వాల న్నారు.గత వారం వచ్చిన కూలీల సంఖ్య కంటే వచ్చే వారం ఆ సంఖ్యను పది శాతం పెంచి పనులు చేయించాలని సూచించారు. 220 కంటే తక్కువ వేజ్ ఉంటే పంచాయతీ కార్యదర్శులు సరిగ్గా పనిచేయడం లేదనేది స్పష్టమవుతుందని ఆయన తెలిపారు.వర్క్ సైట్‌కి వార్డ్ అండ్ వాచ్ ఉండాలన్నారు. ఉపాధి హామీ పథకం కింద గ్రామాలలో సీసీ రోడ్లు ఏఏ గ్రామాలలో వేస్తున్నారని అడిగి తెలుసుకున్నారు. మక్తల్ మండలంలో 800 మస్టర్లు మిగిలి ఉన్నాయని ఆయన తెలిపారు. ట్యాంకర్ల పేమెంట్ ను పూర్తిగా చెల్లించాలని ఆదేశించారు. చెప్పేవాళ్లు ఎక్కువయ్యారని, చేసేవాళ్లే తక్కువ ఉన్నారని కలెక్టర్ ఒకింత అసహనం వ్యక్తం చేశారు. గ్రామాలలో పిలిస్తే వంద మంది కూలీలు వచ్చే విధంగా పంచాయతీ కార్యదర్శుల పనితనం ఉండాలని ఆయన తెలిపారు. మల్టీ ఫుల్ పనులు సిద్ధం చేసుకోవాలని సూచించారు. కూలీలకు డబ్బులు చెల్లించే విషయంలో బిపిఎం ఆలస్యం చేస్తున్నారని, పింఛన్లను పంపిణీ చేసిన తర్వాతే ఉపాధి కూలీల డబ్బులు చెల్లిస్తామని బిపిఎంలు తేల్చి చెబుతున్నారని పంచాయతీ కార్యదర్శులు కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన కలెక్టర్ బిపిఎంలతో మాట్లాడి సమస్యను

పరిష్కరించాలని ఎంపీడీవోకు సూచించారు. నది తీర గ్రామాలలో ఉపాధి పనులు ఎలా కొనసాగుతున్నాయని అడిగి తెలుసుకున్నారు.గత నాలుగు నెలల నుంచి ట్యాంకర్ల పేమెంట్లు చెల్లించారా..? లేదా అని ప్రశ్నించారు. కూలీల బిల్లులు గాని ట్యాంకర్ల బిల్లులు గాని పెండింగ్‌లో లేనట్లు చూసుకోవాలన్నారు. గ్రామా ల వారిగా జాబ్ కార్డులు ఎన్ని ఉన్నాయని కార్యదర్శులు అడిగారు. ఇకపై ఉపాధి హామీ పనుల్లో కూలీల సంఖ్యతో పాటు నాణ్యతను కూడా పెంచాలని, పనితీరు మెరుగు పర్చుకోకపోతే శాఖపరమైన చర్యలు తీసు కోవాల్సి వస్తుందని కలెక్టర్ సున్నితంగా హెచ్చరిం చారు. ఈ సమావేశంలో ఎంపీడీవో గోవిందరాజు, ఉపాధి ఏపీఓ, పంచాయతీ కార్యదర్శులు ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

నిండు జీవితానికి రెండు చుక్కలు

పోలియో రహిత సమాజాన్ని నిర్మించాలి

డిప్యూటీ డిఎం అండ్ హెచ్ఓ డాక్టర్ శ్రీనివాసలు

వనపర్తి బ్యూరో మార్చి 02 (జనం సాక్షి)

పోలియో రహిత సమాజంను కొనసాగించేందుకు తల్లిదండ్రులు అప్పుడే పుట్టిన శిశువు నుండి ఐదు సంవత్సరాల వయస్సులోపు పిల్లలకు పోలియో చుక్కలు వేయించాలని డిప్యూటీ డిఎం అండ్ హెచ్ఓ డాక్టర్ శ్రీనివాసలు సూచించారు. శనివారం వనపర్తి జిల్లా కేంద్రంలోని వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో స్థానిక పాలిటెక్నిక్ కళాశాల మైదానం నుండి అంబేద్కర్ చౌరస్తా వరకు ఆశా వర్కర్లు, ఏఎన్ఎంలు, నర్సింగ్ కళాశాల విద్యార్థులతో పోలియో చుక్కలా అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ అవగాహన ర్యాలీని డిప్యూటీ డిఎంఅండ్‌హెచ్ ఓశ్రీనివాసలు జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పోలియో రహిత సమాజాన్ని కొనసాగించేందుకు తల్లిదండ్రులు తమ పిల్లలకు పోలియో చుక్కలను వేయించాలని విజ్ఞప్తి చేసారు.ఆదివారం నిర్వహించే పోలియో చుక్కల ప్రత్యేక కార్యక్రమంలో సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఒకటి జిల్లాలో 54,456 మంది పిల్లలను గుర్తించామని, వీరందరికీ 339 కేంద్రాలలో, 1356 నుండి వైద్య ఆరోగ్య సిబ్బందితో పోలియో చుక్కల కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. 122 హై రిస్క్ ప్రాంతాలలోని పిల్లలకు పోలియో చుక్కలు వేసే కార్యక్రమాన్ని చేపడుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యాధి నిరోధక టీకాల అధికారి డాక్టర్ పరిమళ, మాస్ మీడియా అధికారి చంద్రయ్య, హెల్త్ ఎడ్యుకేటర్ మధు, బాలస్వామి, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ శ్రీనివాస్ జీ, సూపర్వైజర్లు హెల్త్ అసిస్టెంట్లు వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

మెగా డీఎస్సీ నోటిఫికేషన్‌పై హర్షం

నర్సాపూర్, మార్చి 2 (జనం సాక్షి)

ప్రభుత్వం మెగా డీఎస్సీ నోటిఫికేషన్ ప్రకటించడంపై యువజన కాంగ్రెస్ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా యువజన కాంగ్రెస్ నర్సాపూర్ అసెంబ్లీ ఉపాధ్యక్షులు సందీప్ చార్ల మాట్లాడుతూ టిఆర్ఎస్ ప్రభుత్వం గొర్లు బర్లు ఇస్తే కాంగ్రెస్ ప్రభుత్వం నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇస్తుందన్నారు. మెగా డీఎస్సీ వేసి 11062 ఉపాదయ పోస్టులను భర్తీ చేయనుండడంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కాంగ్రెస్ ఇచ్చిన రెండు లక్షల ఉద్యోగుల హామీ తప్పకుండా అమలు చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ హత్నూర,శివంపేట్ మండలాల అధ్యక్షులు కృష్ణ, మన్నె శ్రీనివాస్, నాయకులు నరసింహ చారి, మహేష్, తదితరులు పాల్గొన్నారు.

రహీం కుటుంబానికి అండగా ఉంటాం

ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి

వనపర్తి బ్యూరో మార్చి 02 (జనం సాక్షి)

కరెంట్ షాక్ తగిలి మృతి చెందిన రహీం కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటామని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి పేర్కొన్నారు. పెద్దమందడి మండలం వీరాయపల్లి గ్రామానికి చెందిన రహీం అనే యువకుడు శు క్రవారం బోరు మోటారు తీస్తుండగా కరెంట్ షాక్ తగిలి అక్కడికక్కడే మృతి చెందాడు. విషయం తెలుసుకున్న వనపర్తి ఎమ్మెల్యే శనివారం జిల్లా ఆసుపత్రిలోని పోస్టుమార్టం వద్ద కుటుంబ సభ్యులను కలిసి సంతాపం చేశారు. యువకుడి మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. బాధ్యత కుటుంబానికి స్థానం ఎల్లవేళలా అండగా ఉంటారని భరోసా కల్పించారు. ఎమ్మెల్యే వెంట గ్రామ నాయకులు కార్యకర్తలు ఉన్నారు.

బాధితులను పరామర్శించిన ఎమ్మెల్యే

పలు ఆరోగ్య సమస్యలతో వనపర్తి జిల్లా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న పలువురిని శనివారం వనపర్తి ఎమ్మెల్యే తుడి మేఘారెడ్డి పరామర్శించారు. కరెంట్ షాక్‌తో గాయపడిన వీరాయపల్లి గ్రామానికి చెందిన మల్లేష్ ను ఆయన పరమార్శించి ప్రమాదానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు.

వైద్యులతో మాట్లాడి మెరుగైన వైద్యం అందించాలని సూచించారు.అనంతరం రేవల్లి మండలం ఏదుట్ల గ్రామానికి చెందిన కోటమ్మ రోడ్డు ప్రమాదంలో గాయపడి కాలు విరగడంతో జిల్లా ఆస్పత్రిలో చికిత్స పొందుతుంది. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే శనివారం బాధితులను పరామర్శించారు. మెరుగైన వైద్యం అందించాలని వైద్యులకు సూచించారు.

పల్స్ పోలియో కార్యక్రమానికి పకడ్బందీ ఏర్పాట్లు

జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ సౌభాగ్య లక్ష్మి

నారాయణపేట జిల్లా బ్యూరో (జనం సాక్షి):

మార్చి 3న ఆదివారం నిర్వహించే పల్స్ పోలియో కార్యక్రమానికి పకడ్బందీ ఏర్పాట్లు పూర్తి చేశామని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ సౌభాగ్య లక్ష్మి తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి సౌభాగ్య లక్ష్మి మాట్లాడుతూ, భారతదేశం పోలియో రహిత దేశమని, కాని కొన్ని దేశాల్లో పోలియో ఇప్పటికీ ఉందని, మళ్ళీ తిరిగి రావచ్చునని, పిల్లలకు రక్షణ కల్పించడంలో ఎలాంటి అశ్రద్ద చేయకుండా, పిల్లలకు పోలియో చుక్కలు ప్రతిసారి వేయించి పోలియోపై విజయం సాధించుటకు తోడ్పాటును అందించాలని ప్రజలను కోరారు. దేశ వ్యాప్తంగా ఈ ఆదివారం నాడు 0 నుండి 5 సంవత్సరముల పిల్లలందరికి పోలియో చుక్కలు వేయుటకు పల్స్ పోలియో కార్యక్రమాన్ని గ్రామాలలో, పట్టణ వార్డులలో పోలియో కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు.మన జిల్లాలో ఉన్న అన్ని ప్రాథమిక ఆరోగ్య, సామాజిక ఆరోగ్య కేంద్రాలు, జనరల్ ఆసుపత్రి, జిల్లా ఆసుపత్రులతో పాటు వివిద గ్రామాలలో, వార్డులలో మొత్తం 409 పోలియో చుక్కల కేంద్రాలు, 14 ట్రానిస్ట్రాయింట్స్, 46 రూట్స్ మరియు 71 మొబైల్ టీమ్స్ ఏర్పాటు చేసి 57810 మంది పిల్లలకి 4040 వాయల్స్ తో పోలియో చుక్కలు వేయడం జరుగుతుందని అన్నారు.ఆదివారం నాడు అందరు తమ పిల్లలకు పోలియో చుక్కలు వేయించలని, ఆసుపత్రులలో అప్పుడే పుట్టిన పిల్లలకు కూడా పోలియో చుక్కలను వేయుటకు ఏర్పట్లు చేశామని అన్నారు.మార్చి 4 నుంచి మార్చి 5 వరకు 2 రోజుల పాటు ఇంటింటికి తిరిగి అనివార్య కారణాల వలన పోలియో చుక్కలు వేయించుకోని వారిని గుర్తించి వారికి కూడా పోలియో చుక్కలు వేస్తామని 0-5 సంవత్సరాలలోపు పిల్లలకు తప్పకుండా పల్స్ పోలియో చుక్కలను వేయించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ప్రయాణ ప్రాంగణాల్లో, రైల్వేస్టేషన్లలో ట్రాన్సిట్ పాయింట్లలో కూడా పల్స్ పోలియో కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.జిల్లాలో 76 హైరిస్క్ ప్రాంతాలు (వలస కార్మికులు, ఇటుక బట్టీలు, నిర్మాణ కార్మికులు) గుర్తించి, వారి పిల్లలకు ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేసి పోలియో చుక్కలు వేయడం జరుగుతుందని అన్నారు.

వరకట్నం వేధింపులు భరించలేక వివాహిత ఆత్మహత్య

దౌల్తాబాద్ మార్చి 2(జనం సాక్షి)

అత్తగారింట్లో వరకట్న వేధింపులు భరించలేక వివాహిత ఆత్మహత్య చేసుకున్న ఘటన దౌల్తాబాద్ మండల పరిధిలో ఉప్పర్ పల్లి గ్రామంలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం 2021 సంవత్సరంలో చింతకింది ఎల్లం గ్రామం ముబారస్ పూర్ తన కూతురు రేఖను ఉప్పరపల్లి గ్రామానికి చెందిన బాబుకు ఇచ్చి వివాహం జరిపించాడు. పెళ్లి సమయంలో బైక్, పావు తులం బంగారం, బోల్లు, ఇచ్చి వివాహం చేసాడు. పెళ్లి సమయంలో మూడు తులాల బంగారం కొద్దిరోజుల తర్వాత ఇస్తా అని ఒప్పందం కుదుర్చుకునాడు. కానీ తండ్రి ఆర్థిక పరిస్థితి బాగాలేక బంగారం పెట్టలేకపోయాడు. పెళ్లి జరిగిన కొద్ది రోజులు అత్తారింట్లో బాగానే చూసుకున్నారు. కొన్ని నెలలు గడిచిన తర్వాత మూడు తులాల బంగారం తీసుకురావాలని రేఖను పలుమార్లు వేదిం పులు చేయగా ముబరస్ పూర్ గ్రామంలో పెద్ద మనుషుల ముందు మాట్లాడి మార్చ్ 2024లో బంగారం ఇస్తాను అని ఒప్పం దం చేసుకున్నారు. అత్తగారి ఇంట్లో వేది ంపులు తట్టుకోలేక శనివారం రోజున ఉద యం ఇంట్లో ఫ్యాన్‌కు ఉరి వేసుకుని చని పోయినట్టు అదే గ్రామానికి చెందిన స్వామీ ఫోన్ చేసి తెలిపారు. తన కూతురు చావుకు భర్త, అత్త, మామ, ఆడపడుచు కారణం అని దౌల్తాబాద్ పోలీస్ స్టేషన్‌లో తండ్రి ఏల్లం పోలీసులకు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

కాంగ్రెస్ పార్టీ కన్నతల్లి లాంటిది

- తుది శ్వాస వరకు పార్టీ కోసం పనిచేస్తా
- రాష్ట్ర మైనార్టీ కార్పొరేషన్ చైర్మన్ ఒబేదుల్లా కొత్వాల్

మహబూబ్ నగర్ బ్యూరో (జనం సాక్షి)

కాంగ్రెస్ పార్టీ పటిష్టత కోసం నా తుదిశ్వాస వరకు పనిచేస్తానని కాంగ్రెస్ పార్టీ నా కన్నతల్లి లాంటిదని రాష్ట్ర మైనార్టీ కార్పొరేషన్ చైర్మన్‌గా నూతనంగా నియమితులైన ఒబేదుల్లా కొత్వాల్ అన్నారు. శనివారం ఆయన 'జనం సాక్షి'తో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో పార్టీ కోసం కష్టపడి పని చేసే నాయకులకు, కార్యకర్తలకు అధిష్టాన వర్గం గుర్తించి సముచిత స్థానం కల్పిస్తుందని అన్నారు. పార్టీ కష్టకాలంలో ఉన్న సమయంలో పార్టీ పటిష్టత కోసం జెండా మోసినవారిని కాంగ్రెస్ పార్టీ అధికారంలో లేనప్పుడు ప్రజా సమస్యలపై పోరాడి ప్రజలకు అండగా నిలిచిన పార్టీ నాయకులకు కార్యకర్తలకు కాంగ్రెస్ పార్టీలో ప్రత్యేక గుర్తింపు ఉంటుందని ఆయన తెలిపారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో పనిచేసిన విధంగానే వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో కూడా పనిచేసి పార్టీ సూచించిన ఎంపీ అభ్యర్థులను గెలిపించాలని పార్టీ శ్రేణులను ఆయన కోరారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఎంతో బలోపేతమైందని ఇందుకు గత అసెంబ్లీ ఎన్నికలే నిదర్శనమన్నరు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు పార్టీ శ్రేణులు కష్టపడి పని చేస్తే రాష్ట్రంలో అత్యధిక ఎంపీ స్థానాలను కాంగ్రెస్ పార్టీ గెలుచుకునే అవకాశం ఉందని, అందుకుగాను గ్రామస్థాయి నుండి నాయకులు కార్యకర్తలు కష్టపడి పనిచేయాలని ఆయన కోరారు. తమకు ఈ పదవిని కట్టబెట్టిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, ఈ పదవి రావడానికి సహకరించిన ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలోని ఎమ్మెల్యేలకు, పార్టీ రాష్ట్ర, జిల్లా, మండల స్థాయి నాయకులకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.

ఆధ్యాత్మికం జీవితంలో ఒక భాగం

తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు డాక్టర్ పగిడాల శ్రీనివాస్

వీపనగండ్ల, మార్చి 2 (జనం సాక్షి).

వీపనగండ్ల మండల పరిధిలోని కల్వరాల గ్రామంలో శివ స్వాముల జ్యోతిర్మడి కార్యక్రమంలో శివ స్వాముల ఆహ్వానం మేరకు డాక్టర్ పగిడాల శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..మనిషి ప్రశాంతంగా మరియు ఏకాగ్రతతో ఉండడానికి ఆధ్యాత్మిక చింతన మనిషి జీవితంలో ఒక భాగం అని అన్నారు. అదేవిధంగా శ్రీశైలం మల్లికార్జున స్వామి ఆశీస్సులు ప్రజల అందరి పైన ఉండాలని వారి దీవెనలతో ప్రజలు ఆరోగ్యంతో సుఖ సంతోషాలతో ఉండాలని అన్నారు. శివ స్వాముల అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. జ్యోతి ర్మడి కార్యక్రమానికి హాజరైన డాక్టర్ శ్రీనివాసులు శివ స్వాము లు శాలువాతో సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో పొట్టినేని గోపాలకృష్ణ నాయుడు, తాళ్ల కృష్ణ, ఎద్దుల స్వాములు, శ్రీనివా సులు, మల్లేష్ యాదవ్, గ్రామంలోని శివ స్వాములు మరియు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

తహశీల్దార్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ వెంకట్రావు

సూర్యాపేట ప్రతినిధి(జనంసాక్షి):
సూర్యాపేట పట్టణంలోని తహశీల్దార్ కార్యాలయాన్ని శనివారం జిల్లా కలెక్టర్ ఎస్.వెంకట్రావు ఆకస్మికంగా సందర్శించారు.ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ధరణి స్పెషల్ డ్రైవ్ కార్యక్రమంలో భాగంగా పెండింగ్ లో ఉన్న దరఖాస్తులు, వాటి వివరాలను తహశీల్దార్ శ్యాంసుందర్ రెడ్డిని అడుగగా మొత్తం 322 పెండింగ్ ఫైల్స్ ఉన్నట్లు తెలిపారు.ధరణి దరఖాస్తులన్ని ఈ నెల 6 నాటికి పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు.పరిష్కరించబడిన ధరణి దరఖాస్తుల వివరాలు ఆయా రైతులకు మెసేజ్ రూపంలో వెళ్తుందని తెలిపారు. క్షేత్ర పరిశీలనలో తహశీల్దార్లు,అధికారులు అడిగిన ధ్రువపత్రాలను రైతులు చూపించాలని, ప్రజలు అధికారులకు సహకరించాలని కోరారు.

స్ఫూర్తి ప్రదాత మాజీ స్పీకర్ దూదిళ్ళ శ్రీపాదరావు శాసనసభకు వన్నె తెచ్చిన నాయకులు -జిల్లా కలెక్టర్ వెంకట్రావు

సూర్యాపేట ప్రతినిధి(జనంసాక్షి):
ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ స్పీకర్ స్వర్గీయ దూదిళ్ళ శ్రీపాదరావు జయంతి వేడుకలను శనివారం కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్ లో నిర్వహించారు.ఈ సందర్భంగా ట్రైనీ ఐపీఎస్ రాజేష్ మీనాతో కలిసి జిల్లా కలెక్టర్ ఎస్.వెంకట్రావు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ స్వర్గీయ శ్రీపాద రావు న్యాయువాదిగా ప్రజలకు మంచి సేవలు అందించారని , తన రాజకీయ ప్రస్థానంలో మొదటిగా సర్పంచ్ గా రెండు సార్లు ఎన్నికై తదుపరి మహాదేవాపూర్ సమితి అధ్యక్షుడిగా ఎన్నికయ్యారని అన్నారు.1984 ఎన్నికలలో మొదటిసారి మంథని నుండి శాసనసభ్యులుగా పోటీ చేసి విజయం సాధించి, 3 సార్లు శాసనసభ్యునిగా ఎన్నికైనట్లు తెలిపారు.నాయకత్వ లక్షణాలు పుణికి పుచ్చుకున్న శ్రీపాదరావు ప్రజల మన్ననలు పొందారని అన్నారు. శాసనసభ స్పీకర్ గా అన్ని పార్టీల మద్దతుతో పదవిని అధిష్టించి ఆ పదవికి ఎంతో వన్నె తెచ్చారని ఆయన సేవలను కొనియాడినారు.స్పీకర్ గా విధులు నిర్వహిస్తూ, తన మంథని నియోజకవర్గ అభివృద్ధిని అన్ని రంగాలలో ముందు ఉంచారని పేర్కొన్నారు.1994లో ఓటమి పాలైనప్పటికీ ప్రజల మధ్యనే ఉంటూ ఎన్నో సేవలు అందించడం జరిగిందన్నారు.అధికారులు ఆ మహనీయుని గురించి క్రింది స్థాయి సిబ్బందికి కూడ తెలుపాలని కోరారు.ఈ కార్యక్రమంలో జడ్పి సీఈవో వివి అప్పారావు, డిఆర్డిఓ పిడి మధుసూదన్ రాజు, డిటిడిఓ శంకర్, డీఈఓ అశోక్, పరిశ్రమల శాఖ జిఎం సీతారాం, డిఎస్ఓ మోహన్ బాబు, టిఎన్జీవో జిల్లా కార్యదర్శి దున్న శ్యామ్, జిల్లా అధికారులు, వివిధ శాఖల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఆస్తిపన్నుదారులకు మున్సిపల్ శాఖ వారి శుభవార్త

ఆస్తిపన్నుదారులు సద్వినియోగపరుచుకోవాలి

దేవరకొండ మున్సిపల్ కమిషనర్ ఎస్ భాస్కర్ రెడ్డి

దేవరకొండ మర్చి 2 జనంసాక్షి:

దేవరకొండ పట్టణంలోని ఆస్తిపన్ను బకాయిదారులకు దేవరకొండ మున్సిపల్ కమిషనర్ ఎస్ భాస్కర్ రెడ్డి పలు సూచనలు తెలియజేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జీవో ఆర్ టీ నెంబర్ 101 మున్సిపల్ పరిపాలన ద్వారా గత నెల 27వ తేదీ ఉత్తర్వులు జారీ చేసిందని గుర్తు చేశారు. ఈ జీవో ద్వారా 2022-23 ఆర్థిక సంవత్సరం వరకు ఆస్తిపన్ను ఫైనాల్టీలో 90% వరకు తగ్గిస్తున్నది ఇట్టి ఉత్తర్వుల ద్వారా దాదాపు దేవరకొండ పట్టణంలో 1800 మందికి ఆస్తి పన్నుదారులకు లాభం చేకూరుతుందని తెలియజేశారు. దేవరకొండ పట్టణంలోని దాదాపు బకాయిలు దారులకు ఉన్న మొత్తం ఆస్తిపన్నుల్లో దాదాపు 20 శాతం నుండి 80 శాతం వరకు పెనాల్టీలు ఉన్నాయని తెలిపారు. కావున ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఇట్టి అవకాశాన్ని ఉపయోగించుకోకుంటే పెనాల్టీ మొత్తం ఏప్రిల్ ఒకటవ తేదీ రోజున మళ్ళీ ఆస్తిపన్నుల్లో జమ అవుతుందని తెలిపారు. ఇటువంటి బకాయిదారులు ఇంతకుముందు చెల్లించినట్లయితే వారికి కూడా రావాల్సిన 90% పెనాల్టీ రాయితీ రుసుము వచ్చే ఆర్థిక సంవత్సరంలో వారికి జత చేయబడుతుందని తెలియజేశారు.

మహాసభల జయప్రదాని కై రెడ్ షర్ట్ కవర్

ఖమ్మం ఆర్సి ,మార్చి 2 (జనంసాక్షి):
సిపిఐ(ఎంఎల్) మాస్ లైన్ ప్రజా పంథా యూనిటీ మహాసభల జయప్రదానికై అరుణోదయ కళాకారులు విద్యార్థి యువజన సంఘాల వాలంటీర్స్ ఖమ్మం నగరంలో రెడ్ కవాతు నిర్వహించారుతూ రెడ్ కావాలను పిసిసి ఎంఎల్ కార్యదర్శి సుభాషి దేవ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విప్లవోద్యమాన్ని మరింత ముందుకు తీసుకెళ్లడానికి ఈ యూనిటీ మహాసభలు ఉపయోగపడతాయని ఈ మహాసభల నుండి దేశంలో విప్లవద్యమాన్ని ఐక్యం చేయడం కోసం కృషిని కొనసాగిస్తామని. బిజెపి ఆర్ఎస్ఎస్ ఫాసిస్టు శక్తులను అడ్డుకునేందుకు బలమైన విప్లవోద్యమం అవసరమని ఆయన అన్నారు మహాసభలతో ఖమ్మం గడ్డ ఆతిథ్యం ఇవ్వటం ఎంతో ఆనందమని ఆయన అన్నారు. దేశంలో పెట్టుబడిదారీ సమాజం భారతదేశంలో అభివృద్ధి చెందుతున్న పెట్టుబడిదారీ సమాజంగా మారిందని అభివృద్ధి చెందుతున్న పెట్టుబడిదారీ సమాజంతో కార్మిక వర్గాన్ని ఆర్గనైజ్ చేసి నిర్మాణాత్మక పోరాటం చేసి వర్గ పోరాటాలు నిర్మించాల్సిన కర్తవ్యాన్ని కమ్యూనిస్టులు స్వీకరించాలని ఆయన అన్నారు దేశంలో జరుగుతున్న మార్పులకు అనుగుణంగా విప్లకరమైన మార్పులని కమ్యూనిస్టు పార్టీలు తీసుకోవాలని ఆయన సందర్భంగా సూచన చేశారు. ఆదివారం జరగనున్న బహిరంగ సభకు అన్ని వర్గాల ప్రజలు పాల్గొని పెద్ద ఎత్తున జయప్రదం చేయాలని కోరారు ఈ రెడ్ కవత్ సరిత క్లినిక్ ,బస్ డిపో, మయూరి సెంటర్, వైరా రోడ్ , మీదిగా గట్టయ్య సెంటర్ వరకు కొనసాగింది .ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి గోకినపల్లి వెంకటేశ్వర్లు రాయల చంద్రశేఖర్ పుల్లయ్య అశోక్ శిరోమణి అరుణోదయ రాష్ట్ర కార్యదర్శి కృష్ణ గడ్డం లక్ష్మయ్య అంజి ఝాన్సీ మంగతాయ్ కేఎస్ ప్రదీప్ రామకృష్ణ ఆజాద్ శోభ రాకేష్ ప్రేమ్ సింగ్ భరత్ మంద సురేష్ వెంకటేష్ యోగానందం తదితరులు పాల్గొన్నారు కళాకారులు డప్పు వాయిద్యాలతో మార్మోగించారు గిరిజన నృత్యాలు చేస్తూ కవాతుల పాల్గొన్నారు.

ఎంపీ వద్దిరాజుకు కేసీఆర్ ఆశీస్సులు.. కుటుంబ సమేతంగా కలిసిన రవిచంద్ర

రఘునాథపాలెం, మార్చ్ 2 (జనంసాక్షి)

రాజ్యసభ ఎంపీగా తనకు రెండోసారి అవకాశమిచ్చిన తెలంగాణ తొలి ముఖ్య మంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ను వద్దిరాజు రవిచంద్ర శనివారం కృతజ్ఞతాపూర్వకంగా కలిసారు. హైదరాబాద్ నందినగర్ లోని కేసీఆర్ నివాసంలో ఎంపీ రవిచంద్ర కుటుంబ సమేతంగా కలిసి, ఆయన ఆశీస్సులు అందుకున్నారు. తనను పెద్దల సభకు రెండోసారి ఎంపిక చేసినందుకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎంపీ రవిచంద్ర ను కేసీఆర్ భుజం తట్టి అభినందించారు. తెలంగాణ రాష్ట్రం నుంచి పార్లమెంట్ లో బీసీల గొంతుకగా నిలవాలని కేసీఆర్ రవిచంద్ర కు సూచించారు. కేసిఆర్ ను కలిసిన వారిలో.. సతీమణి విజయలక్ష్మి, కూతురు, అల్లుడు డాక్టర్ గంగుల గంగాభవాని, సందీప్, అన్న కొడుకు వద్దిరాజు నాగరాజు, మనవళ్లు సనవ్, సౌరవ్ లు ఉన్నారు.

ఇల్లందు ఏరియా బొగ్గు ఉత్పత్తి వివరాలు.. వెల్లడించిన జిఎం జాన్ ఆనంద్..

ఇల్లందు మార్చి 2 (జనంసాక్షి):

భద్రాద్రి కొత్తగూడెం జిల్ల ఇల్లందు ఏరియా జిఎం కార్యాలయంలో ఈ రోజు ఏర్పాటుచేసిన సమీక్షా సమావేశంలో ఫిబ్రవరి నెల బొగ్గు ఉత్పత్తి, ఉత్పాదకత వివరాలను ఏరియా జి.యం జాన్ ఆనంద్ తెలిపారు. ఫిబ్రవరి -2024 నెలకు నిర్దేశించిన బొగ్గు ఉత్పత్తి 5.17 లక్షల టన్నులకు గాను 4.51 లక్షల టన్నుల బొగ్గు తీసి మొత్తం 88 శాతం ఉత్పత్తి చేయడం జరిగిందన్నారు.అలాగే 1.74 లక్షల టన్నుల బొగ్గు రైల్వే మార్గం ద్వారా, 0.67 లక్షల టన్నులు రోడ్డు మార్గం ద్వారా మరియు ఆర్.సి.హెచ్.పి ద్వారా 1.33 లక్షల టన్నులు మొత్తం 3.74 లక్షల టన్నుల బొగ్గు బట్వాడా చేయడం జరిగింది.ఫిబ్రవరి నెలలో 47 రేకుల ద్వారా బొగ్గు రవాణా చేసామని తెలిపారు. రక్షణతో కూడిన బొగ్గు ఉత్పత్తికి కృషి చేసిన సంబంధిత అధికారులు, సూపర్వైజర్స్ మరియు ఉద్యోగులకు జి.యం ప్రత్యేక అభినందనలు తెలిపారు.

గృహ జ్యోతిని సద్వినియోగం చేసుకోవాలి : ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య

టేకులపల్లి, మార్చి 2 (జనంసాక్షి):

కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో ఆరు గ్యారంటీ పథకాల హామీ ప్రకారం పేదల కోసం ఒక్కొక్కటిగా అమలు పరుస్తూ గృహ జ్యోతిని అమలు పరచడం జరిగిందని, ఈ గృహజ్యోతి పథకాన్ని సద్వినియోగం చేసు కోవాలని ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య అన్నారు. శనివారం టేకుల్లపల్లి మండలం కుంటల్ల గ్రామ పంచాయతీలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన 6 గ్యారంటీ పథకాలలో భాగంగా గృహ జ్యోతి పథకంను లాంచ్నంగా ఎమ్మెల్యే చేతుల మీదుగా బిల్లు కొట్టి ప్రారంభించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలని, అర్హులైన ప్రతి పేదవానికి ఈ పథకాలు అందే విధంగా అధికారులు పటిష్టంగా అమలు పరచాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏడిఇ ప్రభార్ రావు, ఏఈలు హట్కర్ దేవా, బుజ్జి కన్నయ్య, సబ్ ఇంజనీర్ ప్రసాద్, లైన్మెన్లు లక్ష్మీనారాయణ, అబ్దుల్ ముదాఫిర్, జి పవన్, మీటర్ రీడర్లు రాము, శివాజీ, అనిల్ , రుక్మయ్య, స్థానిక మాజీ సర్పంచ్ మోకాళ్ళ రమాదేవి పోషాలు,కోరం ఉమా సురేం దర్, మండల నాయకులు ఇస్లావత్ రెడ్యా నాయక్, ఈది గణేష్, మధురెడ్డి, మూడు సంజయ్, హరి, సర్దార్, రవి, అర్జున్ రావు, పూర్ణచంద్రరావు , అంబాల మోహన్ , బుగ్గ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ఫ్రీ కరెంటును ప్రారంభించిన ఎమ్మెల్యే రామారావు పటేల్

భైంసా మార్చ్ 02 జనంసాక్షి :
నిర్మల్ జిల్లా,భైంసా పట్టణంలోని కిసాన్ గల్లిలో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన గృహ జ్యోతి పథకం కింద 200 యూనిట్ల ఉచిత కరెంట్ ను స్థానిక శాసనసభ్యులు పవార్ రామారావు పటేల్ ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.లబ్ధిదారులు 200 యూనిట్ల కంటే ఎక్కువగా విద్యుత్,ను ఉపయోగించినా అందులో నుంచి 200,యూనిట్లను తీసివేసి బిల్లులు తీసుకునేలా చర్యలు చేపట్టాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ గంగాధర్ ,స్థానిక కౌన్సిలర్ గాలి నర్సు బాయ్ రవి . అసెంబ్లీ కన్వీనర్ తాడి వార్ సాయినాథ్ , పట్టణ అధ్యక్షులు మల్లేష్ , అల్లెం దిలీప్ , గౌతం పింగ్లే , కోర్వ శ్రీకాంత్ , పట్టణ భాజాపా నాయకులు, కార్యకర్తలు, విద్యుత్ అధికారులు, ఉన్నారు.

ముస్లిం మైనారిటీల సమస్యలను పరిష్కరించాలని వినతి

సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే

ముస్లిం మైనారిటీ సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్ద పీట వేస్తుంది

దేవరకొండ శాసనసభ్యులు నేనావత్ బాలు నాయక్

దేవరకొండ మార్చి 2 జనంసాక్షి
దేవరకొండ పట్టణంలోని ముస్లిం మైనారిటీకి సంబంధించిన షాదీ ఖానా డెవలప్మెంట్ కోసం, కబరస్థాన్ స్థలం మరియూ వాటి ప్రహరి గోడ ఇతర సదుపాయాల కోసం, ఈద్గా కొరకు నిధులు కేటాయించాలని దేవరకొండ పట్టణంలోని ముస్లిం మైనారిటీ సోదరులు ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ కి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఇట్టి విషయాలపై ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి మాట్లాడుతూ దేవరకొండ నియోజకవర్గ ముస్లిం మైనారిటీల సంక్షేమం,అభివృద్ధి కోసం ఎల్లవేళలా తను అండగా ఉంటామని స్పష్టం చేశారు.ముస్లిం మైనారిటీ సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని, వారి అభివృద్ధికి బాటలు వేస్తుందని తెలిపారు. ముస్లిం మైనారిటీలకు ప్రభుత్వం ఎల్లవేళలా సహాయ సహకారాలు అందించడానికి సిద్ధంగా ఉందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో దేవరకొండ మున్సిపల్ వైస్ చైర్మన్ మొహమ్మద్ రహత్ అలీ, ముఫ్తి జావీద్ హుస్సేన్ ఖస్మి, ఈద్గా కాంప్లెక్స్ కమిటీ అధ్యక్షులు సయ్యద్ అజీముద్దీన్ , సిరాజ్ ఖాన్, పిఎసిఎస్ చైర్మన్ జాలే నరసింహారెడ్డి, ముస్లిం సోదరులు తదితరులు పాల్గొన్నారు.

వెంకటేశ్వర స్వామి దేవాలయాన్ని దర్శించుకున్న ఎమ్మెల్యే బాలు నాయక్

కొండమల్లేపల్లి మార్చి 2 జనంసాక్షి :
అధ్యాత్మికతతో మానసిక ప్రశాంతత చేకూరుతుందని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ అన్నారు శనివారం కొండమల్లేపల్లి మండల పరిధిలోని వర్ధమానిగూడెం గుంటిమడుగు గ్రామంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు భక్తులు ఎంతో పవిత్రంగా భావించే శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయాన్ని దర్శించుకోవడం చాలా అదృష్టంగా భావిస్తున్నానని అన్నారు ప్రతి ఒక్కరు దైవ భక్తిని కలిగి ఉండాలని అన్నారు తండా వాసులు వెంకటేశ్వర స్వామి ఆశీస్సులను ఎల్లప్పుడు కలిగి ఉండాలని అన్నారు అనంతరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే బాలునాయక్ ను శాలువాలతో ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ డాక్టర్ దూదిపాల వేణుధర్ రెడ్డి వైస్ ఎంపిపి కాసర్ల వెంకటేశ్వర్లు ఏవిరెడ్డి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఊట్కురి వేమన్ రెడ్డి మండల వర్కింగ్ ప్రెసిడెంట్ బొడ్డుపల్లి సైదులు మాజీ సర్పంచ్ లు రవినాయక్ లాలునాయక్ మధు నాయక్ పంది రుద్రమ్మశ్రీను మంగ్యనాయక్ కోట్ల జగదీష్ మాజీ ఎంపిటిసీ ఇస్లావత్ శంకర్ నాయక్ సత్తయ్య వీరయ్య కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

ప్రజాపాలన సేవ కేంద్రాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

జిల్లా కలెక్టర్ ఎస్. వెంకట్రావు

మునగాల, మార్చి 02 (జనంసాక్షి):
మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాల యంలో శనివారం ప్రారంభమైన ప్రజాపాలన సేవ కేంద్రాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూర్యాపేట జిల్లా కలెక్టర్ ఎస్. వెంకట్రావు మండల ప్రజలకు పిలుపునిచ్చారు. మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ప్రజా పాలన సంబంధించి గృహజ్యోతి, మహాలక్ష్మి పథకాలకు సంబంధించి దరఖాస్తులలో ఏవైనా లోపాలు ఉన్నా గాని, ప్రభుత్వ పథకాలలో ఏ పథకానికి సంబంధించి ఎవరైనా దరఖాస్తు చేయకపోతే, మళ్లీ కొత్తగా దరఖాస్తు కూడా చేసుకోవడానికి కూడా ప్రజాపాలన సేవ కేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ విషయంలో ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. అంతేకాకుండా ధరణి పోర్టల్ లో ఇటీవల ప్రభుత్వం చేసిన మార్పులకనుగుణంగా మండల తహసిల్దార్, ఎంపీడీవో, సిబ్బందికి తగిన సూచనలు ఇచ్చారు. మండలంలో ఇప్పటివరకు ధరణి పోర్టల్ ద్వారా ఎంత మంది సమస్యలు పరిష్కారమయ్యాయో, ఇంకా ఎంతమందికి పరిష్కారం కావాల్సి ఉన్నదో అనే విషయాలను తహసిల్దార్ ను అడిగి తెలుసుకున్నారు. ప్రజా పాలన సేవ కేంద్రం ద్వారా ఎప్పటికప్పుడు ప్రజల సమస్యలను గుర్తించి పరిష్కరించే విధంగా ప్రతి ఉద్యోగి బాధ్యతగా వ్యవహరించాలని మండల ప్రభుత్వ అధికారులను సూచించారు. ప్రజా పాలన కార్యక్రమానికి సంబంధించిన సందేహాలు ఉంటే నేరుగా ప్రజాపాలన సేవ కేంద్రాన్ని సంప్రదించి సమస్యను పరిష్కరించుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ ఆంజనేయులు, ఎంపీడీవో కె. రమేష్ దీన్ దయాళ్, మండల పరిషత్ పర్యవేక్షకురాలు డి. విజయలక్ష్మి, రెవెన్యూ ఇన్స్పెక్టర్ రాధారెడ్డి, కార్యాలయ సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

మహిళా రక్షణలో షి టీమ్స్ బృందాలు

అడుగడునా నిఘా కళ్లతో షీ టీం బృందాల పర్యవేక్షణ

జిల్లా యస్.పి చందనా దీప్తి

నల్గొండటౌన్, మార్చి 02(జనంసాక్షి):
నల్లగొండ షీ టీమ్ పోలీస్ బృందాలు జిల్లా వ్యాప్తంగా జన సమూహాలు ఎక్కువగా ఉండే ప్రాంతాలతో పాటు బస్టాండ్లు, రైల్వే స్టేషన్లు, కళాశాలలు, మార్కెట్లు, షాపింగ్ మాల్స్ ఇలా ప్రతి చోటా డేగ కళ్లతో పర్యవేక్షణ చేస్తూ లైంగిక వేధింపులు, ఈవ్ టీజింగ్ మొదలు ప్రతి అంశంలో మహిళలకు ధైర్యాన్ని కల్పిస్తూ నిరంతరం ముందుకు సాగుతూ ఉన్నాయి అని జిల్లా యస్.పి తెలిపారు. నల్లగొండ షీ టీమ్స్ బృందాలు రక్షణ కల్పించే విషయంలోనే కాక మహిళలు నేరుగా పోలీస్ స్టేషన్లకు రావాల్సిన అవసరం లేకుండా సాంకేతిక పరిజ్ఞానాన్ని పూర్తి స్థాయిలో వినియోగించుకుంటూ డయల్ 100 ద్వారా, పోలీస్ శాఖ విడుదల చేసిన క్యూ.ఆర్ కోడ్ స్కానింగ్ పద్ధతిలో, వాట్స్ అప్ లాంటి సామాజిక మాధ్యమాల ద్వారా పిర్యాదు చేసే అవకాశాన్ని మహిళలకు కల్పించి నిరంతరం షీ టీమ్స్ వారి వెన్నంటి నిలిచేలా ముందుకు సాగుతున్నాయనీ తెలిపారు.నల్లగొండ జిల్లా పరిధిలో పాఠశాలలు, కళాశాలల విద్యార్థినులకు, మహిళా ఉద్యోగులకు మరియు గ్రామాలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందనీ తెలిపారు. అదేవిధంగా జిల్లా ప్రజలు ఈ క్రింది సమాచారం తెలిస్తే సమాచారం అందిచగలరు. చైల్డ్ మారేజి ల గురించి సమాచారము తెలిసిన, గర్భస్థ శిశువులను అబార్షన్ చేయించుకోవడము చేస్తున్నారని తెలిసిన,చిన్న ఆడపిల్లలను అమ్ముకోవడము తెలిసిన లింగ నిర్ధారణ హాస్పిటల్ వాళ్ళు చేస్తున్నారని తెలిసిన,మైనర్ బాలికల మీద లైంగికంగా వేదింపులు జరుగుతున్నా, మహిళల పైన మీద లైంగిక వేదింపులు జరుగుతున్నా,ఎవరైనా గంజాయి మరియు మత్తుపదార్థాలు అలవాటు ఉండి మీ ఇంటిపక్కలలో మీ వీధిలో

మీకు ఇబ్బందులకి గురిచేస్తే లేదా గురిచేస్తారని అనుమానము ఉన్న ఈ క్రింది ఫోన్ నెంబర్లు కి సమాచారం అందించగలరు.జిల్లా ఎస్పీ, 8712670200, షీ టీమ్ నల్లగొండ %--%8712670235 , షీ టిమ్ మిర్యాలగూడ యస్ ఐ కోటేష్ నెంబర్ 8096004465. మీ యొక్క సమాచారం గోప్యంగా ఉంచబడుతుంది.సామాజిక మధ్యమాలైన ఫేస్ బుక్, ఇన్స్టాగ్రం లాంటి వాటిలో ఫ్రెండ్ రిక్వెస్ట్ పెట్టి వాటి ద్వారా పరిచయం పెంచుకోవడం, ఫోటోలు తీసుకొని మోసం చేస్తున్న కేసులు, వాట్సప్ ఫోటోలను స్క్రీన్ షాట్ తీసుకొని వాటిని మార్ఫింగ్ చేసి వాటినే ఆ అమ్మాయికి పంపి బ్లాక్ మెయిల్ చేస్తున్నారని, అందువల్ల మహిళలు, యువతులు, అమ్మాయిలు చాలా జ్రాగ్రత్తగా ఉండాలని, సామాజిక మాధ్యమాలలో ఫోటోలు షేర్ చేసేటప్పుడు ఆలోచించి పోస్టు చేయాలని అన్నారు. అదే విధంగా పోస్ట్ చేసే ఫోటోలు ప్రైవసీలో ఉండేలా చూసుకోవాలని, సామాజిక మాధ్యమాలలో తెలియని ఫోన్ కాల్స్ వస్తే వాటికి స్పందిచవద్దు అని పేర్కొన్నారు.

జనంసాక్షి
www.janamsakshi.org
ఆదివారం
03 మార్చి 2024
తెలంగాణ

ఖమ్మం మిర్చి మార్కెట్ యార్డ్ ఆధునీకరణకు అధికారులతో సమీక్ష

మిర్చి మార్కెట్ యార్డ్ పునఃనిర్మించుటకు (మోడ్రైనైజేషన్) కొరకు అధికారులతో చర్చించిన మంత్రి తుమ్మల నాగేశ్వర రావు

ఖమ్మంజిల్లా బ్యూరో, మార్చి2(జనంసాక్షి)
సచివాలయంలో మంత్రి తుమ్మల నాగేశ్వర రావు వ్యవసాయ, మార్కెటింగ్, సహకార మరియు జౌళిశాఖ మాత్యులు ఖమ్మం మిర్చి మార్కెట్ యార్డ్ పునఃనిర్మించుటకు (మోడ్రైనైజేషన్) కొరకు మార్కెటింగ్ శాఖ సంచాలకులు శ్రీ మతి జి.లక్ష్మీబాయి మరియు ఇతర అధికారులతో చర్చించడం జరిగినది. ఇట్టి విషయంలో ఖమ్మం మార్కెట్ యార్డ్ కి ప్రస్తుతం వస్తున్న మిర్చి బస్తాల రాబడి, కల్పించబడిన సదుపాయాలు మరియు భవిష్యత్తులో రోజు వారీ గరిష్టం వచ్చే మిర్చి బస్తాల అంచనా, కల్పించాల్సిన సదుపాయాలు, ఆధునీకరణ గురించి అడిగి తెలుసుకున్నారు. మార్కెటింగ్ సంచాలకులు పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా పై విషయాలను తెలియజేస్తూ అంచనా వ్యయం గురించి కూలంకశంగా వివరించడం జరిగినది. ప్రస్తుతము ప్రతి రోజు దాదాపుగా 70 నుంచి 80 వేల బస్తాల మిర్చి రాబడి మార్కెట్ యార్డ్ కి అమ్మకానికి వస్తుంది. జాతీయంగా మరియు అంతర్జాతీయంగా వివిధ రకాలుగా మిర్చి వాడకం పెరగనున్నడం చేత భవిష్యత్తు కాలంలో మిర్చి పంట విస్తీర్ణం గణనీయంగా

పెరిగే అవకాశం ఉంది. కావున దాదాపు 2 లక్షల బస్తాలు వరకు కూడా కొనుగోలు అమ్మకాలు సజావుగా ఎటువంటి ఆటంకం లేకుండ వసతులు కల్పించే విధంగా మార్కెట్ ని ఆధునికరించాలని తెలియజేయడం జరిగింది.అన్నీ విషయాలు చర్చించిన పిదప ప్రస్తుతం ఉన్న మార్కెట్ యార్డ్ ని పూర్తి స్థాయిలో ఆధునిక హంగులతో రైతులు, వ్యాపారస్తులు, ఎగుమతిదారులు మరియు ఇతర మార్కెట్ వినియోగదారుల అవసరాలు తీర్చే విధంగా 16.80 ఎకరాల విస్తీర్ణంతో పునః నిర్మించడానికి నిర్ణయించడం జరిగినది. ఇట్టి పునః నిర్మాణానికి దాదాపు రూపాయలు 102.00 కోట్లు ఖర్చు కాగలదని ఇంజనీరింగ్ విభాగం ప్రాథమికంగా అంచనా వేయడం జరిగింది. ఇట్టి పనిని ప్రస్తుత మిర్చి మార్కెటింగ్ సీజన్ ముగిసేలోపే అనగా మే మొదటి వారంలోగా డిజైన్ లు తయారుచేసి టెండర్ ప్రక్రియ పూర్తి చేసి పని మొదలు పెట్టాల్సిందిగా గౌరవ మంత్రి వర్యులు ఆదేశించారు. మార్కెట్ కమిటీ ఆర్థిక స్థితిగతులను పరిగాణలోనికి తీసుకొని పునఃనిర్మాణ పనులు అన్నీ ఒకేసారి కాకుండా దశల వారీగా పని పూర్తి చేయుటకు కాలపరిదితో కూడిన రోడ్ మ్యాప్ వేసుకోవాల్సిందిగా సూచించారు.

అధికారుల తీరుపట్ల అసహనాన్ని వ్యక్తం చేసిన మంత్రి తుమ్మల నాగేశ్వర రావు

ఖమ్మం బ్యూరో,మార్చ్2 (జనంసాక్షి):
రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, జౌళి శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వర రావు , ఖమ్మం వ్యవసాయ మార్కెట్ కమిటీలో జరిగిన రైతుల ధర్నా గురించి తెలుసుకొని సచివాలయంలో మార్కెటింగ్ డైరెక్టర్ తో సమీక్ష నిర్వహించి అధికారుల తీరుపట్ల అసహనాన్ని వ్యక్తం చేసారు. ఈ సందర్భంగా మంత్రి, ఖమ్మం మిర్చి మార్కెట్ లో జరిగిన ధర్నా గురించి ఆరా తీసారు. దీనికి మార్కెటింగ్ డైరెక్టర్, సుమారు 50 వేల బస్తాలు ఖమ్మం మార్కెట్ కి రావడం జరిగిందని తెలిపారు. వాటిలో 4 నుంచి 5 శాతం రైతులు తెచ్చిన పంటకి, తేమ, నాణ్యతా ప్రమాణాలు తక్కువ ఉన్న మిర్చికి ధర తక్కువ రావడంతో కొంతమంది రైతులు ఆందోళన చెంది ధర్నా చేయడం జరిగిందని మంత్రికి విన్నవించారు. మార్కెటింగ్ అధికారులు, జిల్లా అధికారులు, పోలీస్ సిబ్బంది సమక్షంలో రైతులతో ధర విషయం గురించి చర్చించి, మార్కెట్ కార్యకలాపాలు యధావిధిగా కొనసాగించడం జరిగిందని తెలియజేసారు. దీనికి మంత్రివర్యులు ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని, రైతులకు మార్కెట్లలో ఎటువంటి అసౌకర్యం కలగకుండా చూడాలని, అలాగే రైతులకు తగు అవగాహన కల్పించాలని, రైతులకు కావలసిన వసతులు కల్పించాలని, రైతులు తెచ్చే పంటలకు సరైన గిట్టు బాటు ధర వచ్చేటట్లు చూడాలని ఆదేశించారు. శుక్రవారం జరిగిన ధర్నాతో, ఇటువంటి సంఘటనల వల్ల మార్కెట్లలో గందరగోళ వాతావరణం వచ్చే అవకాశాలు ఉన్నాయని, ఇందుకు మార్కెటింగ్ శాఖ అధికారులు, జిల్లా అధికారులు సమన్వయంతో పనిచేసుకుంటూ ఎక్కువ మోతాదులో వచ్చే రైతుల పంటలను అంచనా వేసుకొని ముందు జాగ్రత్తలు తీసుకోవాలని, దీనికి సంబందించి వెంటనే తగు చర్యలు తీసుకోవాలని మార్కెటింగ్ డైరెక్టర్ ని మంత్రి ఆదేశించారు.

ఇంటర్ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలి

జిల్లా కలెక్టర్ వెంకట్రావు

సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):
విద్యార్థులు ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాసేలా అన్ని కేంద్రాల్లో మెరుగైన వసతులు కల్పించాలని జిల్లా కలెక్టర్ ఎస్.వెంకట్రావు సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం జిల్లా కేంద్రంలోని మారం కేతన్ రెడ్డి జూనియర్ కళాశాలలో ఇంటర్ పరీక్ష కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని అన్ని కేంద్రాల్లో పరీక్షల నిర్వహణ ప్రశాంత వాతావరణంలో జరగాలని అన్నారు.విద్యార్థులు పరీక్షా కేంద్రాలకు ముందుగా చేరుకోవాలని అన్నారు. పరిసర ప్రాంతాలలో జీరాక్స్ కేంద్రాలను మూసి వేయాలని, అలాగే పరీక్ష కేంద్రాలలో సెల్ ఫోన్లకు అనుమతి లేదని స్పష్టం చేశారు.

ట్రాఫిక్ సమస్యల పరిష్కారానికి విస్తృత స్థాయిలో చర్యలు

పోలీస్ కమిషనర్ సునీల్ దత్

ఖమ్మంటౌన్, మార్చ్ 2 (జనంసాక్షి):
నగర పరిధిలో ట్రాఫిక్ సమస్యల పరిష్కారానికి విస్తృత స్థాయిలో చర్యలు చేపట్టాల్సిన అవసరముందని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అన్నారు. నగరంలో ట్రాఫిక్ పరిస్థితిపై పోలీస్ కమిషనర్ శుక్రవారం తన కార్యాలయంలో సమీక్ష నిర్వహించారు.

ట్రాఫిక్ పరిస్థితులను వివరిస్తూ.. ట్రాఫిక్ అధికారులు పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా పోలీస్ కమిషనర్ కి వివరించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ. ట్రాఫిక్ ఇబ్బందుల పరిష్కారానికి, ట్రాఫిక్ క్రమబద్ధీకరణకు చేపట్టాల్సిన చర్యలపై ట్రాఫిక్ అధికారులకు పోలీస్ కమిషనర్ దిశానిర్దేశం చేశారు. దీర్ఘకాలిక చర్యలకు ఉపక్రమిస్తే వాహనదారులకు కొంతమేర ఊరట కలుగుతుందని,ఆ దిశగా అధికారులు దృష్టిని కేంద్రీకరించాలని సూచించారు. ట్రాఫిక్ సమస్య తీవ్రంగా వున్న ప్రాంతాలలో విజిబుల్ పోలీసింగ్‌ను సమర్థవంతంగా అమలు చేయటంతో పాటు వాహనదారులకు ఇబ్బందిగా మారిన ఫుట్‌పాత్‌ల ఆక్రమణలపై ట్రాఫిక్ పోలీసులు ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. సమావేశంలో వచ్చిన వేర్వేరు ప్రతిపాదనలు వెంటనే అమల్లోకి తీసుకురావాలని ఆయన అధికారులకు సూచించారు.కార్యక్రమంలో ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాసుల, సిఐ మోహన్ బాబు, ఎస్సై రవి పాల్గొన్నారు.

పల్స్ పోలియోకు ఏర్పాట్లు పూర్తి..

మధిర మార్చి 2 (జనంసాక్షి)
ఈ నెల మూడో తేదీ జరగబోయే జాతీయ టీకా దినోత్సవం సందర్భంగా అప్పుడే పుట్టిన శిశువు నుంచి ఐదు సంవత్సరాలలోపు పిల్లలందరికీ (0–5) పల్స్ పోలియో చుక్కలు వేయుటకు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు వైద్యాధికారులు డాక్టర్ వీరబాబు పృథ్వీలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యంగా ప్రజలకు అందుబాటు లో పల్స్ పోలియో బూత్స్ ఏర్పాటు చేసినట్లు

తెలిపారు.మొత్తంగా మధిర మండలంలో మాటూరుపేట, దెందుకూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలో అన్ని గ్రామాలలో, మధిరలో మొత్తం 46 పల్స్ పోలియో బూత్స్, ఎస్టిమేటెడ్ చిల్డ్రన్ 3882, ట్రాన్సిట్ బూత్స్ 3, మొబైల్ బూత్స్ 2, మొత్తం నాలుగు రూట్స్ గా విభజించి నలుగురు రూట్ ఆఫీసర్స్ ద్వారా ఈ పల్స్ పోలియో కార్యక్రమం పూర్తి చేయడం జరుగుతుందని, పల్స్ పోలియో బూత్ ఉదయం ఏడు గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు పనిచేస్తుందని, ప్రజలంతా సహకరించి ఈ పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వైద్య అధికారులు డాక్టర్ హెచ్ వీరబాబు, డాక్టర్ పృద్వి తెలియపరిచారు.

నేటి పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్

ఖమ్మం బ్యూరో, మార్చి 2 (జనంసాక్షి) :
నేటి పల్స్ పోలియో కార్యక్ర మాన్ని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. శనివారం నూతన కలెక్టరేట్ లోని కలెక్టర్ చాంబర్ లో పల్స్ పోలియో కు సంబంధించి పోస్టర్ ను కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అప్పుడే పుట్టిన బిడ్డ నుంచి ఐదేళ్ల లోపు పిల్లలకు పోలియో చుక్కలు ఖచ్చితంగా వేయించాలని అన్నారు. నేడు (మార్చి 3, ఆదివారం) జిల్లా వ్యాప్తంగా పోలియో చుక్కల కార్యక్రమాన్ని చేపట్టామన్నారు. 4, 5 తేదీల్లో కూడా మాపప్ కార్యక్రమం చేపట్టనున్నట్లు ఆయన తెలిపారు. జిల్లాలో 1,30,747 మంది ఐదేళ్లలోపు పిల్లలను గుర్తించినట్లు, వారందరికీ చుక్కలు వేసేందుకు ఏర్పాటు చేశామన్నారు. 950 పోలియో బూత్‌లు, రైల్వే, బస్ స్టేషన్ల వద్ద 30 బూత్‌లు ఏర్పాటు చేశామని అన్నారు. 30 మొబైల్ బృందాలు, 3800 మంది సిబ్బంది, 95 మంది సూపర్‌వైజర్లలతో పల్స్ పోలియోకు ఏర్పాట్లు చేసినట్లు ఆయన అన్నారు. వంద శాతం 0–5 పిల్లలకు పల్స్ పోలియో చుక్కలు అందేలా పక్కా కార్యాచరణ చేసినట్లు కలెక్టర్ అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి డా. సుబ్బారావు, జిల్లా ఇమ్యునైజేషన్ అధికారిణి డా. ప్రమీల, జిల్లా పౌరసంబంధాల అధికారి ఎం.ఏ. గౌస్, డెమోలు కాశీనాథ్, సాంబశివరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

సమగ్ర భూసర్వే జరిపి, ప్రభుత్వ భూములను పేదలకు పంచాలి..

ఖమ్మం అర్బన్, మార్చ్ 2 (జనంసాక్షి)
రాష్ట్రంలో లక్షలాది ఎకరాలు ప్రభుత్వ భూములు బంజర్లు పోడు బంజర్లు భూములు ఉన్నాయి ఈ భూములను పేదలకు పంచితే సాగు చేసుకుని వ్యవసాయరంగాన్ని అభివృద్ధి చేస్తూ వారి జీవన ఆర్థిక విధానం మరింత మెరుగుపడుతుందని వ్యవసాయ రంగ అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం సబ్సిడీలను పెంచాలని అమెరికా లాంటి దేశంలో వ్యవసాయ పై కేవలం మూడు శాతం ఆధారపడి ఉన్నది 90 శాతం సబ్సిడీ ఇస్తున్నారు కానీ భారతదేశంలో 60% వ్యవసాయ రంగంపై ఆధారపడ్డ కేవలం రెండు శాతం మాత్రమే సబ్సిడీ కేంద్ర బడ్జెట్ ఇస్తున్నారు దీని కారణంగా వ్యవసాయ రంగం క్షీణిస్తుంది మరోవైపు పేదలు భూలేని వారు అధిక శాతం దేశంలో ఉన్నారు వారికి భూమి పంచాలి వ్యవసాయ కూలీల కూలి పెంచాలి ప్రజల పోరాటాల వల్ల 1955 నుండి 2013 వరకు భూ పంపిణీ కొంతమేరకు జరిగింది తర్వాత పాలకులు చట్టాలు విరుద్ధంగా భూములు 25 నుండి 30% వరకు తిరిగి భూస్వాములు చేతుల్లోకి వెళ్ళింది మరల భూ పోరాటాలు చేసిన ఫలితంగా ఆరు విడుదలగా 2005 నుంచి 2012 వరకు 7 లక్షల ఎకరాల వరకు భూమిని పంపిణీ చేశారు 2014లో అధికారంలో వచ్చిన టిఆర్ఎస్ ప్రభుత్వం ఎకరం భూమిని కూడా పంచలేదు ఇప్పుడు వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం సమగ్ర సర్వే నిర్వహించి రాష్ట్రంలో మిగులు భూములను పోడు భూములను బంజర భూములను పేదలకు పంపిణీ చేయాలని ఇల్లు లేని నిరుపేదలకు ఇల్లు నిర్మించి ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వం ఐదు లక్షల రూపాయలు

కేంద్రప్రభుత్వం 10 లక్షల రూపాయలను ఇంటి నిర్మాణానికి ఇవ్వాలని వ్యవసాయ కార్మిక సంఘం అఖిల భారత కార్యదర్శి బి వెంకట్ ప్రభుత్వాలకు విజ్ఞప్తి చేశారు ఈరోజు వ్యవసాయ కార్మిక సంఘం రైతు సంఘం సిఐటియు మహిళా సంఘం డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో ఖమ్మం సుందరయ్య భవనంలో భూ సదస్సు వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి పొన్నం వెంకటేశ్వరరావు అధ్యక్షతన జరిగింది ఈ సదస్సులో వెంకట్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం భూ సర్వే నిర్వహించి ప్రభుత్వ భూములు పేదలకు పంచాలని భూమిలేని నిరుపేదలకు సాగుకు ఇంటి స్థలాలకు అర్హులైన వారందరికీ ఇవ్వాలని ఇళ్ల నిర్మాణానికి ప్రభుత్వం వెంటనే చర్య చేపట్టాలని ప్రభుత్వ స్థలాల్లో గుడిసెలు వేసుకున్న వారందరికీ పట్టాలు ఇవ్వాలని ఇండ్ల నిర్మాణానికి నిధులు ఇవ్వాలని సాగుభూములు పోరాడుతున్న పేదలకు పట్టా పాస్ పుస్తకాలు ఇవ్వాలని భోజనాలు పెట్టిన కేసులను ఎత్తివేయాలని భూతత్వంలో ఉన్న లొసుగులను సవరించాలని పోడు భూములకు పట్టాలు ఇవ్వాలని ప్రభుత్వానికి తెలియజేశారు.. ఇంకా ఈ సదస్సులో %AIAWU.AIKS.CITU.DYFI% ప్రజా సంఘాల పోరాట వేదిక నాయకులు బుర్రి ప్రసాద్. బొంతు రాంబాబు. కళ్యాణ వెంకటేశ్వరరావు. ఎం సుబ్బారావు. మాచర్ల భారతి. బండి పద్మ. ఎస్ కే బషీరుద్దీన్. మెరుగు సత్యనారాయణ. తుమ్మ విష్ణువర్ధన్. మాదినేని రమేష్. మంద ప్రభాకర్. యర్రా శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

రెండు ఆపరేషన్లు ఒకేసారి నిర్వహించిన వైద్యులు డా.కోట రాంబాబు..

మధిర , మార్చి 2.(జనంసాక్షి)
మధిర లోని స్థానిక కెవిఆర్ హాస్పిటల్ నందు లాపరోస్కోపి పద్ధతి ద్వారా ఒకేసారి రెండు ఆపరేషన్ లు నిర్వహించినట్లు వైద్యులు డా.కోట రాంబాబు తెలిపారు. లాపరోస్కోపి అనగా శరీరం మీద కోత లేకుండా ఒక కుట్టు పడే అంత చిన్న రంధ్రాల ద్వారా ఆపరేషన్ చేయడం అని, పెద్ద పట్టణాలకే పరిమితమైన ఈ విధానం మధిర లో కూడా చాలా కాలం నుండి చేస్తున్నాము అని తెలిపారు. ఈ నూతన విధానం ద్వారా ఒక ఆపరేషన్ చేయడం మాత్రమే జరుగుతుంది కానీ %ఖఎ=% హాస్పిటల్ లో రెండు పెద్ద ఆపరేషన్లు ఒకేసారి నిర్వహించి వివిధ రకాల (గాల్ బ్లాడర్ లో రాళ్లు మరియు గర్భ సంచి కి గడ్డలు) జబ్బులతో ఇబ్బంది పడుతున్న స్త్రీ కి ఉపశమనం కలిగించడం జరిగింది. ఈ ఆపరేషన్ కోత ద్వారా చేయాలి అంటే చాతి భాగం నుంచి పొట్ట క్రింద భాగం వరకు పెద్దగా కట్ చేయవలసి వచ్చేది అలాంటిది కేవలం చిన్న చిన్న రంధ్రాల ద్వారా ఆపరేషన్ చేయడం వలన పైకి అసలు ఆపరేషన్ జరిగిందా లేదా అనేది కూడా కనిపించదు అని తెలిపారు. దాదాపు 3 గంటలు ఈ ఆపరేషన్‌కి పట్టింది అని విజయవంతంగా గాల్ బ్లాడర్ లో ఉన్న రాళ్ళను మరియు గడ్డలు వున్న గర్భ సంచిని తొలగించడం జరిగింది అని తెలిపారు. ఈ సదావకాశాన్ని మధిర పరిసర ప్రజానీకం వుపయోగించుకోవాలని కోరారు.ఆపరేషన్ విజయవంతంగా నిర్వహించిన వైద్యులు డా కోట రాంబాబు ను మరియు KVR హాస్పిటల్ వైద్య బృందాన్ని రోగి బంధువులు అభినందించారు.

ఆడపిల్లల పట్ల వివక్షత ఉండకూడదు

- మహిళలు ఎలాంటి నిర్ణయమైనా స్వతంత్రంగా తీసుకునే స్థాయికి ఎదగాలి..
- పాలనలో దూసుకుపోతున్న మహిళ అధికారులు..
- ప్రముఖ సైకాలజిస్ట్ ఫిజియోథెరపీ డాక్టర్ జబీన్ ఫాతిమా..

దేవరకొండ మార్చి 2 జనంసాక్షి:
మహిళలు మనోధైర్యం కోల్పో వద్దని,దేనికైనా ఎదుర్కొనే విధంగా మానసికంగా తయారై ఉండాలని,చిన్నచిన్న విషయాలకు మానసికంగా ఇబ్బంది పడకూడదని, మానసిక ధైర్యం ఉంటే ఏదైనా సాధించవచ్చు అని ప్రముఖ సైకాలజిస్ట్ ఫిజియోథెరపీ డాక్టర్ జాబీన్ ఫాతిమా తెలిపారు. శనివారం బైట్ కంప్యూటర్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఆల్ఫా అవేర్నెస్ కౌన్సిలింగ్ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొని ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆడపిల్లల పట్ల వివక్షత ఉండకూడదని, తల్లిదండ్రులు ఆడ,మగ అని తేడా లేకుండా చిన్నప్పటి నుంచి సమానంగా పెంచాలని, సామాజిక మార్పు ఇంటి నుండే రావాలని, బాలికలు చదువుకుంటే సమాజం అభివృద్ధి చెందుతుందని, నేటి సమాజంలో మహిళలు అన్ని రంగాల్లో పురుషులతో సమానంగా రాణిస్తున్నారని తెలిపారు. మహిళలు ఎలాంటి నిర్ణయమైనా స్వతంత్రంగా తీసుకునే స్థాయికి ఎదగాల్సిన

అవసరం ఎంతైనా ఉందని, అన్నారు. అక్షరాస్యత పెరిగిన రోజు నిజమైన అభివృద్ధి కనిపిస్తుందని ప్రస్తుతం మహిళలు అన్ని రంగాలలో రాణిస్తున్నారని తెలిపారు.శక్తి యుక్తుల్లో నారీమణులు విజయభేరీ మోగి స్తున్నారని, ఒకప్పుడు మగవాళ్ళు చేయదగ్గ పనులు ఈనాడు ఆడవాళ్లు కూడా చేస్తున్నారని, నేడు మహిళలు విద్యా,వైద్య, సామాజిక, సాహిత్య, సాంకేతిక, పారిశ్రామిక,పాత్రికేయుల,రాజకీయ రంగాలలో సమర్థవంతంగా తమ విధులు నిర్వహిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో బైట్ కంప్యూటర్స్ అధ్యక్షులు మొహమ్మద్ మహేమూద్ శిక్షణ కేంద్ర సిబ్బంది బీబీ ఫాతిమా,నాహీద్, శీస్ర్, అయేషా, తదితరులు పాల్గొన్నారు.

జర్నలిజంలో బంగారు పతకం సాధించడం అభినందనీయం

టీయూడబ్ల్యూజె ఐజెయు ఆధ్వర్యంలో డాక్టర్ బంటు కృష్ణకు ఘన సన్మానం

సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):
టీయూడబ్ల్యూజె ఐజెయు సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి, ఉత్తమ జర్నలిస్టు అవార్డు గ్రహీత డాక్టర్ బంటు కృష్ణ ఇటీవల పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం నుంచి జర్నలిజంలో పీహెచ్డీ పూర్తైన సందర్భంగా రాష్ట్ర గవర్నర్ తమిళసై సౌందర్య రాజన్ చేతుల మీదుగా బంగారు పతకాన్ని అందుకోవడం అభినందనీయమని టియుడబ్ల్యూజె ఐజెయు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చలసాని శ్రీనివాసరావు అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని పబ్లిక్ క్లబ్ ఆడిటోరియంలో టియుడబ్ల్యూజె ఐజెయు, సూర్యాపేట జిల్లా శాఖ ఆధ్వర్యంలో డాక్టర్ బంటు కృష్ణను ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా చలసాని శ్రీనివాసరావు మాట్లాడుతూ ఆర్థికంగా ఎన్నో ఒడిదొడుకులు ఎదుర్కొని పట్టు వదలని విక్రమార్కుడిలా, సీనియర్ జర్నలిస్టుగా మూడు దశాబ్దాలుగా పైగా జర్నలిజం రంగంలో రాణిస్తూ డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ పూర్తి చేయడం ఎంతో గర్వకారణమని తెలిపారు.జర్నలిజాన్నే ఒక వృత్తిగా భావిస్తూ అనేక కథనాలు రాస్తూ సమాజాన్ని జాగృతం చేయడంలో ఎంతో అభినందనీయమని అన్నారు.ఇటీవల జర్నలిస్టుల సమస్యల గురించి సీఎం రేవంత్

రెడ్డి, ప్రెస్ అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి జర్నలిస్టుల సమస్యలను ప్రస్తావిస్తూ జర్నలిస్టులకు ఇళ్ల స్థలాల సమస్య కూడా పరిష్కారం అవుతుందని పేర్కొన్న సంగతి గుర్తు చేశారు. తోటి సహచర జర్నలిస్టులకు బంటు కృష్ణ ఆదర్శప్రాయులని అభిప్రాయపడ్డారు.ఈ కార్యక్రమం లో టీయూడబ్ల్యూజె ఐజెయు నాయకులు,రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు, సీనియర్ జర్నలిస్టు మిక్కిలినేని శ్రీనివాసరావు, ఎలక్ట్రాన్ మీడియా జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బత్తుల మల్లికార్జున్, రెబ్బ విజయ్ కుమార్, టిఎస్ జెఏ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు కందుకూరి యాదగిరి, టియుడబ్ల్యూజె ఐజెయు సీనియర్ జర్నలిస్టులు సుంకరబోయిన వెంకటయ్య, కొండా శ్రీనివాసరావు, ఏబిఎన్ మల్లేష్,కందుల నాగరాజు, ఉయ్యాల నర్సయ్య, గోపనబోయిన రవి, కొండ్లె కృష్ణయ్య, వాసా చంద్ర శేఖర్, అమ్మనాయక్, రవి, రమేష్, వేల్పుల ప్రవీణ్, రామచంద్ర రాజు, జహీర్, బాలు, ప్రభాకర్, శంకర్, అనీల్, శంకర్, లక్ష్మణ్, సుమన్, రాము,తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా తనను సన్మానించిన అందరికీ బంటు కృష్ణ కృతజ్ఞతలు తెలిపారు.తదుపరి మోతె మండల విలేకరులు పల్లెల లక్ష్మణ్ ఆధ్వర్యంలో డాక్టర్ బంటు కృష్ణను సన్మానించారు.



అలా కుదరదు

ఏఐ కంపెనీలకు కేంద్ర ప్రభుత్వ ఆదేశాలు

ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ప్లాట్‌ఫారమ్‌లు భారత్‌లో తమ ఉత్పత్తులను ఎలా పడితే అలా భారత్ మార్కెట్‌లోకి తీసుకురావడం కుదరదు. భారత్‌లో ఏఐ ఉత్పత్తులు ప్రారంభించే ముందు ప్రభుత్వ ఆమోదం పొందటం తప్పనిసరి. ఈ మేరకు కేంద్ర ఎలక్ట్రానిక్స్, టెక్నాలజీ శాఖ మంత్రి రాజీవ్ చంద్రశేఖర్ తెలిపారు.

"తమ ఏఐ మోడల్స్‌ను ల్యాబ్ నుండి నేరుగా మార్కెట్‌కి తీసుకెళ్లడంలో మరింత క్రమశిక్షణతో ఉండటానికి ఇది సహాయపడుతుంది. డిస్‌క్లెయిమర్లు, కాపలా వ్యవస్థ ఉండాల్సిందే. తద్వారా వినియోగదారుకు ఏది నమ్మదగనిదో తెలుస్తుంది" అని మంత్రి అన్నారు. ప్రభుత్వ ఆదేశాలు తక్షణమే అమలయ్యేలా చూడాలని, దీనికి సంబంధించిన తీసుకున్న చర్యలు, ప్రస్తుత స్థితిపై 15 రోజుల్లోగా నివేదికను మంత్రిత్వ శాఖకు సమర్పించాలని సంబంధిత అధికారులను ప్రభుత్వం ఆదేశించింది. కాగా ఈ ఆదేశాలు ఫిబ్రవరి 29న జారీ అయినట్లు మనీకంట్రోల్ నివేదిక తెలిపింది. ఏదైనా తప్పుడు సమాచారం లేదా డీప్‌ఫేక్ సృష్టికర్తను గుర్తించడానికి ఏఐ రూపొందించిన కంటెంట్‌ను శాశ్వత ప్రత్యేకమైన మెటాడేటా లేదా ఐడెంటిఫైయర్‌తో లేబుల్ చేయాలని ప్రభుత్వం సూచించింది. ఎర్రర్‌కు గురయ్యే మోడల్‌ను అమలు చేయాలనుకుంటే, దానిని టెస్టింగ్‌లో ఉన్నట్లు లేబుల్ చేయాలి. ప్రభుత్వ అనుమతి తీసుకోవాలి. ఇది ఎర్రర్-ప్రోన్ ప్లాట్‌ఫారమ్ అని పేర్కొంటూ యూజర్ నిర్ధారణ, సమ్మతిని స్పష్టంగా తీసుకోవాలని మంత్రి వివరించారు.

దేశంలో1,000 అమృత్ భారత్ రైళ్ల తయారు: అశ్విని వైష్ణవ్

రాబోయే సంవత్సరాల్లో భారత్ కనీసం 1,000 కొత్త తరం అమృత్ భారత్ రైళ్లను తయారు చేస్తుందని, అలాగే, గంటకు 250 కి.మీ వేగంతో నడిచే రైళ్లను తయారు చేయడానికి పనులు జరుగుతున్నట్లు రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ అన్నారు. ప్రముఖ మీడియాతో మాట్లాడిన ఆయన వందే భారత్ రైళ్ల ఎగుమతి పనులు మొదలయ్యాయి, వచ్చే ఐదేళ్లలో మొదటి రైలును ఎగుమతి చేస్తామని తెలిపారు. నరేంద్ర మోదీ ప్రభుత్వం హయాంలో గత 10 ఏళ్లలో రైల్వేలు కీలక పురోగతిని సాధించాయి. ప్రపంచంలోనే అత్యంత ఎత్తైన రైల్వే వంతెన, కోల్‌కతా మెట్రో కోసం మొదటి అండర్ రివర్ వాటర్ టన్నెల్ వంటి గణనీయమైన పురోగతులు ఉన్నాయి. ముంబై- థానే మధ్య దేశంలోనే మొట్టమొదటి సముద్రగర్భ సొరంగం నిర్మాణం ప్రారంభంపై మంత్రి మాట్లాడుతూ, ప్రపంచంలోని ఐదు దేశాలు మాత్రమే ఇటువంటి సాంకేతికతలను కలిగి ఉన్నాయని చెప్పారు. అలాగే, ప్రతి సంవత్సరం దాదాపు 700 కోట్ల మందిని వారి గమ్యస్థానాలకు చేరుస్తున్నాము. ప్రతిరోజు 2.5 కోట్ల మందిని తీసుకువెళ్తున్నాము. ఒక వ్యక్తిని తీసుకెళ్లడానికి రూ.100 ఖర్చు అయితే మేము మాత్రం రూ.45 వసూలు చేస్తున్నాము. కాబట్టి మేము ప్రయాణించే ప్రతి వ్యక్తికి 55 శాతం తగ్గింపు ఇస్తున్నామని వైష్ణవ్ అన్నారు. రైల్వే మొత్తం వార్షిక వ్యయాల గురించిన మాట్లాడిన ఆయన, రైల్వే ఉద్యోగుల జీతాలకు రూ.97,000 కోట్లు, పెన్షన్‌లకు రూ.55,000 కోట్లు, ఇంధన బిల్లులకు రూ.40,000 కోట్లు, లీజు-వడ్డీ చెల్లింపులకు రూ.32,000 కోట్లు, ఇతర నిర్వహణకు రూ.12,000 కోట్లు మొత్తంగా అన్నీ కలిపి దాదాపు రూ. 2.40 లక్షల కోట్లను రైల్వేలకు ఖర్చు చేస్తున్నామని ఆయన పేర్కొన్నారు. ఈ రోజు, రైల్వే స్టేషన్లు 10 సంవత్సరాల క్రితం కంటే అధునాతనంగా ఉన్నాయి. స్టేషన్లు, రైళ్లు శుభ్రంగా ఉన్నాయి. అలాగే, ప్రతి రైలులో బయో-టాయిలెట్ ఉంది, ప్రయాణికుల భద్రతపై రూ. 1.27 లక్షల కోట్ల కంటే ఎక్కువ పెట్టుబడి పెట్టినట్లు ఈ సందర్భంగా అశ్విని వైష్ణవ్ తెలిపారు.

సకాలంలో సిబ్బంది వేతనాలు

చెల్లించలేం.. బైజూ రవీంద్రన్

ఆర్థిక సమస్యలతో సతమతం అవుతున్న ప్రముఖ ఎడ్‌టెక్ స్టార్టప్ కంపెనీ 'బైజూ'స్ కంపెనీకి మరో కష్టమొచ్చింది. సిబ్బందికి సకాలంలో వేతనాలు చెల్లించలేక పోతున్నానని బైజూ'స్ సీఈఓ బైజూ రవీంద్రన్ తెలిపారు. ఇన్వెస్టర్లు తమ ప్రయోజనాల కోసం నిధులను ఒక ప్రత్యేక ఖాతాలో లాక్ చేశారని ఉద్యోగులకు రాసిన లేఖలో పేర్కొన్నారు. ఈ నెల 10 నాటికి వేతనాల చెల్లింపునకు ప్రయత్నిస్తామన్నారు.

'దురదృష్టవశాత్తు కొందరు ఇన్వెస్టర్ల వల్లే ఈ పరిస్థితి నెలకొన్నది. రైట్స్ ఇష్యూ ద్వారా నిధులు సమీకరించుకున్నా.. ఇన్వెస్టర్ల చర్య వల్ల మీరు పడ్డ కష్టానికి వేతనం చెల్లించలేని పరిస్థితి నెలకొంది. బైజూ'స్‌లో పెట్టుబడుల ద్వారా గణనీయ లాభాలు పొందారు. అందులో ఒకరు తమ పెట్టుబడిపై ఎనిమిది రెట్లు లాభాలు గడించారు. అటువంటి వారు ఇతరుల జీవితాలు, జీవనోపాధితో ఆటలాడుతున్నారు' అని బైజూ రవీంద్రన్ ఆరోపించారు. రైట్స్ ఇష్యూ జారీ ద్వారా సేకరించిన నిధులను 'ఒక ఎస్క్రో' ఖాతాలో జమ చేయాలని బైజూ'స్ యాజమాన్యాన్ని గత నెల 27న నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్ (ఎన్సీఎల్టీ) ఆదేశించింది. ఈ కేసు తదుపరి విచారణను వచ్చేనెల నాలుగో తేదీకి వాయిదా వేసింది. కంపెనీ యాజమాన్యం అణచివేత, దుర్వినియోగాన్ని నివారించాలని కోరుతూ నలుగురు ఇన్వెస్టర్లు దాఖలు చేసిన పిటిషన్‌ను ఎన్సీఎల్టీ విచారణకు స్వీకరించింది. గత నెలలో బైజూ'స్ పేరెంట్ సంస్థ థింక్ అండ్ లెర్న్ ప్రైవేట్ లిమిటెడ్.. రైట్స్ ఇష్యూ ద్వారా రూ.1660 కోట్ల (200 మిలియన్ డాలర్లు) నిధులు సేకరించింది. సంస్థ నిర్వహణలో ఇబ్బందులను పరిష్కరించడానికి ఈ నిధులు ఉపకరిస్తాయని కంపెనీ యాజమాన్యం అంచనా వేసింది.



రాయల్ ఎన్‌ఫీల్డ్ అమ్మకాల్లో 6శాతం వృద్ధి

దేశీయ మార్కెట్లో రాయల్ ఎన్ ఫీల్డ్ అమ్మకాలు ఫిబ్రవరి నెలలో పెరిగాయి. మొత్తం 75వేల 935 యూనిట్ల విక్రయాలు నమోదయ్యాయి. అమ్మకాల్లో వృద్ధి 6 శాతం పెరిగింది. దేశీయంగా 67వేల 922 యూనిట్లు అమ్ముడు పోగా.. ఎగుమతుల్లో 13 శాతం వృద్ధిని సాధించాయి. 350 సీసీ విభాగంలో 66వేల 157 యూనిట్లు, 350సిసి మించిన మోడళ్లలో 9వేల 778 యూనిట్లు అమ్ముడయ్యాయి. అయితే ఈ ఆర్థిక సంవత్సరంలో 22 శాతం అమ్మకాలు తగ్గాయి.

ఐషర్ మోటార్ ఫ్లాగ్ షిప్ బ్రాండ్ అయిన రాయల్ ఎన్ ఫీల్డ్ .. ఫిబ్రవరి 2024 నెలలో మొత్తం 75వేల 935 యూనిట్లను విక్రయించినట్లు ప్రకటించింది. ఇదిగత ఫిబ్రవరితో పోలిస్తే 6 శాతం పెరుగుదలను నమోదు చేసుకుంది. అంతేకాకుండా ఎగుమతుల్లో 13 శాతం వృద్ధిని సాధించింది. మొత్తం 8వేల 013 యూనిట్లను ఎగుమతి చేసింది.

ఓవరాల్ గా చూస్తే.. ఏప్రిల్ 2023 నుంచి ఫిబ్రవరి 2024 వరకు స్థిరమైన వృద్ధిని ప్రదర్శించింది. 350సిసి వరకు ఉన్న మోడల్స్ 11 శాతం పెరుగుదలతో 7లక్షల 45వేల 724 యూనిట్లను చేరుకున్నాయి. అయితే 350సిసి కంటే ఎక్కువ ఉన్నవి 3 శాతం వృద్ధిని సాధించాయి. మొత్తం 91వేల 457 యూనిట్లను విక్రయించింది. ఏప్రిల్ 2023 నుంచి ఫిబ్రవరి 2024 వరకు మొత్తం సంచిత అమ్మకాలు 8లక్షల 37వేల 181 యూనిట్లు. ఇది 10 శాతం వృద్ధిని సూచిస్తుంది. రాయల్ ఎన్ ఫీల్డ్ హంటర్ 350, క్లాసిక్ 350, బుల్లెట్ 350, మెటోర్ 350లతో సహా 350సిసి వరకు సామర్థ్యం కలిగిన మోడల్స్ స్థిరమైన డిమాండ్ ను కొనసాగించాయి. అదేవిధంగా హిమాలయాస్ సిరీస్, షాట్ గన్650 , ఇంటర్ సెప్టర్ 650 వంటి 350సిసి కంటే ఎక్కువ ఇంజిన సామర్థ్యం ఉన్న మోడల్స్ మొత్తం అమ్మకాల పెంచడంతో కీలకంగా నిలిచాయి.

చెలామణీలో రూ.2వేల నోట్లు

రూ.2వేల నోట్లపై ఆర్‌బీఐ కీలక ప్రకటన చేసింది. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రూ. 2000 డినామినేషన్ బ్యాంక్ నోట్లను ఉపసంహరించుకుంటున్నట్లు ప్రకటించినప్పటి నుండి వాటి చెలామణిలో గణనీయమైన తగ్గుదలని వెల్లడించింది. తాజా డేటా ప్రకారం, చెలామణిలో ఉన్న రూ.2000 నోట్ల మొత్తం విలువ మే 19, 2023న రూ.3.56 లక్షల కోట్ల నుండి ఫిబ్రవరి 29, 2024 నాటికి కేవలం రూ.8470 కోట్లకు తగ్గినట్లు తెలిపింది. తద్వారా మే 19, 2023 నాటికి చెలామణిలో ఉన్న రూ.2000 నోట్లలో 97.62శాతం తిరిగి వచ్చాయి అని సెంట్రల్ బ్యాంక్ ఒక ప్రకటనలో వెల్లడించింది.

రూ. 2000 నోట్లను డిపాజిట్ చేయడం /లేదంటే మార్చుకునే సదుపాయం దేశంలోని అన్ని బ్యాంకు శాఖలలో అక్టోబర్ 07, 2023 వరకు అందుబాటులో ఉంది. ఇందుకోసం 19 ఇష్యూ కార్యాలయాల్లో అందుబాటులోకి తెచ్చింది ఆర్‌బీఐ. అయినప్పటికీ దేశంలో ఉన్న మొత్తం రూ.2వేల నోట్లు ఇంకా వినియోగంలో ఉన్నాయని, పూర్తి స్థాయిలో ఆర్‌బీఐకి చేరేందుకు మరింత సమయం పట్టొచ్చని ఆర్థిక వేత్తలు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

ఈవీలపై ఎంత దూరమైనా ప్రయాణించేలా

ఎలక్ట్రిక్ వాహనాలకు ఆదరణ పెరుగుతోంది. క్రమంగా వాటి అమ్మకాలు హెచ్చవుతున్నాయి. కానీ విద్యుత్ వాహనాలను ప్రవేశపెట్టి చాలాకాలం అయినా ఇప్పటికీ వాటికి బ్యాటరీ సమస్యగానే ఉంటుంది. ఎక్కువ దూరం ప్రయాణించాలంటే ఛార్జింగ్‌రాక ఇబ్బందులు పడుతున్నారు. మార్గ మధ్యలో వాటిని ఛార్జ్ చేసుకోవాలన్నా చాలా సమయం పడుతుంది. అందుకు ప్రత్యేక సదుపాయాలు ఏర్పాటు చేయాల్సి ఉంటుంది. అయితే ఈ సమస్యను అధిగమించేలా క్వాంటమ్ ఎనర్జీ ఎలక్ట్రిక్ టూ-వీలర్ కంపెనీ, బ్యాటరీ స్మార్ట్‌తో వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని కుదుర్చుకుంది.

ఈ భాగస్వామ్యంలో భాగంగా ఎలక్ట్రిక్ టూ వీలర్‌ల బ్యాటరీను మార్చుకోవచ్చు. ఈ ఒప్పందం దేశంలోని అతిపెద్ద బ్యాటరీ స్వాపింగ్ నెట్‌వర్క్‌లో ఒకటిగా నిలిచింది. ఈ సహకారం ద్వారా 25 నగరాల్లోని 900కి పైగా స్వాప్ స్టేషన్‌ల్లో 'బ్యాటరీ స్మార్ట్' కంపెనీకు చెందిన బ్యాటరీలను క్వాంటమ్ ఎలక్ట్రిక్ స్కూటర్‌ల కోసం మార్చుకోవచ్చు. దాంతో క్వాంటమ్ వినియోగదారులు దూరప్రయాణాలు వెళ్తున్నపుడు పూర్తిగా ఛార్జ్ అయిన బ్యాటరీని రెండు నిమిషాల్లో పొందే వీలుందని కంపెనీ వర్గాలు తెలిపాయి.

జాతీయం అంతర్జాతీయం

మల్లారెడ్డికి అధికారుల షాక్

అక్రమంగా వేసిన రోడ్డు తొలగింపు

హైదరాబాద్, మార్చి 2 (జనంసాక్షి) : బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి మల్లారెడ్డికి షాక్ తగిలింది. గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీ పరిధిలో హెచ్ఎండీఏ లేఔట్ లో మల్లారెడ్డి వేసిన రోడ్డును అధికారులు తొలగించారు. 2,500 గజాల భూమిని ఆక్రమించి ఈ రోడ్డును నిర్మించారు. తన కాలేజీ కోసం మల్లారెడ్డి ఈ రోడ్డును నిర్మించుకున్నారు. అయితే, ఈ వ్యవహారంపై గతంలో ఎంపీగా ఉన్న సమయంలో రేవంత్ రెడ్డి అధికారులకు ఫిర్యాదు చేశారు. అయినప్పటికీ అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోలేదు. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి, రేవంత్ సీఎం అయిన తర్వాత ఈ అంశం మరోసారి తెరపైకి వచ్చింది. మేడ్చల్ జిల్లా కలెక్టర్ ఆదేశాలతో హెచ్ఎండీఏ లేఔట్ లో మల్లారెడ్డి వేసిన రోడ్డును ఈరోజు అధికారులు తొలగించారు.

నాకొద్దు ఈ రాజకీయాలు

- రాజకీయాల నుంచి తప్పించండి
- నడ్డాకు లేఖ రాసిన బిజెపి ఎంపి గౌతమ్ గంభీర్



న్యూఢిల్లీ, మార్చి 2 (జనంసాక్షి) : రాజకీయాలంటే గంభీర్ విముక్తత ప్రదర్శించారు. ఈసారి ఎన్నికల్లో పోటీ చేయబోనని నిర్ణయించారు. తనకీ రాజకీయాలు వద్దంటూ బిజెపి అధ్యక్షుడు జెపి నడ్డాకు లేఖ రాశారు. క్రికెట్‌కు గుడ్ బై చెప్పిన తర్వాత పాపులర్ క్రికెటర్.. గౌతమ్ గంభీర్.. రాజకీయాల్లోకి ఎంట్రీ ఇచ్చారు.. వస్తూ రాగానే బీజేపీలో జాయిన్ అయ్యారు.. ఆ వెంటనే దేశ రాజధాని ఈస్ట్ ఢిల్లీ లోక్ సభ నుంచి బీజేపీ అభ్యర్థిగా బరిలోకి దిగారు. ఊహించని విధంగా అద్భుత విజయంతో ఎంపీ అయ్యారు.. ఐదేళ్లు గడిచిపోయాయి.. మళ్లీ ఎన్నికలు వచ్చాయి.. ఈసారి మాత్రం.. వామ్మో రాజకీయాలు.. వామ్మో పాలిటిక్స్.. మీకో దండం.. మీ రాజకీయాలకు దండం అంటూ.. బీజేపీ జాతీయ అధ్యక్షుడికి లేఖ రాశారు. మళ్లీ ఎంపీగా పోటీ చేయటం అనే మాటే లేదని.. అసలు రాజకీయాలకే గుడ్ బై చెబుతున్నట్లు సంచలన ప్రకటన చేశారు.. గౌతమ్ గంభీర్ పెట్టిన పోస్టు వైరల్‌గా మారింది. తనను రాజకీయ విధుల నుంచి తప్పించాలని శనివారం భాజపా అధ్యక్షుడు జేపీ నడ్డాను అభ్యర్థించారు. దాంతో ఆయన క్రియాశీల రాజకీయాలకు దూరం కానున్నారని తెలుస్తోంది. క్రికెట్‌కు సంబంధించిన బాధ్యతల నిమిత్తం.. నన్ను రాజకీయ విధుల నుంచి తప్పించమని భాజపా అధ్యక్షుడు జేపీ నడ్డాను అభ్యర్థించాను. ప్రజలకు సేవ చేసుకునే అవకాశం కల్పించిన ప్రధాని మోదీకి కృతజ్ఞతలు. జై హింద్' అంటూ ఆయన సామాజిక మాధ్యమాల్లో పోస్టు పెట్టారు. ప్రస్తుతం ఈ పోస్ట్ వైరల్‌గా మారింది. గంభీర్ 2019లో భాజపాలో చేరారు. తూర్పు దిల్లీ నియోజకవర్గం నుంచి ఎంపీగా గెలిచిన ఆయన.. స్థానికంగా కీలకంగా వ్యవహరించారు. త్వరలో జరగబోయే సార్వత్రిక ఎన్నికల్లో ఆయనకు టికెట్ దక్కకపోవచ్చనే వార్తల నేపథ్యంలో ఆయన ఈ పోస్ట్ చేయడం చర్చనీయాంశంగా మారింది. లోక్‌సభ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులను ఖరారు చేసేందుకు పీఎం మోదీ సారథ్యంలో పార్టీ కేంద్ర ఎన్నికల కమిటీ (సీఈసీ) రెండురోజుల క్రితం సమావేశం నిర్వహించిన సంగతి తెలిసిందే. ఏ క్షణమైనా ఆ జాబితా విడుదలయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి. ప్రధాని మోదీ, కేంద్రమంత్రి అమిత్ షాతో సహా సుమారు వంద మందికి పైగా అభ్యర్థులతో ఆ లిస్ట్ విడుదల కానున్నట్లు తెలుస్తోంది. త్వరలో జరగబోయే ఐపీఎల్ సీజన్‌లో కోల్‌కతా నైట్‌రైడర్స్‌కు మెంటార్‌గా వ్యవహరించనున్న సంగతి తెలిసిందే. రాబోయే ఐపిఎల్ 2024 సీజన్‌లో.. కోల్‌కతా నైట్‌రైడర్స్ మెంటార్‌గా తన పదవీకాలాన్ని ప్రారంభించనుండడంతో.. రాజకీయ బాధ్యతల నుండి తనను తప్పించాలని గౌతమ్ గంభీర్ బీజేపీ చీఫ్ జేపీ నడ్డాను కోరారు. ఈ మేరకు గంభీర్, జేపీ నడ్డాను ట్యాగ్ చేస్తూ.. ' రాజకీయ బాధ్యతల నుండి నన్ను తప్పించాలని బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డాను కోరాను. రాబోయే క్రికెట్ కమిట్‌మెంట్‌లపై నేను దృష్టి సారించేందుకు రాజకీయాల నుంచి తప్పుకుంటున్నా. ప్రజలకు సేవ చేసే అవకాశం నాకు కల్పించినందుకు ప్రధాని మోదీ, కేంద్ర హోం మంత్రి అమిత్ షాలకు హృదయపూర్వక ధన్యవాదాలు' అని ఎక్స్ లో పోస్ట్ చేశారు. కెకెఆర్ మెంటర్ గా గంభీర్ తిరిగి వస్తున్నాడని.. ప్రధాన కోచ్ చంద్రకాంత్ పండిట్‌తో కలిసి పని చేయనున్నట్లు ఐఐఖీ ఫ్రాంచైజీ వెల్లడించింది. కాగా, 2011 నుంచి 2017 వరకు గౌతమ్ గంభీర్ కోల్ కతా జట్టుకు కెప్టెన్‌గా ఉన్న సంగతి తెలిసిందే. గంభీర్ సారథ్యంలో కెకెఆర్.. 2012, 2014లో ఐపిఎల్ టైటిల్స్ సాధించింది. 2022, 2023 సీజన్లలో లక్నో సూపర్ జెయింట్స్‌కు మెంటార్‌గా గంభీర్ పనిచేశాడు.

ఇడ్లీ ఆర్డర్ ఇచ్చి బాంబ్ పెట్టి వెళ్లిన ఆగంతకుడు

రామేశ్వరం పేలుడు కేసుపై సిఎం వెల్లడి

బెంగళూరు, మార్చి 2 (జనంసాక్షి) : కర్ణాటక రాజధాని బెంగళూరులోని ప్రముఖ రామేశ్వరం కేఫ్ లో పేలుడు సంచలనం సృష్టిస్తోంది. ఈ ఘటనలో నిందితుడు ప్రైజర్ కుక్కర్ బాంబు వాడాడని ముఖ్యమంత్రి సిద్ధరామయ్య వెల్లడించారు. దీనిపై భాజపా రాజకీయాలు చేస్తోందని మండిపడ్డారు. ఈ విషయంలో భాజపా రాజకీయాలు చేస్తోంది. వారి హయాంలో కూడా బాంబు పేలుళ్లు జరిగాయి. అప్పుడు వారు బుజ్జగింపు రాజకీయాలకు పాల్పడ్డారా..? నేను ఉగ్రవాద చర్యలను తీవ్రంగా ఖండిస్తున్నాను. దీనిపై రాజకీయాలు చేయకూడదని అన్నారు. అలాగే ఘటనాస్థలానికి వెళ్లనున్నట్లు చెప్పారు. అలాగే ఈ కేసు గురించి మాట్లాడారు. మాస్క్, క్యాప్ ధరించిన ఓ వ్యక్తి బస్సులో ప్రయాణించి కేఫ్‌కు వచ్చాడు. రవ్వఇడ్లీని ఆర్డర్ చేసుకొని ఒక దగ్గర కూర్చున్నాడు. తర్వాత బాంబుకు టైమర్ సెట్ చేసి, వెళ్లిపోయాడు. అతడు ఎవరో తెలీదు. ఫొటోలు వచ్చాయి. సాధ్యమైనంత త్వరగా నిందితుడిని అదుపులోకి తీసుకుంటాం. పేలుడులో గాయపడిన వ్యక్తులు ప్రస్తుతం కోలుకుంటున్నారని తెలిపారు. ఈ ఘటనకు సంబంధించ పోలీసు అధికారులతో ఉన్నతస్థాయి సమావేశం నిర్వహించనున్నారు. ఈ ఘటనపై కర్ణాటక పోలీసులు దర్యాప్తు ముమ్మరం చేశారు. ఈ పేలుడులో మొత్తం 10 మంది గాయపడినట్లు చెప్పారు. ఆ నిందితుడి కదలికలు సీసీటీవీ కెమెరాల్లో రికార్డయ్యాయి. ఇదిలా ఉంటే.. 2022 నవంబర్‌లో మంగళూరులో ఇదే తరహాలో కుక్కర్ బాంబు పేలింది. ఈ రెండు ఘటనల మధ్య ఏదైనా సంబంధం ఉందా..? అన్న కోణంలో దర్యాప్తు చేస్తున్నారు.

ఏ ఎండకాగొడుగు పట్టే మమతా

మండిపడ్డ బెంగాల్ బిజెపి ఎంపి

కోల్ కతా, మార్చి 2 (జనంసాక్షి) : పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి, తృణమూల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు మమతా బెనర్జీపై భారతీయ జనతా పార్టీ ప్రస్థాయిలో విరుచుకుపడింది. సమయానికి అనుకూలంగా నడుచుకోవడంతో దీదీ నంబర్ వన్ అని మండిపడింది. 'అవసరానికి అనుగుణంగా మమతా బెనర్జీ వ్యవహరిస్తారు. గతంలో పశ్చిమ బెంగాల్‌కు ప్రధాని మోదీ వచ్చిన సమయంలో లెక్క చేయలేదు. ఈ రోజు మాత్రం ప్రధాని మోదీతో భేటీ అయ్యేందుకు అవుతున్నారు. టీఎంసీ పార్టీకి చెందిన నేత షేక్ షాజహాన్ చుట్టూ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ ఉచ్చు బిగుస్తోంది. షాజహాన్ అరెస్ట్ అయిన తర్వాత పార్టీలో గందరగోళం నెలకొంది. పార్టీని, షాజహాన్‌ను రక్షించుకోవాల్సిన అవసరం మమతా బెనర్జీపై ఉంది. పార్టీని కాపాడుకోని, నేతలు ఇతర పార్టీల్లోకి వెళ్లకుండా కాపాడుకోవాల్సిన బాధ్యత ఉంది. అందుకోసమే ప్రధాని మోదీతో మమతా బెనర్జీ సమావేశం అవుతున్నారు అని' బీజేపీ ఎంపీ దిలీప్ ఘోష్ తీవ్రస్థాయిలో విమర్శలు చేశారు. మమతా బెనర్జీ ఇండియా కూటమిలో ఉండలేరు. కాంగ్రెస్ పార్టీతో కలిసి నడవలేరు. అందుకోసమే ప్రధాని మోదీతో మమతా బెనర్జీ సమావేశం అవుతున్నారని దిలీప్ ఘోష్ ధ్వజమెత్తారు. గతంలో పశ్చిమ బెంగాల్‌కు ప్రధాని మోదీ వచ్చిన సమయంలో లెక్క చేయలేదని వివరించారు. ప్రధాని మోదీ పశ్చిమ బెంగాల్‌లో రెండు రోజులు పర్యటిస్తారు. రూ.15 వేల కోట్ల మేర అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తారు.

హెచ్1- బీ వీసా రిజిస్ట్రేషన్ ప్రాసెస్ మరింత సులభతరం

- కొత్త సేవల్ని అందుబాటులోకి తెచ్చిన అమెరికా

వాషింగ్టన్, మార్చి 2 (జనంసాక్షి) : హెచ్1- బీ వీసా రిజిస్ట్రేషన్ ప్రాసెస్‌ను సులభతరం చేసేందుకు అగ్రరాజ్యం అమెరికా సిద్ధం అయ్యింది. యునైటెడ్ స్టేట్స్ సిటిజన్‌షిప్ అండ్ ఇమిగ్రేషన్ సర్వీస్ విభాగం (యూఎస్‌సీఐఎస్) మైయూఎస్ సీఐఎస్ పేరుతో కొత్త సేవల్ని అందుబాటులోకి తెచ్చింది. ఈ పద్ధతిలో హెచ్-1బీ వీసా ప్రాసెస్ మరింత సులభతరం అయ్యేలా ఆర్గనైజేషనల్ అకౌంట్‌ను వినియోగించుకునే సదుపాయాన్ని కల్పించింది. ప్రపంచ వ్యాపంగా ఆయా కంపెనీలు తమ ప్రాజెక్ట్‌ల నిమిత్తం ఉద్యోగుల్ని అమెరికాకు పంపిస్తుంటాయి. ఇందుకోసం ఉద్యోగులు హెచ్-1బీ వీసా తప్పని సరిగా ఉండాలి. ఇప్పుడు ఆ హెచ్-1బీ వీసా రిజిస్ట్రేషన్ ప్రాసెస్ వేగవంతం జరిగేలా చర్యలు తీసుకుంది జోబైడెన్ ప్రభుత్వం. ఇందులో భాగంగా మైయూఎస్‌సీఐఎస్‌లోని ఆర్గనైజేషనల్ అకౌంట్‌లో సంస్థలు పనిచేస్తున్న ఉద్యోగులు, లీగల్ అడ్వైజర్లు హెచ్1-బీ వీసా రిజిస్ట్రేషన్, హెచ్-1బీ పిటిషిన్ ప్రాసెస్ చేయొచ్చు. జోబైడెన్ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన మైయూఎస్‌సీఐఎస్ ఈ కొత్త వీసా పద్ధతి హెచ్-1బీ వీసా పిటిషనర్లకు వరంగా మారుతుందని వీసా నిపుణులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ఈ కొత్త వీసా ప్రాసెస్‌లో సంస్థలే హెచ్-1బీ ప్రాసెస్ చేసుకోవచ్చు.హెచ్-1బీ రిజిస్ట్రేషన్, పిటిషన్స్‌తో పాటు ఫారమ్ ఐ-907కి సంబంధించిన కార్యకలాపాల్ని చక్కబెట్టుకోవచ్చు. అంతేకాదు మైయూఎస్‌సీఐఎస్ ఉన్న డేటా ఆధారంగా అమెరికా డిపార్ట్‌మెంట్ ఆఫ్ హోమ్‌ల్యాండ్ సెక్యూరిటీ (డీహెచ్ఎస్) అధికారులు వలసదారుల అర్హతని బట్టి ఇచ్చే ఇమ్మిగ్రేషన్ ప్రయోజనాలు కల్పించాలా? వద్దా? అనే అంశాన్ని పరిగణలోకి తీసుకుంటారని యూఎస్‌సీఐఎస్ ఓ ప్రకటనలో తెలిపింది. మార్చి 2024 నుండి సంస్థలు హెచ్-1బీ ఎలక్ట్రానిక్ రిజిస్ట్రేషన్ ప్రాసెస్‌లో పాల్గొనడానికి కొత్త ఆర్గనైజేషనల్ అకౌంట్‌ను క్రియేట్ చేయాలి. 2025 ఆర్థిక సంవత్సరానికి హెచ్-1బీ పిటిషన్‌లన్ ÷ల్ చేయాలనుకుంటున్న వారికి ఈ దశ చాలా అవసరం. ఇందులో కొత్త మొత్తాన్ని చెల్లించి వీసా ప్రీమియం ప్రాసెసింగ్ సర్వీసులు పొందవచ్చు. ఉదాహరణకు భారతీయులు అమెరికాలో ఏదైనా సంస్థలో పనిచేయాలనే వారికి హెచ్-1బీ వర్క్ పర్మిట్ తప్పని సరి. ఈ హెచ్-1బీ వీసా అప్లయ్ చేయడాన్ని హెచ్-1బీ రిజిస్ట్రేషన్ అంటారు. రిజిస్ట్రేషన్ పూర్తయిన తర్వాత ఎంపికైనా అభ్యర్థులకు తర్వాత జరిగే ప్రాసెస్‌ను హెచ్-1బీ పిటిషన్ అని అంటారు.

టెక్ దిగ్గజం గూగుల్ పలు భారత మ్యాట్రిమొనీ యాప్ లను ప్లేస్టోర్ నుంచి తొలగిస్తున్న సంగతి తెలిసిందే. తన ప్లాట్ ఫాంను ఉపయోగించుకుని ప్రయోజనాలు పొందుతూ 10 యాప్ లు సర్వీసు ఫీజు చెల్లించడం లేదంటూ గూగుల్ ఆరోపిస్తోంది. ఈ క్రమంలో పలు భారత మ్యాట్రిమొనీ యాప్ లపై గూగుల్ చర్యలకు దిగింది. దీనిపై కేంద్ర ప్రభుత్వం స్పందించింది. సర్వీసు ఫీజు చెల్లించలేదన్న కారణంతో యాప్ లను తొలగించడం సరికాదని కేంద్ర ఐటీ, టెలికాం మంత్రి అశ్విని వైష్ణవ్ అభిప్రాయ పడ్డారు. స్టార్టప్ లు, చిన్న టెక్ సంస్థల తలరాతలను గూగుల్ వంటి పెద్ద టెక్ కంపెనీలు నిర్ణయించరాదని హితవు పలికారు.

స్పానిష్ మహిళపై ఝార్ఖండ్‌లో సామూహిక అత్యాచారం

జనంసాక్షి
www.janamsakshi.org
ఆదివారం
03. 03. 2024

కలెక్టర్‌ను కలిసిన ఆర్డీఓ

రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి మార్చి 3 (జనంసాక్షి) వేములవాడ రెవెన్యూ డివిజనల్ అధికారిగా బాధ్యతలు స్వీకరించిన ఎస్.రాజేశ్వర్ శనివారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో కలెక్టర్ అనురాగ్ జయంతిని మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కను అందజేశారు.

వైస్ ఎంపీపీ పదవికి రాజీనామా

రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి మార్చి 3 (జనంసాక్షి) వేములవాడ అర్బన్ మండల వైస్ ఎంపిపి పదవికి ఆర్ సి రావు శనివారం రాజీనామా చేశారు. రాజీనామా పత్రాన్ని రాజన్న సిరిసిల్ల జిల్లా జెడ్పి సీఈఓ కు అందజేశారు. ఈనెల ఐదున వైస్ ఎంపీపీ పై అవిశ్వాస తీర్మానం ఉండగా ముందస్తుగానే ఆయన రాజీనామా చేయడంతో వైస్ ఎంపీపీ పదవి కాంగ్రెస్ పార్టీకి దక్కనుంది.

పిఏసిఎస్ మల్లాపూర్ ని సందర్శించిన బ్యాంక్ సీఈవో

మల్లాపూర్ మార్చి 02(జనంసాక్షి)

మల్లాపూర్ నందు పిఏసిఎస్ , ఎం ఎస్ సి పథకం నాబార్డ్ వారి రుణం ద్వారా గ్రామం మల్లాపూర్ నందు ఎరువుల గోదాం స్టోరేజ్ కం ఆఫీస్ బిల్డింగ్ నీ కే డి సి సిబ్యాంక్ సీఈఓ యన్. సత్య నారాయణ రావు పనుల పురోగతిని పరిశీలించినారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బ్యాంక్ నందు కొత్తగా సహకార క్రాంతి డిపాజిట్ పథకం ప్రవేశపెట్టినారు ఇతర బ్యాంకుల కన్నా ఎక్కువ వడ్డీ వస్తుంది కావున కేడీసీసీ బ్యాంకు నందు డిపాజిట్ చేయాలని అలాగే బ్యాంక్ మరియు పాక్స్ నందు రుణాలు తీసుకున్న సభ్యులు సకాలంలో రుణాలు చెల్లించి బ్యాంక్ లోని మిగతా సేవలను వినియోగించుకోవాలని తెలిపారు..ఇట్టి కార్యక్రమంలో పిఏసిఎస్ మల్లాపూర్ అధ్యక్షులు నర్సారెడ్డి. బ్యాంక్ మేనేజర్ ప్రవీణ్, దిఆ శ్రీనివాస్ , బ్యాంక్ ఇంజనీర్ రమేష్ , సంఘ కార్యదర్శి భూమేష్ పాల్గొన్నారు

గ్యారెంటీలు గ్యారెంటీ

ప్రతి గ్యారంటీ పథకాన్ని తప్పనిసరిగా అమలు చేస్తాం..!

ప్రతి అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో బాబాసాహెబ్ అంబేద్కర్ నాలెడ్జ్ సెంటర్ల ఏర్పాటు

రూ. 500 గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల విద్యుత్‌ను ప్రారంభించిన మంత్రి శ్రీధర్ బాబు

మంథని, (జనంసాక్షి) : రాష్ట్ర ప్రజలకు ఎన్నికల సందర్భంగా ఇచ్చిన ప్రతి హామీ, అభయహస్తం గ్యారెంటీ పథకాలను తప్పనిసరిగా అమలు చేస్తామని, మరో రెండు గ్యారెంటీ పథకాల అమలును ప్రభుత్వం ప్రారంభించిందని మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. శనివారం మంథని పట్టణంలో తన క్యాంపు కార్యాలయం సమీపంలోని సత్యసాయి నగర్ లో గృహ జ్యోతి కార్యక్రమం క్రింద జీరో బిల్లులు లబ్ధిదారులకు అందించడం జరిగింది. సత్యసాయి నగర్ లో నివాసం ఉంటున్న డి.వేణుకు 481 రూపాయలు, మంథని లక్ష్మికి 179 రూపాయలు గృహ జ్యోతి సబ్సిడీ క్రింద కరెంట్ బిల్ ప్రభుత్వం చెల్లించి జీరో బిల్లులను వారికి అందించడం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు మాట్లాడుతూ.. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల మేరకు మరో రెండు గ్యారెంటీ పథకాల అమలుకు ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని, 200 యూనిట్ల వరకు గృహ వినియోగానికి ఉచిత విద్యుత్తు, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ పథకాల అమలును ప్రారంభించామని అన్నారు. మహాలక్ష్మి ఉచిత బస్సు ప్రయాణం క్రింద ఇప్పటి వరకు 20 కోట్ల జీరో బస్ టికెట్స్ అందించామని, రాజీవ్ ఆరోగ్యశ్రీ పరిమితిని 5 లక్షల నుంచి 10 లక్షలకు పెంచడం ద్వారా వేల మందికి లబ్ధి చేకూరిందని అన్నారు. గత ప్రభుత్వాలు అవలంబించిన ఆర్థిక విధానం వల్ల మన ఆర్థిక వ్యవస్థ బాగా దెబ్బతిందని, దానిని సరిచేస్తూ ఒక్కో పథకాన్ని అమలు చేస్తున్నామని అన్నారు. అనంతరం మంథని లోని క్యాంప్ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో మంత్రి మాట్లాడుతూ.. విద్యతో సమగ్ర అభివృద్ధి జరుగుతుందని భావించిన స్వర్గీయ నాయకులు శ్రీపాద రావు ఇక్కడి గ్రామాలలో పాఠశాలలను ఏర్పాటు చేశారని, స్పీకర్ గా మంచి విలువలు నెలకొల్పారని, జవాబుదారీ తనతో పని చేశారని తెలిపారు. స్వర్గీయ శ్రీపాద రావు ఆశయాల సాధన మేరకు గతంలో మన ప్రభు త్వం హయాంలో జూనియర్, డిగ్రీ, ఇంజనీరింగ్ కళాశాలలు ఏర్పాటు చేశామని, రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా మంథనిలో సంగీత కళాశాల ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. మంథని మారుమూల ప్రాంతంలో సైతం బస్ డిపో ఏర్పాటు చేయడంలో, రోడ్లు లేని గ్రామాలకు కాలినడకన వెళ్లి అందుబాటులో ఉన్న వనరులతో అభివృద్ధి చేయడంలో శ్రీపాదరావు కీలక పాత్ర పోషించారని, ఆయన ఆశయాలను సంపూర్ణంగా పూర్తి చేసే విధంగా కృషి చేయడం జరుగుతుందని అన్నారు. ఇండ్లు లేని వారికి ఇందిరమ్మ ఇండ్ల పథకం క్రింద లబ్దికి త్వరలో నాంది పలుకుతామని, పైరవీలకు తావులేకుండా అర్హులకు మాత్రమే లబ్ది చేకూర్చే విధంగా చర్యలు తీసుకుంటామని అన్నారు. ప్రభుత్వంలో ఉన్న ఖాళీలను భర్తీ చేసేందుకు నోటిఫికేషన్లు జారీ చేశామని, మెరిట్ విద్యార్థులకు మాత్రమే ఉద్యోగాలు లభిస్తాయని ఎటువంటి పైరవీలకు ఆస్కారం ఉండదని అన్నారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో బాబా సాహెబ్ అంబేద్కర్ నాలెడ్జ్ సెంటర్లను ఏర్పాటు చేసి పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే విద్యార్థులకు అవసరమైన శిక్షణ ఉచితంగా అందిస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ లాల్, టి.ఎస్.ఎన్.పి.డి.సి.ఎల్. – ఎస్. ఈ. బి.సుదర్శన్, ప్రజాప్రతినిధులు, విద్యుత్ శాఖ అధికారులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

శ్రీపాదరావు జయంతి వేడుకలు

గోదావరిఖని, మార్చి 2, (జనంసాక్షి) :

సింగరేణి ఆర్‌జీ-1 జనరల్ మేనేజర్ కార్యాలయ ఆవరణలో మాజీ స్పీకర్ దుద్దిల్ల శ్రీపాదరావు 87వ జన్మదినం వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ఆర్‌జీ-1 జీఎం చింతల శ్రీనివాస్ ముఖ్య అతిథిగా పాల్గొని అధికారులు, ఉద్యోగులతో కలిసి దుద్దిల్ల శ్రీపాదరావు చిత్రపటానికి పూలమాలలు వేసి జయంతి నిర్వహించారు.జీఎం మాట్లాడుతూ 1935 మార్చ్ 2వ తేదీన ధన్వాడ గ్రామంలో జన్మించిన

దుద్దిల్ల శ్రీపాదరావు సర్పంచ్ స్థాయి నుంచి ఏంఎల్‌ఏగా మంథని నియోజక వర్గం నుండి శాసన సభకు ఎన్నికై ఎనలేని సేవా చేశారన్నారు.ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ శాసనసభ స్పీకర్‌గా సమర్ధవంతంగా పని చేశారన్నారు.వారి జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని రాష్ట్ర అభివృద్ధికి తద్వారా సింగరేణి అభివృద్ధికి ప్రతిఒక్కరూ కృషి చేయాలని జీఎం అన్నారు.ఈ కార్యక్రమంలో పర్సనల్ ఏజీఎం సిహెచ్ లక్ష్మి నారాయణ, సిఎంఓఏఐ ప్రతినిధి శ్రావణ్‌కుమార్, ఏరియా ఇంజనీరు రాంమూర్తి, ఎన్విరాన్‌మెంట్ అధికారి ఆంజనేయప్రసాద్, పర్సనల్ మేనేజర్ కిరణ్‌బాబు, సీనియర్ పి.ఒలు బంగారు సారంగపాణి, సీనియర్ సెక్యూరిటి అధికారి వీరారెడ్డి, జీఎం ఆఫీసు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగుల సహకారంతోనే ఎక్సలెన్సీ అవార్డు

డైరీ వ్యవస్థాపకులు పుల్లూరి ప్రభాకర్ రావు దంపతులకు సన్మానం

హుజూరాబాద్, మార్చ్ 2 (జనంసాక్షి) :నాగార్జున డైరీ లో పనిచేస్తున్న ఉద్యోగుల అందరి సహకారంతోనే ఎక్సలెన్సీ 2024 అవార్డు వచ్చిందని నాగార్జున డైరీ అధినేత పుల్లూరి ప్రభాకర్ రావు అన్నారు. శనివారం హుజురాబాద్ లోని పరకాల క్రాస్ రోడ్ వద్ద గల నాగార్జున డైరీలో అవార్డు ప్రధానం సందర్భంగా జరిగిన సన్మాన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ...గత 18 ఏళ్లుగా డైరీ ప్రజలకు నిష్పక్షపాతంగా నిజాయితీతో పని చేస్తూ ప్రజల మన్ననలు పొందుతుంది అన్నారు. డైరీ నాణ్యత విషయంలో రాజి లేకుండా పనిచేస్తుందని అన్నారు. ప్రజల సహకారంతో మున్ముందు మరిన్ని సేవలందిస్తామని అన్నారు. ఈ అవార్డు రావడంలో డైరీలో పనిచేస్తున్న ప్రతి ఉద్యోగి శ్రమ దాగి ఉందని అన్నారు. దీంతోపాటు నాణ్యమైన పాలు ప్రజలకు అందించడానికి ఎప్పుడూ నాగర్జున డైరీ ముందుంటుందన్నారు. అలాగే పాల నాణ్యతను మరింత లోతుగా అధ్యయనం చేయడానికి మైక్రో బయాలజీ ల్యాబ్ ను కూడా ప్రారంభోత్సవం చేశారు. డైరీ అధినేత ప్రభాకర్ సతీమణి అహల్య, నాగార్జున డైరీ డైరెక్టర్ పుల్లూరి గణేష్ రావు శృతి లతో పాటు నాగార్జున డైరీ మేనేజర్స్ కృష్ణ ప్రసాద్ సుధాకర్ రజినీకాంత్ రెడ్డి మరియు సిబ్బంది పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ప్రారంభం

బిజెపి, బిఆర్ఎస్ నుండి కాంగ్రెస్ లోకి చేరిక

గ్రామాల అభివృద్ధి కాంగ్రెస్ తోనే సాధ్యం: జువ్వాడి

మల్లాపూర్ మార్చి02 (జనంసాక్షి):మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని కోరుట్ల నియోజకవర్గ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు శనివారం ప్రారంభించారు. అనంతరం బిజెపి, బిఆర్ఎస్ పార్టీ నాయకులు 200 200 మంది కార్యకర్తలు మాజీ సర్పంచ్లు ఎంపీటీసీ కాంగ్రెస్ లో చేరికయ్యారు. ఈ సందర్భంగా జువ్వాడి నర్సింగరావు మాట్లాడుతూ.. గ్రామాల అభివృద్ధి కాంగ్రెస్ తోనే సాధ్యమని కార్యకర్తలు కలిసి కట్టుగా పని చేయాలని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల గురించి వివరించారు. అనంతరం రాబోయే ఎంపీ ఎలక్షన్లో భారీ మెజార్టీ ఇవ్వాలని అన్నారు.నియోజకవర్గ ఇన్చార్జ్ జువాడి నర్సింగరావు, జువాడి కృష్ణారావు, కొమిరెడ్డి కరం, మాజీ జెడ్పిటిసి ఎలాల జలపతి రెడ్డి, నాయకులు పుంద్ర శ్రీనివాస్ రెడ్డి, మరిపెల్లి మల్లయ్య ,కోటగిరి ఆనందు, లక్ష్మారెడ్డి, మిట్టపల్లి జీవన్, చిప్ప రఘు ,చిప్ప శంకర్, చిప్ప లక్ష్మీం జిమ్ ,రాజేందర్, జమాలు ,గండికోట శ్రీనివాస్ వినోదు నల్ల బాపురెడ్డి, గంగుల వెంకటేష్ ,నవనంది నడిపి నరసయ్య, దొన్ పాల్ సురేష్ ,సంకట నారాయణరెడ్డి ,శ్రీనివాస్ రెడ్డి, ఎట్టెం నారాయణరెడ్డి , బుచ్చిరెడ్డి, లింగారెడ్డి,పోతు శేఖర్, నరసాగౌడ్ ,లక్ష్మారెడ్డి, వకీల్, డాక్టర్ సాయికుమార్, మల్లయ్య ,రఫీ ,శంకర్, గంగుల వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే కఠినచర్యలు

కరీంనగర్ పోలీస్ కమిషనర్ అభిషేక్ మొహంతి.

కరీంనగర్ బ్యూరో, మార్చి 02 (జనంసాక్షి) : కమిషనరేట్ పరిధిలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని కరీంనగర్ పోలీస్ కమిషనర్ అభిషేక్ మొహంతి తెలిపారు. శాంతిభద్రతల పరిరక్షణ చర్యల దృష్ట్యా నియమ నిబంధనలు అమలు చేస్తున్నామని పేర్కొన్నారు. సంబంధిత ఏసీపీ ల నుంచి అనుమతి లేకుండా సభలు, సమావేశాలు, ఊరేగింపులను నిర్వహించకూడదని తెలిపారు. అనుమ తులు లేకుండా ఎటువంటి సభలు సమావేశాలు, ర్యాలీలు నిర్వహించకూడదని సంబంధిత అధికారుల నుండి అనుమతులు తప్పనిసరి అని తెలిపారు. అనుమతుల కోసం దరఖాస్తు చేయడం ద్వారా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా

అట్టి కార్యక్రమానికి తగిన విధంగా పోలీసు శాఖ భద్రతాపరమైన చర్యలు చేపడుతుందన్నారు. ఈ చట్టం అమలులో వుండగా ఇతరులను గాయపరిచే విధంగా ఉండే వస్తువులు, మారణాయుధాలను ధరించి సంచరించకూడదు, రోడ్లు, ప్రజలకు ఉపయోగపడే ఇతర స్థలాల్లో జనాన్ని సమీకరించకూడదు, జన సంచారం, అనుమతి పత్రాలలో పేర్కొన్నబడిన ప్రాంతాలలో మ్యూజిక్ లు, పాటలు, ప్రసంగాలు, రణగొణ ధ్వనులు చేయవద్దని కోరారు. ఈ ఉత్తర్వులు ఈనెల 31వ తేది వరకు అమల్లో ఉంటాయని తెలిపారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించే చర్యలకు పాల్పడే వారిపై హైదరాబాద్ నగర పోలీస్ చట్టం, 1348 ఫసలీ నిబంధనల ప్రకారం చర్యలు తీసుకుంటామని కరీంనగర్ పోలీస్ కమిషనర్ అభిషేక్ మొహంతి తెలిపారు.

ప్రభుత్వ హాస్పిటల్‌లో పండ్ల పంపిణీ..

గోదావరిఖని, మార్చి 2, (జనంసాక్షి) :

స్వర్గీయ మాజీ శాసన సభాపతి దుద్దిల్ల శ్రీపాదరావు 87వ జయంతిని పురస్కరించుకుని పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు తిప్పారపు శ్రీనివాస్ ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ హాస్పిటల్‌లో రోగులకు పండ్ల పంపిణీ చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నగర అధ్యక్షులు బొంతల రాజేష్ హాజరై శ్రీపాద రావు రాష్ట్రానికి, జిల్లాకు చేసిన సేవలను కొనియాడారు.శ్రీపాదరావు స్వగ్రామం దన్వాడలో సర్పంచ్‌గా గెలిచి అంచెలంచెలుగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి శాసన సభా స్పీకర్‌గా ఎదిగారన్నారు. స్పీకరు పదవికి వన్నె తెచ్చే విధంగా అన్నీ పార్టీల వారితో మరియు అన్నీ వర్గాల వారితో స్పీకర్‌గా ప్రశంసలు అందుకున్నారు. మంథని నియోజకవర్గ అభివృద్ధికి బాటలు వేసింది శ్రీపాదరావు అని వారు కొనియాడారు.ఈ కార్యక్రమంలో పెద్దెల్లి ప్రకాష్, చుక్కల శ్రీనివాస్, బొమ్మక రాజేష్, నాయిని ఓదెలుయాదవ్, కొప్పుల శంకర్, సింహాచలం, ఆడెపు రవి, అనుమ సత్యనారాయణ, బూర్ల శ్రీనివాస్, ఎండ గౌస్, మాలెం మధు, గడ్డం సతీష్, బోయిని మల్లేష్‌యాదవ్, కారం వినయ్, దశరథం, తోట లక్ష్మణ్, రంజిత్ నారాయణ, నాజీమోద్దీన్, శివ, యూత్ కాంగ్రెస్ మరియు హాస్పిటల్ సిబ్బంది, సూపరింటెండెంట్ దయాల్‌సింగ్, ప్రిన్సిపాల్ హిమబిందు, ఆర్ఎంఓ అప్పారావు పాల్గొన్నారు.

మహిళా దినోత్సవ వేడుకలను విజయవంతం చేయాలి..

గోదావరిఖని(జనంసాక్షి) :అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని సింగరేణి సేవా సమితి ఆధ్వర్యంలో సింగరేణి సేవా సమితి శిక్షకులు,సభ్యులతో సేవా సమితి భవన్‌లో అధ్యక్షురాలు చింతల లక్ష్మి -శ్రీనివాస్ సమీక్షా సమావేశాన్ని శనివారం నిర్వహించారు.ఈ సందర్భంగా చింతల లక్ష్మి-శ్రీనివాస్ మాట్లాడుతూ అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని సింగరేణి మహిళా ఉద్యోగస్తులకు, గృహిణులకు, మహిళలకు వివిధ ఆటల పోటీలు స్థానిక జీఎం కాలనీ గ్రౌండ్ గోదావరి కళా ప్రాంగాణంలో ఈ నెల 4న (సోమవారం) మధ్యాహ్నం 3 గంటలకు నిర్వహించనున్నట్టు తెలిపారు. ఈ నెల 7న (గురువారం) ఉదయం 10 గంటలకు స్థానిక సింగరేణి సేవా సమితి భవన్‌లో ఉత్తమ మహిళలకు సన్మానం, సాంస్కృతిక కార్యక్రమాలు,ఆటల పోటీలలో గెలుపొందిన మహిళలకు బహుమతుల ప్రదానం ఉంటుందని తెలిపారు.ఈ కార్యక్రమములో సేవా కో-ఆర్డినేటింగ్ ఆఫీసర్ బంగారు సారంగాపాణి, కో-ఆర్డినేటర్లు మేడి తిరుపతి, నగునూరి రవికుమార్, సేవా శిక్షకులు పాల్గొన్నారు.

బోనమెత్తిన మహిళలు

ముస్తాబాద్ (జనంసాక్షి):ముస్తాబాద్ మండల కేంద్రంలో స్వయంభు శ్రీ పులి చేరుకుంట మైసమ్మ అమ్మవారి ప్రథమ వార్షికోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు. మూడు రోజులపాటు జరిగే ఈ వేడుకలను ప్రజలు అత్యంత భక్తిశ్రద్ధలతో , ప్రత్యేక పూజలతో అమ్మవారి ఆశీస్సులు తీసుకోవడం జరుగుతుంది. అన్నదాన కార్యక్రమం, బోనాలు సమర్పణ కార్యక్రమం ఎంతో ఘనంగా నిర్వహించారు. మహిళలు బోనాలను ప్రత్యేకంగా అలంకరించి , డప్పు చప్పులతో, పోతరాజుల ఆటపాటలతో గ్రామదేవతలకు బోనాలను సమర్పించారు. ప్రజలందరూ పిల్లపాపలతో, సుఖసంతోషాలతో, పాడిపంటలతో వర్ధిల్లాలని, గ్రామ దేవతల ఆశీస్సులు ప్రజలందరి పై ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ముస్తాబాద్ గ్రామ ప్రజలు, పులి చేరుకుంటా ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

11 నుంచి ఇందిరమ్మ ఇళ్లకు శ్రీకారం

ఈ సమావేశంలో ఉన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీ లను అమలు చేసేందుకు చర్యలు తీసుకుంటోంది. ఎన్నికల సమయంలో 6 గ్యారంటీల్లో భాగంగా హామీ ఇచ్చిన ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని ప్రారంభించాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. మార్చి 11న కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పథకానికి శ్రీకారం చుట్టనుంది. ఇందుకు సంబంధించి నిబంధనలు, విధి విధానాలు రూపొందించాలని అధికారులను తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. ఇదివరకే సొంత స్థలం ఉన్న వారికైతే ఇంటి నిర్మాణం కోసం రూ.5 లక్షల రూపాయలు అందించనున్నారు. ఇంటి స్థలం లేని నిరుపేదలకు స్థలంతో పాటు నిర్మాణానికి రూ.5 లక్షలు అందించాలని తెలంగాణ ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. ఈ నెల 11న ఇందిరమ్మ ఇండ్ల పథకం ప్రారంభించాలని సీఎం రేవంత్ రెడ్డి నిర్ణయం తీసుకున్నారు. అందుకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం ఆరు గ్యారంటీల అమలులో భాగంగా ఈ పథకాన్ని ప్రారంభించనున్నారు. ఇందిరమ్మ ఇండ్ల పథకానికి సంబంధించిన మార్గదర్శకాలపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ప్రభుత్వ పథాన కార్యదర్శి శాంతికుమారి, ఆర్ అండ్ బీ ముఖ్య కార్యదర్శి శ్రీనివాసరాజు, ఇతర అధికారులు ఇందులో పాల్గొన్నారు. ÷ాష్ట్రంలో ఇల్లు లేని నిరుపేద అర్హులందరికీ ఈ పథకం వర్తింపజేయాలని సీఎం రేవంత్ రెడ్డి అధికారులకు సూచించారు. అందుకు అనుగుణంగా విధి విధానాలను తయారు చేయాలన్నారు. ప్రజా పాలనలో నమోదు చేసుకున్న అర్హులందరికీ ముందుగా ప్రాధాన్యమివ్వాలని అన్నారు. గత ప్రభుత్వం డబుల్ ఇండ్ల నిర్మాణంలో చేసిన తప్పులు జరగకుండా, అసలైన అర్హులకు లబ్ది జరిగేలా చూడాలని అధికారులను అప్రమత్తం చేశారు. ముందుగా ఒక్కో నియోజకవర్గానికి 3500 ఇళ్లను మంజూరు చేయాలని సూచనప్రాయంగా నిర్ణయం తీసుకున్నారు. దశల వారీగా నిరుపేదల సొంత ఇంటి కల నెరవేర్చడం తమ ప్రభుత్వ సంకల్పమని రేవంత్ అన్నారు. ఇందిరమ్మ ఇళ్ల పథకంలో ఇంటి స్థలం ఉన్న వారికి అదే స్థలంలో కొత్త ఇంటి నిర్మాణానికి రూ.5 లక్షలు ఇస్తారు. ఇల్లు లేని నిరుపేదలకు ఇంటి స్థలంతో పాటు రూ.5 లక్షలు అందిస్తారు. ఏయే దశల్లో ఈ నిధులను విడుదల చేయాలనే నిబంధనలను సిద్ధం చేయాలని ముఖ్యమంత్రి అధికారులకు సూచించారు. లబ్దిదారులకు అందాల్సిన నిధులు దుర్వినియోగం కాకుండా కట్టుదిట్టమైన మార్గదర్శకాలు రూపొందించాలని చెప్పారు. సొంత జాగాలో ఇల్లు కట్టుకునే వారికి పలు రకాల ఇంటి నమూనాలు, డిజైన్లను తయారు చేయించాలని సీఎం రేవంత్ రెడ్డి సూచించారు. లబ్దిదారులు సొంత ఇల్లు తనకు అనుగుణంగా నిర్మాణం చేపట్టినప్పటికీ తప్పనిసరిగా ఒక వంటగది, టాయిలెట్ ఉండేలా చూడాలన్నారు. ఇంటి నిర్మాణాలను పర్యవేక్షించే బాధ్యతలను వివిధ శాఖల్లో ఉన్న ఇంజనీరింగ్ విభాగాలకు అప్పగించాలని సీఎం సూచించారు. జిల్లా కలెక్టర్ల అధ్వర్యంలో ఇంజనీరింగ్ విభాగాలకు ఈ బాధ్యతలను ఇవ్వాలని చెప్పారు.

మత్స్య గిరింద్ర స్వామి దేవాలయంలో జర్నలిజం విద్యార్థుల ప్రత్యేక పూజలు

శంకరపట్నం, మార్చి 2(జనంసాక్షి):దశావతారాలు యొక్క అవతారమైన శ్రీ మత్స్య గిరింద్ర స్వామి దేవాలయాన్ని జర్నలిజం విద్యార్థులు క్షేత్రస్థాయిలో పర్యటన చేసి ప్రత్యేక పూజలు శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ హనుమ కుమార్ మాట్లాడారు.పౌరాణిక, చారిత్రక ,ఆధ్యాత్మిక, పర్యాటక, ప్రాంతంగా ఇప్పుడిప్పుడే అభివృద్ధిలోకి కరీంనగర్ జిల్లా, మానకొండూరు నియోజకవర్గం, శంకరపట్నం మండలంలోని కొత్తగట్టు గ్రామంలో గల మత్స్య గిరీంద్ర స్వామి స్వామి దేవాలయాన్ని హుజురాబాద్ మండలంలోని సింగపూర్ గ్రామంలో గల వి .ఎస్ . ఆర్. డిగ్రీ కళాశాల జర్నలిజం విభాగం విద్యార్థులు క్షేత్ర పర్యటనలో భాగంగా,పర్యాటక ప్రాంతాల అధ్యయనంలో భాగంగా సందర్శించారని, తెలిపారు. ప్రిన్సిపాల్ డాక్టర్ . వి .వి .ఎన్. హనుమకుమార్, జర్నలిజం అధ్యాపకులు లింగ బత్తిని మల్లేశం, అధ్యాపకులు జర్నలిజం విద్యార్థులు తదితరులు ఉన్నారు.

కంటోన్మెంట్ భూములు ఇక తెలంగాణకే..

రాష్ట్ర ప్రభుత్వానికి అప్పగిస్తూ కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం

రక్షణశాఖ భూమిని బదిలీ చేస్తూ ఆదేశాలు జారీ

44వ నెంబరు జాతీయ రహదారి (కామారెడ్డి మార్గంలో), ఒకటో నెంబరు రాష్ట్ర రహదారి (సిద్దిపేట మార్గంలో) ఎలివేటెడ్ కారిడార్లు, టన్నెళ్ల నిర్మాణం ద్వారా ప్రజలకు చాలా సౌకర్యం కలగనుంది. మౌలికవసతుల కల్పన ద్వారా ప్రజాజీవనాన్ని సులభతరం చేసేందుకు గత పదేళ్లుగా ప్రధానమంత్రి మోదీ దేశ ప్రజలకు అందిస్తున్న గ్యారంటీకి ఇదొక ఉదాహరణ అంటూ కొనియాడారు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి. కంటోన్మెంట్ బోర్డు భూములు ఇచ్చిన ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌కు ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు కేంద్ర మంత్రి. అసలు జంటనగరాల్లో కంటోన్మెంట్ కలహం ఈ నాటిది కాదు. ఏళ్లుగా అక్కడి ప్రజలు నరకం చూస్తున్నారు. ఎప్పుడూ రోడ్లు మూస్తారో తెలియదు. ఎప్పుడు తెరుస్తారో తెలియదు. వాళ్లు చెప్పిందే శాసనం. చేసిందే శాసనం అన్నట్టుగా ఉంటుంది పరిస్థితి. కంటోన్మెంట్ రోడ్లు తెరిస్తే భాగ్యం.. లేదంటే చుట్టుపక్కల జనాల దౌర్భాగ్యం. కంటోన్మెంట్ రహదారులు తెలిచి ఉంటే%్రా% ఎర్లీ జర్నీ%్రా% లేదంటే లేట్ జర్నీ. దీనికి అలవాటు పడిపోయారు జనం. గతంలో కంటోన్మెంట్ ఏరియాపై రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాల మధ్య మాటల తూటాలు సైతం పేలాయి. దాదాపు 10వేల ఎకరాలు విస్తరించిన కంటోన్మెంట్ ఏరియాలో మూడు వేల ఎకరాల స్థలంలో సాధారణ ప్రజలు నివాసం ఉంటున్నారు. మిగతా ఏడు వేల ఎకరాల స్థలం ఆర్మీ, రైల్వే, కంటోన్మెంట్ బోర్డ్ పరిధిలో ఉంటుంది. రోజు లక్ష మంది వరకు కంటోన్మెంట్ రోడ్ ద్వారా ప్రయాణం చేస్తుంటారు. నగరం నడిబొడ్డున ఉన్నా%్రా% అభివృద్ధికి మాత్రం చాలా ఉన్నామని కంటోన్మెంట్ పరిసర ప్రజలు చెబుతున్నారు. ప్రజా సమస్యలను దృష్టిలో పెట్టుకుని కేంద్ర ప్రభుత్వం ముందుకొచ్చింది. కంటోన్మెంట్ పరిధిలోని భూములను రాష్ట్ర ప్రభుత్వానికి అప్పగిస్తూ నిర్ణయం తీసుకుంది.

హూతీల దాడుల్లో నీట మునిగిన తొలి వాణిజ్య నౌక

న్యూయార్క్(జనంసాక్షి):వాణిజ్య నౌకలే లక్ష్యంగా యెమెన్‌కు చెందిన హూతీ తిరుగుబాటుదారులు దాడులకు తెగబడుతోన్న విషయం తెలిసిందే. ఫిబ్రవరి 18న బాబ్-అల్-మండెబ్ జలసంధి వద్ద దాడికి గురైన ఓ వాణిజ్య నౌక తాజాగా ఎర్ర సముద్రం లో మునిగిపోయింది.ప్రపంచ వాణిజ్యానికి కీలకమైన ఈ జలమార్గంలో నెలలతరబడి సాగుతోన్న దాడుల్లో మునిగిపోయిన మొదటి ఓడ ఇదే. యెమెన్ ప్రభుత్వం, ప్రాంతీయ సైనిక అధికారి ఈవిషయాన్ని ధ్రువీకరించారు.బలీజ్ దేశపు జెండాతో వెళ్తున్న 'ఎంవీ రూబీమర్'పై దాడి జరిగిన 12 రోజులకు సిబ్బంది వదిలిపెట్టేశారు. దాన్ని ఓడరేవుకు తరలించేందుకు ప్రణాళికలూ రూపొందించారు. అయితే.. నౌక క్రమంగా ఉత్తరం వైపు కొట్టుకుపోయి నీట మునిగింది. ఇదిలాఉండగా.. ఎర్ర సముద్రంలో హూతీలు దాడులను ఆపకపోవడంతో అగ్రరాజ్య సంకీ

సెంట్రల్ కాంట్రాక్ట్ నుంచి ఇషాన్ ఔట్

భారత యంగ్ క్రికెటర్ ఇషాన్ కిషన్‌ను బీసీసీఐ వార్షిక కాంట్రాక్ట్ జాబితా నుంచి తొలగించడంతో అతని భవిష్యత్తు ప్రమాదంలో పడింది. కిషన్ మానసిక అలసట కారణంగా దక్షిణాఫ్రికాతో టెస్ట్ సిరీస్ నుంచి వైదొలిగాడు. ఇంగ్లాండ్‌తో జరిగిన టెస్ట్ సిరీస్‌కు కూడా దూరమయ్యాడు. జాతీయ జట్టుకు ఆడేందుకు అనుమతించకపోతే దేశవాళీ క్రికెట్‌లో తమ రాష్ట్ర జట్లకు ప్రాతినిధ్యం వహించే ఆటగాళ్లను అనుమతించాలని బీసీసీఐ ఉత్తర్వులు జారీ చేసింది. అయితే, ఇషాన్ దీనిని పట్టించుకోలేదు. పాండ్యా సోదరులతో కలిసి ఐపిఎల్ 2024 కోసం సిద్ధం చేయడానికి బరోడాకు బయలుదేరాడు. కిషన్ ప్రవర్తనపై ఆగ్రహం వ్యక్తం చేసిన బీసీసీఐ అతడిని వార్షిక ఒప్పందం నుంచి తప్పించింది. బరోడాతో జరిగిన రంజీ ట్రోఫీ క్వార్టర్ ఫైనల్‌లో ముంబై తరపున ఆడనందుకు ఇషాన్ కిషన్ మాత్రమే కాకుండా శ్రేయాస్ అయ్యర్ కూడా బిసిసిఐ నుంచి తీవ్రమైన చర్యను ఎదుర్కొన్నాడు. ఇద్దరూ వారి కాంట్రాక్ట్‌ల నుంచి తొలగించబడ్డారు. స్టార్ ఆటగాళ్లను తొలగించడానికి బీసీసీఐ స్పష్టమైన కారణాన్ని వెల్లడించలేదు. కానీ, ఆటగాళ్లను కాంట్రాక్ట్‌కు పరిగణించలేదని ధృవీకరించింది. ఇప్పుడు, ESPNCricnfo లో ఒక నివేదిక ప్రకారం, బిసిసిఐ ఇంగ్లాండ్‌తో టెస్ట్ సిరీస్ సందర్భంగా ఇషాన్ కిషన్‌ను సంప్రదించినట్లు తెలుస్తోంది. ఇంగ్లండ్‌తో జరిగే టెస్టు సిరీస్‌లో ఆడాలని కిషన్‌ను బీసీసీఐ కోరింది. కానీ, వికెట్ కీపర్-బ్యాటర్ దీనికి కూడా నో చెప్పాడంట. టెస్టు క్రికెట్ ఆడేందుకు ఇంకా సిద్ధంగా లేనంటూ చెప్పినట్లు తెలుస్తోంది. కిషన్ నిరాకరించిన తర్వాత, బోర్డు కేఎస్ భరత్‌కు బ్యాకప్ వికెట్ కీపర్‌గా ధ్రువ్ జురెల్‌ను ఎంపిక చేసింది.మార్చి 7 నుంచి భారత్-ఇంగ్లండ్ ఐదో టెస్టు మ్యాచ్ ప్రారంభం కానుంది. కేఎల్ రాహుల్ ఈ మ్యాచ్‌కు దూరమయ్యాడు. రాహుల్ ఇంకా ఫిట్‌నెస్‌ను తిరిగి పొందకపోవడంతో ఆటకు దూరంగా ఉన్నాడు. క్వాడ్రిస్ప్స్ స్నాయువు గాయంపై నిపుణుల అభిప్రాయాన్ని తీసుకోవడానికి రాహుల్ లండన్ వెళ్లాడు. అలాగే, నాలుగో టెస్టు నుంచి విశ్రాంతి తీసుకున్న పేసర్, వైస్ కెప్టెన్ జస్ప్రీత్ బుమ్రా ఐదో టెస్టుకు తిరిగి ప్లేయింగ్ ఎలెవన్‌లోకి రానున్నాడు.

ఎన్నికల్లో పోటీ చేయడం లేదు: యువరాజ్

వచ్చే లోక్‌సభ ఎన్నికల్లోతాను పోటీ చేయనున్నట్టు మీడియాలో వచ్చిన వార్తలను భారత స్టార్ క్రికెటర్ యువరాజ్ సింగ్ ఖండించారు. పంజాబ్‌లోని గురుదాస్‌పూర్ నియోజక వర్గం నుండి బీజేపీ తరపున పోటీదారుగా యువరాజ్ పేరు ఉన్నట్టు ఇటీవల వార్తలు వ్యాపించారు. అయితే రెండుసార్లు ప్రపంచ కప్ విజేత అయిన యువరాజ్.. ఈ వార్తలను ఖండించారు. యువరాజ్ తన యువికెన్ ఫౌండేషన్ ద్వారా సేవలు కొనసాగిస్తానని చెప్పాడు. "మీడియా నివేదికలకు విరుద్ధంగా, నేను గురుదాస్‌పూర్ నుండి ఎన్నికల్లో పోటీ చేయడం లేదు" అని యువరాజ్ పోస్ట్‌లో రాశాడు. రాజకీయాల కన్నా ప్రజలకు సాయం చేయడమే తనకు ఇష్టం అని, 'యువీకెన్' ఫౌండేషన్ ద్వారా.. తన దాతృత్వ ప్రయత్నాలను కొనసాగించేందుకు కట్టుబడి ఉన్నట్టు పునరుద్ఘటించాడు. భారత మాజీ క్రికెటర్ యువరాజ్? సింగ్, తన తల్లి షబ్నమ్ సింగ్‌తో కలిసి ఇటీవలే కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీని కలిశారు. అప్పటి నుంచి ఆయన రాజకీయ ప్రవేశంపై విపరీతంగా చర్చలు జరిగాయి. గురుదాస్‌పూర్ నుంచి ఆయన పోటీ చేస్తారనే ఊహాగానాలు జోరుగా సాగాయి.

జేమ్స్ అండర్సన్ ముందు పలు రికార్డులు!

భారత్-ఇంగ్లండ్ జట్ల మధ్య గురువారం నుంచి 5వ టెస్టు మ్యాచ్ ప్రారంభం కానుంది. ధర్మశాలలో జరిగే ఈ మ్యాచ్ లో ఇంగ్లండ్ పేసర్ జేమ్స్ అండర్సన్ రాణిస్తే మూడు రికార్డులు లిఖించే అవకాశం ఉంది. ఆ రికార్డులు ఏంటో ఇప్పుడు చూద్దాం.. ఇంగ్లండ్‌తో జరిగిన 5 మ్యాచ్‌ల టెస్టు సిరీస్‌ను టీమిండియా 3-1 తేడాతో కైవసం చేసుకుంది. తొలి మ్యాచ్‌లో ఇంగ్లండ్ విజయం సాధించగా, మిగిలిన మూడు మ్యాచ్‌ల్లో భారత్ వరుసగా విజయం సాధించింది. ఇప్పుడు 5వ మ్యాచ్‌కి ఇరు జట్లు ధర్మశాలలో తలపడేందుకు సిద్ధమయ్యాయి.700 వికెట్ల ప్రపంచ రికార్డు: టీమిండియాతో జరిగే ఈ మ్యాచ్‌లో జేమ్స్ అండర్సన్ 2 వికెట్లు తీస్తే టెస్టు క్రికెట్‌లో 700 వికెట్లు తీసిన ప్రపంచ రికార్డు హోల్డర్‌గా నిలిచాడు జేమ్స్ అండర్సన్. 186 టెస్టు మ్యాచ్‌ల నుంచి మొత్తం 698 వికెట్లతో అండర్సన్ టెస్టు క్రికెట్‌లో అత్యధిక వికెట్లు తీసిన మూడో బౌలర్‌గా నిలుస్తాడు.150 వికెట్ల ఘనత: భారత్‌పై టెస్టు క్రికెట్‌లో 150 వికెట్లు తీయడానికి జేమ్స్ అండర్సన్‌కు కేవలం 3 వికెట్లు మాత్రమే అవసరం. టీమిండియాపై 38 టెస్టు మ్యాచ్‌లు ఆడిన జిమ్మీ.. ఇప్పటివరకు 147 వికెట్లు పడగొట్టాడు. 250 వికెట్ల రికార్డు: విదేశీ పిచ్‌లపై 250 టెస్టు మ్యాచ్‌లు పూర్తి చేసేందుకు అండర్సన్‌కు ఇంకా 8 వికెట్లు అవసరం. టీమిండియాతో జరుగుతున్న చివరి టెస్టు మ్యాచ్‌లో ఎనిమిది వికెట్లు పడగొట్టితే ప్రత్యేక రికార్డు లిఖించవచ్చు. 41 ఏళ్ల వయసులో కూడా ఫిట్‌గా కనిపిస్తూ ప్రపంచ రికార్డ్‌కు చేరువలో ఉన్నాడు. ధర్మశాలలో భారత్‌తో జరుగుతున్న చివరి టెస్టు మ్యాచ్‌లో 2 వికెట్లు పడగొటితే.. 700 వికెట్లు తీసి ప్రత్యేక ఫీట్ సాధించిన లిస్టులో చేరుతాడు.

టెస్టుల్లో చరిత్ర సృష్టించిన ఐర్లాండ్

పసికూన ఐర్లాండ్ కొత్త చరిత్ర సృష్టించింది. టెస్టుల్లో తొలి విజయాన్ని నమోదు చేసింది. దుబాయ్ వేదికగా అఫ్గానిస్తాన్ తో జరిగిన ఏకైక టెస్టులో ఐర్లాండ్ 6 వికెట్లతో ఘన విజయం సాధించింది. 2018లో టెస్ట్ హోదా పొందిన ఐర్లాండ్.. ఆరేళ్ల నిరీక్షణకు తెరదించి తొలి విజయాన్ని సాధించింది. ఈ మ్యాచ్లో ఆఫ్ఘాన్ పై పూర్తి ఆధిపత్యం ప్రదర్శించింది. 111 పరుగుల స్వల్ప లక్ష్యంతో బరిలోకి దిగిన పసికూన ఐర్లాండ్ 31.3 ఓవర్లలో 4 వికెట్లు మాత్రమే కోల్పోయి లక్ష్యాన్ని ఛేదించింది.

ఆండీ బాల్ బిర్నీ (58 నాటౌట్‌బీ 96 బంతుల్లో 5 ఫోర్లు) చివరి వరకు ఉండి తమ జట్టును విజయతీరాలకు చేర్చాడు. అతనికి లోర్కాన్ టక్కర్ (27 నాటౌట్) మంచి సహకారం అందించాడు. అంతకుముందు బ్యాటింగ్ చేసిన అఫ్గానిస్తాన్ రెండో ఇన్నింగ్స్ 218 పరుగులకు ఆలౌటైంది. కెప్టెన్ హష్మతుల్లా షాహిదీ (55), గుర్బాజ్ (46), నూర్ అలీ జద్రాన్ (32) రాణించారు. ఇక తొలి ఇన్నింగ్స్ లో అఫ్గాన్ 155 పరుగులకే కుప్పకూలగా.. తర్వాత ఐర్లాండ్ తమ మొదటి ఇన్నింగ్స్ లో 263 పరుగులకు ఆలౌటైంది. దీంతో ఐరిష్ జట్టుకు 108 పరుగుల ఆధిక్యం లభించింది. ఇక ఈ మ్యాచ్లో 8 వికెట్లతో సత్తా చాటిన ఐర్లాండ్ బౌలర్ మార్క్ అడైర్కు ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్ అవార్డు వరించింది.

తేలనున్న రిషబ్ పంత్ భవితవ్యం

టీమిండియా స్టార్ వికెట్ కీపర్ బ్యాట్స్‌మెన్ రిషబ్ పంత్ 2022 నుంచి క్రికెట్ ఫీల్డ్‌కు దూరంగా ఉంటున్నాడు. కారు ప్రమాదం తర్వాత త్వరగా కోలుకున్న రిషబ్ పంత్, ఇప్పుడు రాబోయే 2024 సీజన్‌లో ఢిల్లీ క్యాపిటల్స్ తరపున ఆడబోతున్నాడు. దీని కోసం అభిమానులతో పాటు టీమ్ మేనేజ్‌మెంట్ కూడా ఎదురుచూస్తున్నారు. అయితే దీనికి ముందు, ఢిల్లీ క్యాపిటల్స్ క్రికెట్ డైరెక్టర్‌గా పనిచేస్తున్న సౌరవ్ గంగూలీ కీలక అప్‌డేట్ ఇచ్చారు. టైమ్స్ ఆఫ్ ఇండియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఢిల్లీ క్యాపిటల్స్ డైరెక్టర్ సౌరవ్ గంగూలీ మాట్లాడుతూ.. తాను ఫిట్‌గా ఉన్నట్లు ప్రకటించుకోవడానికి అన్ని ప్రయత్నాలు చేశాడు. అందుకే నేషనల్ క్రికెట్ అకాడమీ అతనికి ఫిట్‌నెస్ క్లియరెన్స్ ఇస్తుంది. రిషబ్ పంత్ ఫిట్‌నెస్ పరీక్ష మార్చి 5న (అంటే 48 గంటల తర్వాత) జరగనుంది. దీని తర్వాత మాత్రమే మేం పంత్ కెప్టెన్సీ కోసం బ్యాకప్ ఎంపికను పరిశీలిస్తామం. కాబట్టి మేం పెద్దగా హైప్ సృష్టించడం లేదు. అతని ఫిట్‌నెస్ క్లియరెన్స్ కోసం ఎదురు చూస్తున్నాం' అంటూ చెప్పుకొచ్చాడు.సౌరవ్ గంగూలీ ఇంకా మాట్లాడుతూ.. మరి పంత్ ఎలా చేస్తాడో చూడాలి. అతను ఫిట్‌నెస్ పరీక్షలో ఉత్తీర్ణత సాధించిన తర్వాత మాత్రమే అతను ఢిల్లీ క్యాపిటల్స్ క్యాంపులో చేరగలడు. అందువల్ల మనం పెద్దగా అంచనా వేయలేం. వికెట్ కీపింగ్ విషయానికి వస్తే, మాకు కుమార్ కుషాగ్రా, రికీ భుయ్, షాయ్ హోప్, ట్రిస్టన్ స్టబ్స్ వంటి అద్భుతమైన ఎంపికలు కూడా ఉన్నాయంటూ చెప్పుకొచ్చాడు.రిషబ్ పంత్ 2022 సంవత్సరం చివరిలో డిసెంబర్ నెలలో ఢిల్లీ నుంచి రూర్కీ ఇంటికి వెళ్తుండగా ఘోర కారు ప్రమాదం జరిగిన సంగతి తెలిసిందే. ఈ ఘటన నుంచి పంత్ ప్రాణం తృటిలో బయటపడింది. కానీ, ప్రమాదంలో పంత్ తీవ్రంగా గాయపడ్డాడు. అనేక శస్త్రచికిత్సల తర్వాత, అతను మళ్లీ మైదానంలోకి రావాలని ప్లాన్ చేశాడు. పంత్ గత రెండేళ్లుగా క్రికెట్ ఫీల్డ్‌కు దూరంగా ఉన్నాడు. అతని పునరాగమనం కోసం అభిమానులందరూ ఎదురుచూస్తున్నారు. మార్చి 22 నుంచి ప్రారంభమయ్యే ఐపిఎల్ 2024 సీజన్‌లో ఢిల్లీ క్యాపిటల్స్ మొదటి మ్యాచ్ మార్చి 23న జరగనుంది. ఈ మ్యాచ్‌లో పంత్ పునరాగమనం చేస్తారని అందరూ ఎదురు చూస్తున్నారు.

ఆసీస్ కెప్టెన్ ప్యాట్ కమిన్స్ అరుదైన రికార్డు

ఆస్ట్రేలియా కెప్టెన్ ప్యాట్ కమిన్స్ అరుదైన ఫీట్ సాధించాడు. కంగారూ జట్టు సారథిగా 100 వికెట్లు పడ గొట్టాడు. న్యూజిలాండ్ తో జరుగుతున్న తొలి టెస్టులో డారిల్ మిచెల్ ను ఔట్ చేసిన కమిన్స్ 100 వికెట్ ఖాతాలో వేసుకున్నాడు. దాంతో ఈ ఘనతకు చేరువైన పదో కెప్టెన్ గా కమిన్స్ రికార్డు సృష్టించాడు. అతడి కంటే ముందు భార త మాజీ కెప్టెన్ కపిల్ దేవ్, దక్షిణాఫ్రికా ఆల్ రౌండర్ షాన్ పొలాక్, పాకిస్థాన్ మాజీ పేసర్ వసీమ్ అక్రమ్, వెస్టిండీస్ ఆల్ రౌండర్ జేసన్ హోల్డర్లు ఈ ఫీట్ సాధించారు. కెప్టెన్గా వందకు పైగా వికెట్లు తీసిన ఆటగాళ్ల జాబితాలో పాక్ మాజీ సారథి ఇమ్రాన్ ఖాన్ అగ్రస్థానంలో కొనసాగుతు న్నాడు. ఇమ్రాన్ 71 ఇన్నింగ్స్ లో 187 వికెట్లు తీశాడు. కపిల్ దేవ్ 58 ఇన్నింగ్స్ ల్లో 111 వికెట్లు తీయగా.. షాన్ పొలాక్ 50 ఇన్నింగ్స్ ల్లో 103 వికెట్లు పడగొట్టాడు. కమిన్స్ నాయకత్వంలో ఆసీస్ సంచలన విజయాలు సాధించింది. 2023లో ప్రపంచ టెస్టు చాంపియన్‌షిప్ ఫైనల్‌కు దూసుకెళ్లింది. ఓవల్ వేదికగా జరిగిన ఫైనల్లో భారత జట్టును ఓడించిన కమిన్స్ సేన టెస్టు గదను సొంతం చేసుకుంది. అనంతరం వన్డే వరల్డ్ కప్‌లోనూ టీమిండియను చిత్తు చేసి ఆరోసారి విశ్వ విజేతగా అవతరించింది.

న్యూ హాలీవుడ్ ప్రాజెక్ట్ ప్రకటించిన గ్లోబల్ స్టార్ ప్రియాంక చోప్రా

గ్లోబల్ స్టార్ ప్రియాంక చోప్రా శనివారం తన న్యూ హాలీవుడ్ ప్రాజెక్ట్‌ను ప్రకటించారు. న్యూ మూవీ ది బ్లఫ్‌లో ఆమె బాలీవుడ్ నటుడు, ది బాయ్స్ యాక్టర్ కార్ల్ అర్బన్‌కు జోడీగా నటించనున్నారు. ఈ మూవీకి సంబంధించిన వివరాలను ప్రియాంక చోప్రా ఇన్‌స్టాగ్రాంలో షేర్ చేశారు. ఈ పోస్ట్‌ను ఆమె తన ఇన్‌స్టాగ్రాం స్టోరీస్‌లోనూ షేర్ చేశారు. ఈ పోస్ట్‌ను ప్రియాంక చోప్రా భర్త, అమెరికన్ సింగర్ నిక్ జొనాస్ రీషేర్ చేస్తూ ఫైర్ ఎమోజీలను పోస్ట్ చేశారు. ప్రియాంక పోస్ట్‌పై ఓ యూజర్ స్పందిస్తూ ప్రియాంకను తన క్వీన్‌గా పేర్కొంటూ నిన్ను చూసి గర్వంగా ఫీలవుతున్నా అని రాసుకొచ్చారు.

కార్ల్ అర్బన్‌తో జట్టు కడుతున్నారా ఓ మైగాడ్ అని మరో యూజర్ కామెంట్ చేశారు. ది బ్లఫ్ మూవీని ఏజీబీఓ స్టూడియోస్, అమెజాన్ ఎంజీఎం స్టూడియోస్ సంయుక్త భాగస్వామ్యంతో తెరకెక్కిస్తున్నాయి. ఫ్రాంక్ ఈ ఫ్లవర్స్ ఈ ప్రతిష్టాత్మక మూవీకి దర్శకత్వ బాధ్యతలు చేపట్టారు.

శశివదనే చిత్రం నుంచి పాట విడుదల

'పలాస 1978'లో అద్భుతమైన నటనతో అందరి ప్రశంసలు అందుకున్న రక్షిత్ అట్లూరి కథానాయకుడిగా నటించిన చిత్రం 'శశివదనే'. కోమలి ప్రసాద్ కథానాయికగా నటిస్తోంది. 'మనసులో పుట్టే ప్రేమ మచ్చలేని దైతే ఆ ప్రేమకు మరణం కూడా మనతోనే' అంటూ హృదయాన్ని హత్తుకునే గ్రామీణ నేపథ్యంలో ప్రేమ కథాంశంగా తెరకెక్కిన ఈ చిత్రం ఏప్రిల్ 5న గ్రాండ్ రిలీజ్ అవుతోంది. ఇప్పటికే విడుదలైన ఈ మూవీ పాటలు, టీజర్‌కు అమేజింగ్ రెస్పాన్స్ వచ్చింది. ఈ నేపథ్యంలో మేకర్స్ ఈ సినిమా నుంచి 'ఏమిటో ఏమిటో..' అనే పాటను విడుదల చేశారు. హీరోయిన్‌పై మనసుపడ్డ హీరో తన మనసులో చేలరేగె భావాలను పాట రూపంలో వ్యక్తం చేసే క్రమంలో పాట వచ్చే సందర్భంగా అనిపిస్తోంది. అదేంటో తెలుసుకోవాలంటే సినిమా రిలీజ్ వరకు ఆగాల్సిందే అంటున్నారు దర్శక నిర్మాతలు. పి.వి.ఎన్.ఎస్.రోహిత్ పాడిన ఈ పాటను కరుణాకర్ అడిగర్ల రాశారు. శరవణ వాసుదేవన్ ఈ చిత్రానికి సంగీతాన్ని అందించారు. బిరీ నాయుడు సమర్పణలో ఫిల్మ్ కంపెనీ, స్టూడియోస్ ప్రైవేట్ లిమిటెడ్ బ్యానర్స్‌పై అహితేజ బెల్లంకొండ, అభిలాష్ రెడ్డి గోదాల ఈ చిత్రాన్ని నిర్మించారు. రైటర్, డైరెక్టర్ సాయి మోహన్ ఉబ్బన సినిమాను తెరకెక్కించారు. ఇప్పటి వరకు వచ్చిన మూవీ కంటెంట్ తో.. ఈ ప్రేమకథా చిత్రంలో గోదావరి జిల్లాల అందాలను ఎలా చూపించబోతోన్నారు అనే దానిపై ఓ స్పష్టత వచ్చింది. ఈ చిత్రంలో రంగస్థలం మహేష్, శ్రీమాన్, జబర్దస్త్ బాబీ, ప్రవీణ్ యండమూరి మరియు దీపక్ ప్రిన్స్ కీలక పాత్రలు పోషించారు.

మళ్లీ ఒకప్పటి ప్రొఫెషన్‌లోకి

శృతిహాసన్ ఇప్పుడు పాన్ ఇండియా హీరోయిన్ అయిపోయింది. గతేడాది చిరు, బాలయ్యతో మొదలుపెట్టి.. చివర్లో ప్రభాస్ 'సలార్'తో హిట్ కొట్టి 2023ని ముగించింది. ప్రస్తుతానికైతే కొత్త మూవీస్ ఏం చేయట్లేదు. అలా అని ఖాళీగా లేదని చెప్పాచ్చు. అప్పుడెప్పుడో పక్కనబెట్టేసిన పాత ప్రొఫెషన్‌ని తిరిగి ఇప్పుడు మొదలుపెట్టేసింది.

విలక్షణ నటుడు కమల్ హాసన్ వారసురాలిగా శ్రుతిహాసన్ చాలామందికి తెలుసు. గాయనిగా కెరీర్ ప్రారంభించిన ఈమె.. హీరోయిన్ కాకముందు పలు ప్రైవేట్ ఆల్బమ్ సాంగ్స్ చేసింది. తండ్రి కమల్ 'ఉన్నైపోల ఒరువన్' సినిమాతో సంగీత దర్శకురాలు అయింది. ఆ తర్వాత నటిగా మారడంతో పాడటాన్ని పక్కనబెట్టేసింది.

తాజాగా ఇప్పుడు మరోసారి తనలోని సింగర్‌ని శ్రుతిహాసన్ బయటకు తీయబోతుంది. జయం రవి, నిత్యామేనన్ నటిస్తున్న ఓ తమిళ సినిమాకు ఏఆర్ రెహమాన్ సంగీతమందిస్తున్నారు. ఇందులో 'కాదలిక్క నేరమిల్లై' అనే పాటని శ్రుతిహాసన్ పాడనుంది. అలా యాక్టింగ్ పరంగా ఛాన్సులు రాకపోతేనేం.. మళ్లీ సింగర్‌గా బిజీ అయిపోతోంది.

దేశభక్తితో తెరకెక్కిన చిత్రం ఆర్టికల్ 370



యామీ గౌతమ్ ప్రధాన పాత్రలో ఆదిత్య సుహాస్ జంభాలె తెరకెక్కించిన చిత్రం 'ఆర్టికల్ 370' ఫిబ్రవరి 23న ప్రేక్షకుల ముందుకు వచ్చింది. ఈ సినిమాపై కొన్ని దేశాలు నిషేధం విధించడం చర్చనీయాంశం అయిన విషయం తెలిసిందే. కొన్ని సన్నివేశాలు ఆందోళనకరమైన ధోరణిలో ఉన్నాయ ని అందుకే నిషేధించినట్టు సమాచారం. తాజాగా ఓ ఇంటర్వ్యూలో ఈ వార్తలపై స్పందించిన యామీ గౌతమ్ 'ఆర్టికల్ 370' దేశంపై ఉన్న భక్తితో తెరకెక్కించిన సినిమా అని తెలిపారు. 'సినిమా చూడకుండానే తీర్పు చెప్పేవారు ఉంటారు. కానీ ఆర్టికల్ 370 నిషేధాన్ని మేము ఊహించలేదు. ఇందులో ఆందోళనకరమైన సన్నివేశాలు లేవు. ప్రేరణ కలిగించే వాస్తవ సంఘటనల ఆధారంగా ఈ చిత్రం రూపొందింది. మంచి సినిమా చూసి ఇంటికి వెళ్తున్నామన్న అనుభూతి ప్రేక్షకులకు కలుగుతుంది. అది మా చిత్రబృందానికి ఎంతో ఆనందాన్ని ఇస్తుంది. సినిమా చూశాక తీర్పు చెప్పాలి కానీ ముందే ఎలా ఓ నిర్ణయానికి వస్తారు? ఈ సినిమా కశ్మీర్ అభివృద్ధికి తోడ్పడుతుంది. ప్రచారం కోసం చేసింది కాదు' అని యామీ గౌతమ్ వెల్లడించారు.కశ్మీర్‌లో జరిగిన పరిస్థితుల ఆధారంగా ఈ సినిమాను తెరకెక్కించారు. ఇందులో యామీగౌతమ్ ఇంటెలిజెన్స్ ఏజెంట్‌గా యాక్షన్ అవతారంలో నటించారు. ప్రియమణి కీలక పాత్రలో కనిపించారు. ఈ సినిమా ప్రేక్షకుల ప్రశంసలు అందుకుంటోంది.

భర్తను అన్‌ఫాలో చేసిన నయనతార

దక్షిణాదిన అగ్రనటీమణుల్లో వెలుగొందుతున్న నయనతార సామాజిక మాధ్యమాల్లో ఈమధ్యనే అరంగేట్రం చేశారు. ఆమె తన కవల పిల్లల ఫోటోలు ఇన్‌స్టాగ్రామ్ లో మొదటి పోస్టుగా పెట్టి జాయిన్ అయ్యారు. ఆ తరువాత ఆమెకి వందల, వేల, లక్షల మంది అభిమానులు ఫాలో అవటం మొదలెట్టారు. ఈరోజు ఆమెకి ఇన్‌స్టాగ్రామ్ లో 78 లక్షల మంది ఫాలోవర్స్ (7.8 మిలియన్) వున్నారు. ఇప్పుడు నయనతార వార్తల్లో వున్నారు. ఎందుకంటే ఆమె తన భర్త విఘ్నేష్ శివన్ ని ఇన్‌స్టాగ్రామ్ లో అన్ ఫాలో చేశారు. ఎందుకు అలా చేశారో ఎవరికీ తెలియదు కానీ నయనతార అభిమానులు మాత్రం ఈ విషయంపై రకరకాలుగా చర్చించు కుంటున్నారు. అదేదో పొరపాటున ఆలా అయింది అని అదేమంత పెద్ద విషయం కాదని ఇలా అనుకుంటున్నారు. కొందరైతే సాంకేతిక కారణాలు ఉండొచ్చు అని కూడా అంటున్నారు. ఇలా ఎవరికీ వారు అనుకుంటున్నా, నయనతార ఇన్‌స్టాగ్రామ్ లో మాత్రం ఆమె తన భర్తని ఫాలో అవుతున్నట్టు మళ్ళీ చూపిస్తోంది. ఏదైనా సాంకేంతిక లోపం వలన కొన్ని గంటలపాటు అన్ ఫాలో అయినట్టు కనిపించక పోవచ్చు అని కూడా అంటున్నారు. పని పరంగా చూస్తే నయనతార ఈమధ్యనే షారుఖ్ ఖాన్ తో నటించిన హిందీ సినిమా 'జవాన్' చాలా పెద్ద విజయం సాధించింది. ఇప్పుడు 'టెస్ట్' అనే సినిమాలో నటిస్తున్నారు, ఇందులో మాధవన్, సిద్దార్థ్, మీరా జాస్మిన్ ఇతర పాత్రల్లో కనిపిస్తున్నారు. శశికాంత్ ఈ సినిమాకి దర్శకుడు.

త్వరలోనే జై హనుమాన్

త్వరలోనే 'జై హనుమాన్' ఫస్ట్‌లుక్ విడుదల చేయబోతున్నట్లు దర్శకుడు ప్రశాంత్ వర్మ తెలిపారు. సంక్రాంతి కానుకగా వచ్చిన 'హనుమాన్' మూవీ 150 థియేటర్‌లలో 50 రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా చిత్ర బృందం 'హిస్టారికల్ 50 డేస్' కార్యక్రమం ఏర్పాటు చేసింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. చిత్ర పరిశ్రమలో ఓ సినిమాకు సంబంధించి 50 రోజుల కార్యక్రమం జరిగి చాలా రోజులైంది. ఇన్నేళ్ల తర్వాత 'హనుమాన్'కు జరగడం సంతోషంగా ఉంది. ఒక సినిమా విజయం చాలా మంది జీవితాలను మారుస్తుంది. 'హనుమాన్' మా మొత్తం టీమ్‌కు పేరు తెచ్చింది. ఒకప్పుడు ఇలాంటి కార్యక్రమాలను సినిమా ప్రమోషన్స్ కోసం చేసేవాళ్లు. తమ మూవీ వారం రోజులు ఆడి, పెట్టిన డబ్బులు వస్తే చాలులే అనుకుంటున్న ఈ రోజుల్లో 50 రోజుల ఫంక్షన్ చేయడం చాలా మంది నిర్మాతల్లో నమ్మకాన్ని తీసుకొస్తుంది. ఎంతో మంది స్ఫూర్తి పొందుతారు. నా మొదటి సినిమా 'అ!' మంచి విజయాన్ని అందుకుని, విమర్శకులను సైతం మెప్పించింది. ఆ సమయంలో ఇలాంటి వేడుక చేయలేకపోయాం. ఆ మూవీ కమర్షియల్‌గా హిట్ కాలేదని చాలా మంది అనుకున్నారు. 'హనుమాన్' రీమాస్టర్ వెర్షన్ తీసుకొస్తున్నాం. అది ఇంకా సర్‌ప్రైజింగ్‌గా ఉంటుంది. ప్రశాంత్ సినిమాటిక్ యూనివర్స్‌కి ఈ మూవీ మంచి పునాది వేసింది. మీరిచ్చిన ప్రోత్సాహంతో క్వాలిటీ సినిమాలు చేస్తాం. సినిమా విడుదలైన దగ్గరి నుంచి మేము అస్సలు పార్టీ చేసుకోలేదు. అంతర్జాతీయంగానూ ఈ మూవీని ఎలా తీసుకువెళ్లాలా? అని ప్రయత్నాలు చేశాం. స్పెయిన్, జపాన్, చైనా డిస్ట్రిబ్యూటర్స్‌తో మాట్లాడాం. వాళ్లకూ ఈ మూవీ నచ్చింది. త్వరలోనే విడుదల చేస్తున్నాం. ప్రపంచదేశాల్లో తెలుగు మూవీ గొప్పతనాన్ని 'హనుమాన్' చాటబోతోంది"జై హనుమాన్'కు సంబంధించిన పని మొదలైంది. త్వరలోనే ఫస్ట్‌లుక్ పోస్టర్‌ను విడుదల చేస్తాం. ఇందులో హనుమంతుడే హీరో. 'హనుమాన్' క్లైమాక్స్ ఏవిధంగానైతే విపరీతంగా నచ్చిందో కొత్త మూవీ రెండున్నర గంటల పాటు అదే థ్రిల్, జోష్‌తో ఉంటుంది. కచ్చితంగా మీరు గర్వపడేలా సినిమా తీస్తా. మీరు అందించిన విజయాన్ని బాధ్యతగా తీసుకుని, 'జై హనుమాన్' తీర్చిదిద్దుతా' అని ప్రశాంత్ వర్మ అన్నారు.

జనంసాక్షి
www.janamsakshi.org
ఆదివారం
03 మార్చి 2024

టీఎస్ఆర్టీసీకి జాతీయస్థాయి అవార్డుల పంట

- ఐదు నేషనల్ బస్ ట్రాన్స్‌పోర్ట్ ఎక్స్‌లెన్స్ అవార్డుల కైవసం
- ఈ నెల 15న ఢిల్లీలో అవార్డుల ప్రదానం

హైదరాబాద్, మార్చి 2 (జనంసాక్షి) : తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (టీఎస్ఆర్టీసీ)కి జాతీయ స్థాయి అవార్డుల పంట పండింది. కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థ అయిన అసోసియేషన్ ఆఫ్ స్టేట్ రోడ్డు ట్రాన్స్‌పోర్ట్ అండర్‌టేకింగ్స్ (ఏఎస్ఆర్‌టీయూ) ప్రతి ఏటా అందించే ప్రతిష్టాత్మక ఐదు నేషనల్ బస్ ట్రాన్స్‌పోర్ట్ ఎక్స్‌లెన్స్ అవార్డులు సంస్థకు వరించాయి. 2022-23 ఏడాదికి గాను రహదారి భద్రత, ఇంధన సామర్థ్య నిర్వహణ, సిబ్బంది సంక్షేమం, సాంకేతికత వినియోగం, తదితర కేటగిరిల్లో ఈ జాతీయ స్థాయి పురస్కారాలు టీఎస్ఆర్టీసీకి దక్కాయి. రహదారి భద్రతలో ప్రథమ బహుమతి, ఇంధన సామర్థ్య నిర్వహణ మొఫిషిల్ విభాగంలో ప్రథమ, అర్బన్ విభాగంలో ద్వితీయ బహుమతిని టీఎస్ఆర్టీసీ కైవసం చేసుకుంది. సిబ్బంది సంక్షేమం, ఉత్పత్తి కేటగిరిలో ప్రథమ, సాంకేతికత ద్వారా ప్రయాణికులకు మెరుగైన సేవలందించినందుకు గాను మరో ప్రథమ బహుమతిని టీఎస్ఆర్టీసీ గెలుచుకుంది. ఐదు అవార్డులను న్యూఢిల్లీలో ఈ నెల 15న టీఎస్ఆర్టీసీ ఉన్నతాధికారులకు అందజేస్తున్నట్లు ఏఎస్ఆర్‌టీయూ ప్రకటించింది. టీఎస్ఆర్టీసీ 5 జాతీయ స్థాయి అవార్డులు గెలుచుకోవడం పట్ల రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ హర్షం వ్యక్తం చేశారు. సిబ్బంది నిబద్ధత, అంకితభావం, క్రమశిక్షణతో పనిచేయడం వల్లే సంస్థకు ఈ పురస్కారాలు దక్కాయని ఆయన అన్నారు. అవార్డులు వచ్చేలా కృషిచేసిన ఆర్టీసీ అధికారులు, సిబ్బందిని అభినందించారు. నేషనల్ బస్ ట్రాన్స్‌పోర్ట్ ఎక్స్‌లెన్స్ అవార్డులను గెలుచుకో వడంతో ప్రజా రవాణా వ్యవస్థలో టీఎస్ఆర్టీసీ దేశానికే రోల్ మోడల్‌గా నిలిచిందని సంస్థ ఎండీ శ్రీ వీసీ సజ్జనర్ అన్నారు. సంస్థ అభివృద్ధికి, ప్రయాణికులకు మెరుగైన, నాణ్యమైన సేవలందించేందుకు అధికారులు, సిబ్బంది చేస్తున్న కృషికి ఈ అవార్డులు చిహ్నమని ఆయన తెలిపారు.

ఎంపీ వద్దిరాజుకు కేసీఆర్ ఆశీస్సులు

- కుటుంబ సమేతంగా కలిసి కృతజ్ఞతలు తెలిపిన రవిచంద్ర

ఖమ్మం, ఫిబ్రవరి 2 (జనం సాక్షి) : రాజ్యసభ ఎంపీగా తనకు రెండోసారి అవకాశమిచ్చిన తెలంగాణ తొలి ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ను వద్దిరాజు రవిచంద్ర శనివారం కృతజ్ఞతాపూర్వకంగా కలిసారు. హైదరాబాద్ నందినగర్ లోని కేసీఆర్ నివాసంలో ఎంపీ రవిచంద్ర కుటుంబ సమేతంగా కలిసి, ఆయన ఆశీస్సులు అందుకున్నారు. తనను పెద్దల సభకు రెండోసారి ఎంపిక చేసినందుకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎంపీ రవిచంద్ర ను కేసీఆర్ భుజం తట్టి అభినందించారు. తెలంగాణ రాష్ట్రం నుంచి పార్లమెంట్ లో బీసీల గొంతుకగా నిలవాలని కేసీఆర్ రవిచంద్ర కు సూచించారు. కేసిఆర్ ను కలిసిన వారిలో.. సతీమణి విజయలక్ష్మి, కూతురు, అల్లుడు డాక్టర్ గంగుల గంగాభవాని, సందీప్, అన్న కొడుకు వద్దిరాజు నాగరాజు, మనవళ్లు సనవ్, సౌరవ్ లు ఉన్నారు.

రాష్ట్రానికి ఐఐహెచ్‌టీ మంజూరు

హైదరాబాద్, మార్చి 2 (జనంసాక్షి) : తెలంగాణ రాష్ట్రానికి ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ హ్యాండ్లూమ్ టెక్నాలజీ (ఐఐహెచ్‌టీ) మంజూరైంది. వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, జౌళిశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు, కేంద్ర ప్రభుత్వ జౌళిశాఖ కార్యదర్శి ఇటీవల తెలంగాణ రాష్ట్రం వచ్చినప్పుడు ప్రత్యేకంగా ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ హ్యాండ్లూమ్ టెక్నాలజీ (ఐఐహెచ్‌టీ) తెలంగాణ రాష్ట్రంలో ఏర్పాటు చేయాలని ప్రతిపాదన అందించారు. ముఖ్యమంత్రి ఢిల్లీ పర్యటనలో భాగంగా కేంద్ర మంత్రి పీయూష్ గోయల్‌ను కలిసి త్వరితగతిన ఐఐహెచ్‌టీని తెలంగాణ రాష్ట్రంలో ఏర్పాటు చేయాలని లేఖ ద్వారా కోరారు. తదుపరి కార్యాచరణ వల్ల కేంద్ర ప్రభుత్వం శుక్రవారం తెలంగాణ రాష్ట్రానికి ఐఐహెచ్‌టీ మంజూరుచేసింది. గతంలో ఇక్కడి విద్యార్థులు ఆంధ్రా, ఒరిస్సా ఐఐహెచ్‌టీలకు వేలాల్సిన పరిస్థితి ఉండేదని, ఐఐహెచ్‌టీలో రెగ్యులర్ శిక్షణలతో పాటు టెక్నికల్ టెక్స్ టైల్స్ సంబంధించిన చదువులు, టెక్స్ టైల్స్ డిజైనింగ్, అప్పారల్స్ డిజైనింగ్, మార్కెటింగ్, ఇంటర్నేషనల్ ట్రేడ్ ఈ లాంటి విషయాలలో బోధనలు అందిస్తారని మంత్రి తుమ్మల తెలిపారు. సాంకేతిక నైపుణ్యం కలిగిన విద్యార్థులు మన రాష్ట్రంలో తయారు కావడం వల్ల జౌళి పరిశ్రమలో అంతర్జాతీయ స్థాయికి తగిన అభివృద్ధికి తీసుకెళ్లడానికి వీలవుతుందని మంత్రి పేర్కొన్నారు.

మహిళలు ఓటుబ్యాంకుగా మారొద్దు

- మన హక్కుల సాధనకు నిలబీద్దాం
- చైతన్య మహిళా సంఘం రాష్ట్ర కన్వీనర్ జి.జ్యోతి

హైదరాబాద్, మార్చి 2 (జనంసాక్షి) : మహిళలు ఓటు బ్యాంకుగా మారొద్దని చైతన్య మహిళా సంఘం రాష్ట్ర కన్వీనర్ జి.జ్యోతి అన్నారు. హైదరాబాద్‌లోని కార్యాలయంలో ఆమె హక్కుల కార్యకర్త డాక్టర్ వనమాల, సిటీ కన్వీనర్ సత్య, కో-కన్వీనర్ శ్రీదేవి, సభ్యులు విజయ, గిరిజ, కొన్నే సావిత్రిలతో కలిసి ఆమె మాట్లాడారు. మహిళలు 75 సంవత్సరాలుగా ఓట్లు వేస్తున్నారు కానీ ప్రజల జీవితాలు ఏమైనా మారాయా? అని ప్రశ్నించారు. మనదేశంలో ఎన్నికలంటే డబ్బు, కులం, మతం, మద్యం ప్రభావాలతో జరిగేవేనని, కేవలం 50,60 శాతం ఓట్లతో అధికారంలోకి వచ్చి ప్రజలను దోపిడీ చేయడం పరిపాటిగా మారిందని తెలిపారు. పదేండ్ల బీజేపీ పాలనలో కార్పొరేట్లకు అనుకూలంగా బడ్జెట్లు ఉన్నాయని, ప్రతి ఏడాది ప్రజల దగ్గర నుండి వచ్చే జీఎస్టీ, ఆదాయ పన్ను కార్పోరేట్ పన్ను కస్టమ్స్ ఎక్సయిజ్ లాంటి రకరకాల పన్నులు,ఫీజులు ఇంకా ఇతర ఆదాయ మార్గాల ద్వారా రెవెన్యూల నుండి వెచ్చిస్తున్నదని తెలిపారు. బిజెపి పార్టీ అధికారంలోకి రావడానికి హిందూత్వాన్ని ఒక ఆయుధంగా వాడుకుంటున్నదని, ఈ ఆయుధం తోనే రెండు మూడు సీట్ల నుండి 346 సీట్లకు ఎదిగిందని, అందుకే నిత్యం హిందువులు అభద్రతలో ఉన్నారని, వారికి రక్షణ కల్పించేది బీజేపీ పార్టీ ఒక్కటేనని ప్రచారం చేస్తూ తమకే తప్పనిసరిగా ఓటు వేయాల్సిందేనని నమ్మిస్తున్నారని తెలిపారు. 80 శాతం హిందువుల ఓట్లు పొందడానికి విపరీతంగా ప్రచారం చేసి దేశ ప్రజలందరినీ జనవరి 22 ప్రాణ ప్రతిష్ఠ కార్యక్రమం వైపు మళ్లించిందన్నారు. మరోవైపు ప్రజలకు కావాల్సిన అన్ని రకాల అవసరాలను తీర్చడంలో ప్రపంచ దేశాల్లోనే మన దేశాన్ని చాలా వెనుకబడేసిందన్నారు. యువతకు పని కల్పించకుండా మతోన్మాదులగా తయారు చేస్తున్నదని తెలిపారు. మోడీ ప్రభుత్వం తెచ్చిన ఎలెక్టోరల్ బాండ్ల స్కీం వల్ల దేశ, విదేశ కుబేరులు సైతం రాజకీయ నాయకులకు ఎన్నికల ఖర్చు కోసం కోట్ల రూపాయలు చట్టబద్ధంగా డొనేషన్ చేయవచ్చన్నారు. దీని ద్వారా బడా వ్యాపారులు తమ బ్లాక్ మనీని వైట్‌గా మార్చుకోవచ్చన్నారు. రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో ఎలెక్టోరల్ బాండ్స్ ద్వారా డబ్బులు బీజేపీకి ఎక్కువగా వస్తాయని, ఎన్నికల్లో వీటన్నిటిని కప్పిపుచ్చడానికి అబద్దాలను, వాట్సాప్ ల ద్వారా మనిషి మనిషికి చేర్చే ఐటీ సెల్ యంత్రాంగాన్ని బిజెపి నిర్వహిస్తున్నదని తెలిపారు.

సనాతన సంస్కృతి ఉన్నతమైనదని మహిళల్ని మరింత వెనకబాటులో ఉంచే ప్రయత్నంలోనే ఉన్నారన్నారు. మణిపూర్‌లో మారణ హోమం జరుగుతున్నా బీజేపీ పట్టించుకోలేదని, ఫలితంగా అనేక మంది మహిళల్ని లైంగికదాడి చేశారని, నేటికీ కూడా అల్లర్లు జరుగుతూనే ఉన్నాయి.కాశ్మీర్ నుండి కన్యాకుమారి దాకా గుజరాత్ నుండి మణిపూర్ దాకా మతకలహాలలో మహిళలు నిత్యం హింసింప బడుతూనే ఉన్నారని తెలిపారు. మహిళా రెజ్లర్లను లైంగికంగా వేదించిన బీజేపీ మంత్రిని రెజ్లర్ అకాడమీ ప్రెసిడెంట్ నుండి తొలగించాలని, దేశ వ్యాప్త మద్దతుతో పోరాటం చేసినా కూడా పట్టించు కోలేదు.చివరికి ఒలంపిక్ విజేతలే రెజ్లింగ్ ఆట నుండి విరమించుకున్నారని, ప్రపంచ దేశాలతో పోల్చితే ఆకలిలో పోషకాహార లోపం లో మనం చాలా వెనుక బడి ఉన్నామని, అందుకే 58 శాతం మహిళలు అనీమియాతో బాధపడుతున్నారని తెలిపారు. మహిళలకు ఇన్ని పథకాలు ప్రకటించి నా వారి ఆర్థిక స్థితిగతులు మారక పోవడం మహిళలు గమనించాలని, వారిపై హింస రోజు రోజు కూ పెరుగుతూనే ఉన్నాయని, హింసకు కారణమైన మద్యం కానీ,అసభ్య అర్థనగ్న,నగ్న,సెక్స్ దృశ్యాల ప్రసారాలను కానీ నిషేధించడం లేదు, కారణం అవి పాలకులకు ఆదాయ మార్గాలని దుయ్యబట్టారు. మార్చి 8 చరిత్రలో అనేకానేక సందర్భాలలో మహిళలు పెద్ద ఎత్తున సంఘటితమై ఉద్యమాలు నిర్వహించి తమ సమస్యలను పరిష్కరించుకున్న ఉదంతాలు ఎన్నో ఉన్నాయి. అంతర్జతీయ శ్రామిక మహిళా పోరాటదినం, సమాన పనికి సమాన వేతనం, పని స్థలాల్లో మెరుగైన సౌకర్యాల కోసం, 8 గంటల పని దినం కోసం, ఓటు హక్కు కోసం పోరాటాలకు త్యాగాలకు ప్రతీక .ఈ స్ఫూర్తితో ఉద్యమాల ద్వారా సాధించుకున్న ఓటు హక్కును పాలకుల అక్రమాలను అవినీతిని ప్రశ్నించి నిజమైన ప్రజాస్వామ్యాన్ని సాధించు కోవాలని పిలుపునిచ్చారు.

ఇంట్రా స్కూల్ సైన్స్ ఎక్స్‌పోలో విశాఖ సంసిద్ధ ఇంటర్నేషనల్ స్కూల్ విజయకేతనం

విశాఖపట్నం, మార్చి 2 (జనంసాక్షి) : విశాఖ కోరమండల్ ఇండస్ట్రీస్ ఆధ్వర్యంలో ఇటీవల దశలవారీగా జరిగిన 'ఇంట్రా స్కూల్ సైన్స్ ఎక్స్‌పో'లో బీహెచ్ఈఎల్ సంసిద్ ఇంటర్నేషనల్ స్కూల్ విజయకేతనం ఎగురవేసింది. ఈ ఎక్స్ పోలో 42 పాఠశాలలు పాల్గొన్నాయి. సంసిద్ధ స్కూల్లో గ్రేడ్ ఏడో తరగతికి చెందిన రేచల్ తన్వి, ఏంజలీనా మార్టిన్, ఎస్.తన్వి జట్టు రూపొందించిన ప్రాజెక్టుకు ప్రథమ బహుమతిగాను 10 వేల రూపాయలు చెక్కు అందజేశారు. ఈ సందర్భంగా శనివారం పాఠశాల చైర్మన్ వాసా శ్రీనివాసా, డైరెక్టర్ మాధవి, సీఈవో ఇందు, పాఠశాల ప్రిన్సిపల్ భారతి, వైస్ ప్రిన్సిపల్ శెట్టి, కో-ఆర్డినేటర్ శ్రీనివాసరావు, సైన్స్ విభాగానికి చెందిన అధ్యాపకులకు, చిన్నారులకు అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంలో చిన్నారులకు కృషి అంకితభావం వినూత్న సాధన ప్రథమ స్థానానికి తీసుకువచ్చాయని ఈ అద్భుత విజయం వీరి అ సాధారణ సామర్థ్యాలకు అద్భుత పనితీరును నిబద్ధతకు నిదర్శనమని తోటి అధ్యాపకులు విద్యార్థులు అభినందించారు.

800 మెగావాట్ల సోలార్ ప్లాంట్ల ఏర్పాటుకు సన్నద్ధం

- రాజస్థాన్‌లో 500మెగావాట్ల సోలార్ ప్లాంటుకు ప్రాజెక్ట్ రిపోర్ట్‌కు ఆదేశం
- రాష్ట్రంలో పవన విద్యుత్తు ప్లాంట్‌ల ఏర్పాటుకు పరిశీలన
- సింగరేణి సంస్థ చైర్మన్ అండ్ ఎండి ఎన్.బలరామ్

గోదావరిఖని, మార్చి 2 (జనంసాక్షి) : ఇప్పటికే కంపెనీ వ్యాప్తంగా 234 మెగావాట్ల సోలార్ ప్లాంట్లను ఏర్పాటు చేసిన సింగరేణి సంస్థ త్వరలోనే రాష్ట్ర ప్రభుత్వ అనుమతితో భారీ జలాశయాలపై సుమారు 800 మెగా వాట్ల సోలార్ ప్లాంట్లను ఏర్పాటు చేయడానికి సంసిద్ధంగా ఉందని సింగరేణి చైర్మన్ అండ్ ఎండి ఎన్.బలరాం పేర్కొన్నారు.హైదరాబాద్ సింగరేణి భవన్‌లో ఆయన సింగరేణి విద్యుత్ విభాగంపై డైరెక్టర్ ఈ అండ్ ఎం డి.సత్యనారాయణరావుతో పాటు ఇతర ఉన్నతాధికారులతో శనివారం ప్రత్యేక సమీక్షను నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన కంపెనీ వ్యాపార విస్తరణ చర్యల్లో భాగంగా కొత్తగా సింగరేణి సంస్థ చేపట్టనున్న సోలార్ విద్యుత్తు ప్రాజెక్టులపై చర్చించారు. సోలార్ విద్యుత్తు పెంపుదలకు కృషి చేయాలని ఇటీవల రాష్ట్ర ఇంధన శాఖ మంత్రి భట్టి విక్రమార్క మల్లు పిలుపునిచ్చిన నేపథ్యంలో భారీ జలాశయాలైన లోయర్ మానేరు డ్యాం పైన 300 మెగావాట్ల నీటిపై తేలియాడే సోలార్ ప్లాంట్, మల్లన్న సాగర్ జలాశయం పైన 500 మెగావాట్ల సోలార్ ప్లాంట్లను ఏర్పాటుకు తగు సన్నాహ చర్యలుతీసుకోవాలని సంస్థ చైర్మన్ మరియు ఎండి ఎన్.బలరామ్ సంబంధిత అధికారులను ఆదేశించారు.లోయర్ మానేర్ డ్యాం పై 300 మెగా వాట్ల సోలార్ ప్లాంట్ ఏర్పాటుకు సంబంధించిన డిపిఆర్ సిద్ధంగా ఉంది కనుక దీనిపై రాష్ట్ర ప్రభుత్వ అనుమతితో నిర్మాణం చేపట్టడానికి కంపెనీ సిద్ధంగా ఉందన్నారు.

మల్లన్న సాగర్ జలాశయంపై ఏర్పాటు చేయతలపెట్టిన రెండు 250 మెగావాట్ల ఫ్లోటింగ్ సోలార్ ప్లాంట్ల ఏర్పాటుకు సంబంధించి డిపిఆర్ ను వెంటనే రూపొందించాలనీ ఆయన అధికారులను ఆదేశించారు. రాజస్థాన్ రాష్ట్రంలో సింగరేణి ఏర్పాటు చేయతలపెట్టిన 500 మెగావాట్ల సోలార్ ప్లాంట్ కు సంబంధించిన కార్యాచరణ పైకూడ ఆయన సమీక్షించారు. దీనిపై రూపొందించిన డిపిఆర్ పై మరింత లోతుగా అధ్యయనం జరపాలని, తక్కువ ధరకే విద్యుత్ ఉత్పత్తి జరిగే విధంగా ప్రత్యేక ప్రణాళిక రూపొందించాలని, తద్వారా విద్యుత్ పంపిణీ సంస్థలు సింగరేణి సోలార్ విద్యుత్తును ఎక్కువగా కొనే అవకాశం ఉంటుందన్నారు.

మంచిర్యాల జిల్లా జైపూర్ వద్ద గల సింగరేణి థర్మల్ విద్యుత్ కేంద్ర పనితీరుపై కూడా ఆయన ఈ సందర్భంగా సమీక్షించారు. ప్రస్తుత 1200 మెగావాట్ల ప్లాంటుకు అదనంగా అదే ప్రాంగణంలో నిర్మించ తలపెట్టిన 800 మెగావాట్ల సూపర్ క్రిటికల్ థర్మల్ విద్యుత్ కేంద్రానికి సంబంధించిన టెండర్ ప్రక్రియ త్వరగా పూర్తిచేసి నిర్మాణం ప్రారంభించాలని అధికారులను కోరారు. ఇటీవల సింగరేణి థర్మల్ విద్యుత్ కేంద్రాన్ని సందర్శించిన కేంద్ర బొగ్గు శాఖ కార్యదర్శి శ్రీ అమృత లాల్ మీనా ఇదే ప్రాంగణంలో 800 మెగావాట్ల సూపర్ క్రిటికల్ ప్లాంట్ తో పాటు మరో ఎనిమిది వందల ప్లాంట్ ను కూడా నిర్మించే అవకాశాలను పరిశీలించాలని సూచించారని, కనుక దీనికి సంబంధించి సాధ్యాసాధ్యాలపై వెంటనే ఒక నివేదిక సమర్పించాలని చైర్మన్ ఆదేశించారు.వ్యాపార విస్తరణ చర్యల్లో భాగంగా రాష్ట్రంలో పవన విద్యుత్ కేంద్రాల ఏర్పాటు చేయటానికి అవకాశం గల ప్రాంతాలను సందర్శించాలని, దీనికి సంబంధించి ఒక నివేదికను కూడా రూపొందించాలని ఆయన కోరారు. సమావేశంలో డైరెక్టర్ (ఈ అండ్ ఎం) డి.సత్యనారాయణరావు, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ బసివి రెడ్డి, జనరల్ మేనేజర్ (సివిల్) సూర్యనారాయణ, మేనేజర్ సోలార్ జానకిరామ్, చీఫ్ ఆఫ్ పవర్ ఎన్‌వికేవి రాజు, చీఫ్ ఓ అండ్ ఎం జేఎన్ సింగ్. డీజీఎంలు వేణుగోపాల్, సిహెచ్ ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు.

ఉన్నత విలువలకు ప్రతిరూపం శ్రీపాదరావు

(ప్రత్యేక ప్రతినిధి / జనం సాక్షి)

ఉన్నత విలువలకు, నీతి నిజాయితీలకు ప్రతిరూపంగా మాజీ స్పీకర్ దుద్దిల్ల శ్రీపాదరావు నిలుస్తారని, ఆయన జీవితం అందరికీ ఆదర్శప్రాయమని సింగరేణి సంస్థ చైర్మన్ మరియు ఎండి ఎన్ బలరాం పేర్కొన్నారు. హైదరాబాద్ సింగరేణి భవన్లో శనివారం ఉదయం జరిగిన దుద్దిల్ల శ్రీపాదరావు జన్మదినోత్సవ వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. శ్రీపాదరావు తన రాజకీయ జీవితం మొత్తం ప్రజలకు అంకితం చేసి, ప్రజాసేవకే ప్రథమ ప్రాధాన్యత ఇచ్చారని, ప్రతిపక్షాలు కూడా ఆమోదించి ప్రశంసించిన స్పీకర్ గా చరిత్రలో నిలిచిపోయారని పేర్కొన్నారు. రాజకీయాల్లో ఉన్నత విలువలకు పట్టం కట్టిన తెలంగాణ ప్రాంత నేతగా ఆయన ప్రజల మనసుల్లో చిరకాలం గుర్తుండిపోతారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు సంస్థ డైరెక్టర్ (ఈ అండ్ ఎం) డి.సత్యనారాయణ రావు, డైరెక్టర్ (ఆపరేషన్స్, పర్సనల్) ఎన్.వి.కే.శ్రీనివాస్, డైరెక్టర్ (ప్రాజెక్ట్స్ అండ్ ప్లానింగ్) జి.వెంకటేశ్వర్ రెడ్డి, జే.ఆల్విన్, (ఈడి కోల్ మూమెంట్) జనరల్ మేనేజర్ (కోఆర్డినేషన్) ఎం.సురేష్, జనరల్ మేనేజర్ (మార్కెటింగ్) దేవేందర్ ఇంకా ఇతరులు శ్రీపాదరావు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. సింగరేణి వ్యాప్తంగా అన్ని ఏరియాల్లోనూ, కార్యాలయాల్లో కూడా శ్రీపాదరావు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.

నిజాం షుగర్ ఫ్యాక్టరీల పునరుద్ధరణ ప్రక్రియను వేగవంతం చేయాలి

- తెలంగాణ రైతు ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు శేర్ నర్సారెడ్డి విజ్ఞప్తి

హైదరాబాద్, మార్చి 2 (జనంసాక్షి) : తెలంగాణ రాష్ట్రంలో మూసివేసిన నిజాం షుగర్ ఫ్యాక్టరీల పునరుద్ధరణ ప్రక్రియను వేగవంతం చేసేందుకు సిఎం రేవంత్ రెడ్డి తక్షణమే తగు చర్యలు తీసుకోవాలని తెలంగాణ రైతు ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు శేర్ నర్సారెడ్డి ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు . గత పాలకుల తప్పుడు విధానాల కారణంగా తొమ్మిదేళ్ళ క్రితం బోధన్ (నిజామాబాద్ జిల్లా) , ముత్యంపేట(జగిత్యాల జిల్లా) , ముంభోజిపల్లి (మెదక్ జిల్లా) లలోని నిజాం షుగర్ ఫ్యాక్టరీలను మూసివేయడంతో చెరుకు రైతులతో పాటు ఫ్యాక్టరీలపై ఆధారపడ్డ కార్మికుల కుటుంబాలు రోడ్డున పడ్డాయని అన్నారు. వ్యవసాయ ఆధారిత పరిశ్రమలైన నిజాం షుగర్ ఫ్యాక్టరీలను పునరుద్ధరించాలని కోరుతూ ధర్నాలు, రాస్తారోకోలు, పాదయాత్ర, అసెంబ్లీ ముట్టడి వంటి ఆందోళన కార్యక్రమాలను రైతులు చేపట్టారన్నారు . ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు సిఎం రేవంత్ రెడ్డి చొరవ తీసుకొని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు చైర్మన్ గా , రాష్ట్ర మంత్రి దామోదర రాజనర్సింహ కో-చైర్మన్ గా , సభ్యులుగా ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి , శాసన సభ్యులు సుదర్శన్ రెడ్డి , రోహిత్ రావు ,మాజీ ఎమ్మెల్యే చంద్రశేఖర్ లను సభ్యులుగా నియమిస్తూ నిజాం షుగర్ ఫ్యాక్టరీల పునరుద్ధరణ సిఫార్సుల కమిటీని వేయడం శుభపరిణామమన్నారు . నిజాం షుగర్ ఫ్యాక్టరీల ఆర్థిక ఇబ్బందులు , చెరుకు రైతుల అవసరాలు ,ప్రస్తుత పరిస్థితులపై అధ్యయనం చేసి వీలైనంత త్వరగా సమగ్ర నివేదిక తయారుచేసి షుగర్ ఫ్యాక్టరీలను త్వరగా తెరిపించేందుకు నిజాం షుగర్ ఫ్యాక్టరీల పునరుద్ధరణ సిఫార్సుల కమిటీ కృషి చేస్తుందనే ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. నిజాం షుగర్ ఫ్యాక్టరీలను పునరుద్ధరిస్తే చెరుకు పంటను సాగు చేసే రైతులకు గిట్టుబాటు కావడంతో పాటు రవాణా భారం తగ్గి ఎంతో మేలు చేకూరుతుందని, నిజాం షుగర్ ఫ్యాక్టరీల పునరుద్ధరణ ప్రక్రియను తక్షణమే వేగవంతం చేసేందుకు సిఎం రేవంత్ రెడ్డి తక్షణమే తగు చర్యలు తీసుకోవాలని తెలంగాణ రైతు ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు శేర్ నర్సారెడ్డి విజ్ఞప్తి చేశారు.

మళ్లీ మోడీనే వస్తాడు..

- తెలంగాణలో 17 సీట్లు గెలుచుకుంటాం
- బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్

జమ్మికుంట, మార్చి 2 (జనం సాక్షి): కేంద్రంలో మళ్లీ బీజేపీనే గెలుస్తుందని, మోడీనే మళ్లీ ప్రధాని అవుతారని బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపి బండి సంజయ్ కుమార్ అన్నారు. ప్రజాహిత యాత్రలో భాగంగా శనివారం రోజున జమ్మికుంట మండలంలోని శాయంపేటలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ప్రజాహిత యాత్రకు ప్రజల నుండి అనూహ్య స్పందన లభిస్తోందనీ,ఎక్కడికి వెళ్లినా మోదీకే ఓటేస్తామని చెబుతున్నారనీ, దేశవ్యాప్తంగా బీజేపీకి 350కిపైగా ఎంపీ సీట్లు వస్తాయని,ఒక్కతెలంగాణలోనే 17కు 17 ఎంపీ సీట్లు గెలుచుకుంటామనే నమ్మకం ఉందని అన్నారు. ఈనెల 4, 5 తేదీల్లో ప్రధానమంత్రి సభలో పాల్గొనేందుకు వెళుతున్నానని ఈనెల 8, 9 తేదీల్లో శివరాత్రి సందర్భంగా ప్రజాహిత యాత్రకు విరామం ఉందని అన్నారు. ఇచ్చిన మాట మేరకు వంద రోజుల్లో 6 గ్యారంటీలను అమలు చేసి తీర్చాల్సిన బాధ్యత కాంగ్రెస్ పై ఉందని, తెల్ల రేషన్ కార్డు ఉన్నా రూ.500లకు గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అమలులో కోత పెడుతున్నరనీ ప్రభుత్వాన్ని దుయ్యబట్టారు. 90 లక్షల రేషన్ కార్డు కుటుంబాలుంటే 50 లక్షల కుటుంబాలకు కోత పెట్టడం న్యాయమా అని,ప్రతినెలా ఉద్యోగులకు జీతాలివ్వకుంటే వాళ్లతో కలిసి సర్కార్ ను నిలదీస్తూనే ఉంటాం అని,కాంగ్రెస్, బీఆర్ఎస్ కుమ్మక్కై దొంగాట ఆడుతూ ప్రజలను మభ్యపెడుతున్నయనీ అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టులో అవినీతి, అక్రమాలు జరిగాయని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, కాగ్, విజిలెన్స్ సంస్థలు తేల్చినా ఎందుకు చర్యలు తీసుకోవడం లేదు అన్నారు.అవినీతిని కప్పిపుచ్చుకునేందుకు బీఆర్ఎస్ సైతం 6 గ్యారంటీల హామీల అమలు కోసం ప్రభుత్వాన్ని నిలదీయలేకపోతోందినీ అన్నారు. హైదరాబాద్ నుండి కరీంనగర్, రామగుండం రహదారిపై ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణానికి కేంద్రం రక్షణ భూములివ్వడం హర్షం వ్యక్తం చేస్తున్నానన్నారు. గత బీఆర్ఎస్ సర్కార్ కేంద్రాన్ని తిట్టడానికే పరిమితమైందే తప్ప ఏనాడూ అభివృద్ధిపై దృష్టి పెట్టలేదని ఇకనైనా కేంద్రాన్ని, మోదీని కాంగ్రెస్, బి ఆర్ ఎస్ పార్టీలు తిట్టడం మానుకుని ప్రజా సమస్యలపై దృష్టి పెట్టాలన్నారు.గత ప్రభుత్వం మాదిరిగా కాంగ్రెస్ ఆరోపణలకే పరిమితమైతే తెలంగాణ ప్రజలు నష్టపోతారన్నారు. కేంద్రంలో మోదీని మళ్లీ ప్రధానిని చేస్తే శక్తివంతమైనభారత్ రూపుదిద్దు కుంటుదన్నారు. ఈ ప్రజా సంకల్ప యాత్రలో అధిక సంఖ్యలో బిజెపి శ్రేణులు, నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

Printed, Published and Owned by M.M.RAHMAN Printed at M/s. Manair Enterprises, Sy.No. 210, Padmanagar, Chinthakunta, Karimnagar Dist, Telangana - 505462 Published at Janam Sakshi Office, Bawazeer Estate, Beside HUDA High School, Civil Hospital Road, Karimnagar - 505001, Telangana. Editor : M.M.RAHMAN RNINo. APTEL/2002/12105